ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారము, మార్చి 7, 2007

12 వ శా. స._ IX స. వాల్యూం -- III నంబరు --3

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 16

## WEDNESDAY, THE 7th MARCH, 2007

### 12 L.A. IX S. VOL-- III No. - 3

16 - Phalgun, 1928 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాథరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : పదిహేనవ రోజు )
**బుధవారము, మార్చి 7, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము –1)
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. ప్రకటన
6. 2007–2008 సం.పు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) – పై

   గ్రాంట్ల కొరకు అభ్యర్థన

   అభ్యర్థన నెం. XV (15) – క్రీడలు, యువజన సేవలు

   అభ్యర్థన నెం. XII (12) – పాఠశాల విద్య

   అభ్యర్థన నెం. XVI (16) – వైద్య, ఆరోగ్యం

   అభ్యర్థన నెం. XIII (13) – ఉన్నత విద్య

   అభ్యర్థన నెం. XIV (14) –సాంకేతిక విద్య

   ({ç³†-´ë-¨…^èþ-º-yìþ-¯èþ-Ñ)

7. 2007–2008 సం.పు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్)

   గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై చర్చ

   (కొనసాగింపు)

&&&&

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: We are back to Adjournment Motions.

The Adjournment Motion given notice of by Sri K. Atchannaidu garu and others regarding the alleged irregularities in the allotment of mining lands including the allotments made in Srikakulam District is disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : సర్, క్వశ్చన్ అవర్ తరువాత ఎడ్జర్నమెంట్ మోషన్స్ అన్నారు కదా

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్ తరువాత ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను తీసుకోవాలని 3 సంవత్సరాల క్రితమే చెప్పడం జరిగింది. My suggestion is pending before the Floor Leaders. We will have a Floor Leaders' meeting and we will take a decision. మీ ఫ్లోర్ లీడర్స్ అందరూ ఒక అవగాహనకు వచ్చి చెబితే ఆ విధంగా చేద్దాము. It will be a very good suggestion.

The Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding the acquisition and distribution of assigned lands is disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding the need to acquire alienated assigned lands and distribution of the same to the eligible poor is disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy garu and others regarding the need to acquire alienated assigned lands and distribution of the same along with other Government lands to the eligible poor is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the agitation of handloom workers to protect the handloom industry and to solve their problems is disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding the need to control the growing inflation is disallowed.

Now, we go to the Question-Hour. Q. No. ..

( ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : సర్ భూ యజ్ఞానికి సంబంధించి ఒక మాట చెప్పమనండి. మంత్రి గారిని ఒక శ్వేత పత్రాన్ని ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ : ఈ అంశాలు నిన్నా ఈ రోజూ కూడా మన బడ్జెట్‌పై డిమాండ్స్‌లో కవర్ అవుతూనే వున్నాయి. కాబట్టి డిమాండ్స్‌లో మాట్లాడేటపుడు మీ అభిప్రాయాలను, డిమాండ్స్‌ను తెలిపే అవకాశం వుంది కాబట్టి ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి.

డా. జి.విజయరామారావు(స్టేషన్ ఘనపూర్)ః సర్, ఇది నిరుపేదలకు సంబంధించిన అసైన్డ్ భూముల ఇష్యూ. దీని మీద మాట్లాడేందుకు మీరు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ ః 9.30 వరకూ క్వశ్చన్ అవర్, ఆ తరువాత సింగిల్ సప్లిమెంటరీ, ఆ తరువాత క్వశ్చన్ అవర్ క్లోజ్ అవుతుంది. కైండ్లీ కోపరేట్. The Question-Hour closes at 10.00 A.M.

( తెలుగుదేశం, సి.పి.ఐ., సి.పి.ఎం., బి.జె.పి., టి.ఆర్.ఎస్. సభ్యులచే తీవ్ర అంతరాయం )

( ' చేనేత రంగానికి చేసింది సున్న, చెప్పేది మాటలు ', ' నాడు భోఫోర్సు, నేడు భూఫోర్సు ' అనే ప్లకార్డులను సభ్యులు అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శించారు )

బడ్జెట్‌పై డిమాండ్స్‌కు రిప్లయ్ ఇచ్చే సమయంలో you can putforward your demands. If the matter is relevant to that then the concerned Minister will give reply to it. మీరు గమనించండి, 10 గంటలకు క్వశ్చన్ అవర్ అయిపోతుంది, ఆ తరువాత 304లు వున్నాయి, షార్ట్ నోటీసు క్వశ్చన్లు వున్నాయి. By 10.00 A.M the Question-Hour will be closed. I request the Hon'ble Members to kindly co-operate. Every minute lost will be directly reflected on the Question-Hour. I request you to co-operate.

SRI NOMULA NARASIMHAIAH: We are for the Question-Hour. ఇప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. కోనేరు రంగారావు గారి రిపోర్టును హౌజ్‌లో ఎప్పుడు పెడతారో చెప్పమనండి.

( తెలుగుదేశం, సి.పి.ఐ., సి.పి.ఎం., బి.జె.పి., టి.ఆర్.ఎస్. సభ్యులచే తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః విజయ రామారావు గారూ, దయాకర రావు గారూ, వెంకట రెడ్డి గారూ, నోముల నరసింహయ్య గారూ, కిషన్ రెడ్డి గారూ –I am taking up Question-Hour right now. First Q. No. 7051. I am appealing to all of you once again. మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను చర్చించే అవకాశం ఈ రోజు వుంది. బడ్జెట్‌పై డిమాండ్స్‌లో ఈ అంశాలు కవర్ అవుతాయి. దయచేసి ఆ అవకాశాన్ని మీరు వినియోగించుకోండి. డిమాండ్స్‌పై మీరు మాట్లాడిన తరువాత మంత్రి గారు జవాబు చెబుతారు. అప్పుడు మీ సందేహాలన్నిటికీ సమాధానాలు వస్తాయి.

( తిరిగి అంతరాయం )

నేను మళ్లీ చెబుతున్నాను. We will go to the Question-Hour. First Group of Demands is there. You can speak. The Minister will give reply. The Question-Hour will close at 10.00 A.M sharp. I know that you want the Question-Hour. We will take up the Question-Hour. We will take up the Question-Hour. Kindly co-operate now.

( తిరిగి అంతరాయం )

మీరు ఈ రోజే డిమాండ్స్‌పై మాట్లాడవచ్చు. You will have opportunity today. ఈ రోజు అవకాశం వచ్చినపుడు మాట్లాడవచ్చు. Yesterday, itself, we had allowed discussion on the whole issue. We have lost eight to nine minutes so far.

( తిరిగి అంతరాయం )

Please take your seats. ఇప్పుడు మీరు చెప్పిన అంశాన్ని డిమాండ్స్‌లో మాట్లాడవచ్చునని మళ్లీ మళ్లీ చెబుతున్నాను.

( ప్రతిపక్ష సభ్యులచే తిరిగి అంతరాయం )

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, మామూలుగానే ఎడ్జర్నమెంట్ మోషన్లు చాలా వున్నాయి. వీటిలో ప్రతీదీ ఇంపార్టెంట్ అనే భావనతోనే ఇచ్చి వుంటారని నేను కూడా భావిస్తున్నాను, అందులో రెండో అభిప్రాయం లేదు. కానీ అందరూ ఒకేసారి మాట్లాడుతోంటే ఎవరు ఏ విషయం మాట్లాడుతున్నారో అర్థం చేసుకోవడానికి చాలా కష్టపడాల్సి వస్తోంది.

MR. SPEAKER: Most of the Adjournment Motions will be covered in the Budget Demands. Please co-operate.

SRI K. ROSAIAH: Whatever it is. ఒక మిత్రుడేమో ' చేనేత రంగానికి చేసింది సున్నా, చెప్పేది మాటలు ' అనే ప్లకార్డు చూపించారు. మరొక మిత్రుడు ..

శ్రీ జి.కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్) ః సర్, అది నేనే తీసుకొచ్చాను.

శ్రీ కె.రోశయ్య ః సరే, కిషన్ రెడ్డిగారు తీసుకొచ్చారు. నేను మిత్రుడు అన్నాను.

మిస్టర్ స్పీకర్ ః అసలు నిబంధనల ప్రకారం ప్లకార్డులు లోపలకి తీసుకు రావడమే తప్పు. ఆ తప్పునేనే చేసానని కిషన్ రెడ్డి గారు ముందుకొచ్చి చెబుతున్నారు. అది ఇంకా తప్పు.

శ్రీ కె.రోశయ్య ః సర్, అనేక విషయాలు వున్నాయి. నిన్న కూడా కొంత ప్రాధమికంగా మాట్లాడడం జరిగింది. అయినా నేను మళ్లీ మాట్లాడతాను, నాకు భేషజమేమీ లేదు ప్రతిపక్ష నాయకులందరితో కలసి మాట్లాడడానికి. దయచేసి అందరమూ కలసి ఒక అవగాహనకు వచ్చి, సభా కార్యక్రమాలను సజావుగా నడుపుకుంటే సభకూ గౌరవంగా వుంటుంది, మనకూ గౌరవ ప్రదంగా వుంటుంది, సభా గౌరవం ఇనుమడిస్తుంది.

అట్లా కాకుండా ఏవేవో విషయాలు ఇక్కడకు తీసుకురావడం, వాటి మీద గందరగోళమైన పరిస్థితి రావడం, అటువైపు నుంచి ఒక మాట రావడం, ఇటు వైపు నుంచి రెండు మాటలు రావడం, మొత్తం మీద సభను వాయిదా వేసి వెళ్లిపోవడం జరుగుతోంది. అందువల్ల సరియైన మెసేజ్ ప్రజలకు వెళ్లడం లేదు. నోముల నరసింహయ్య గారు కొంచం తటపటాయిస్తున్నారు, మిగిలిన మిత్రులందరూ క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను తీసుకోవడానికి తమ అంగీకారం తెలిపారు. దయాకర రావు గారు, మేము బి.ఎ.సి.కి పిలిస్తే కూడా రాకూడదని అనుకున్నామని అన్నారు, అట్లా భీష్మించుకుని కూర్చోకూడదు. సభను సజావుగా

నడుపుకుందామని చెప్పాను. వెంకటరెడ్డి గారూ, కిషన్ రెడ్డి గారూ అంగీకరించారు. దాని మీద ఒక అరగంట సేపు తమరు సమావేశం ఏర్పాటు చేస్తే మనం కూర్చుని చర్చించుకోవచ్చు. సభ ప్రారంభంలోనే ఇటువంటి వాతావరణంతో కాకుండా కొంచం సజావుగా జరుపుకోడానికి ప్రయత్నించేందుకు ప్రభుత్వం సాయశక్తులా కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను, దయచేసి సహకరించమని గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.
ఉ.8.40

విషయాలు వున్నాయి, కాదని అనడం లేదు. ప్రతి విషయానికీ ప్రాధాన్యత వుంటేనే మీరు తీసుకువస్తున్నారు, కాని ఆ తీసుకు వచ్చే విధానం సవ్యంగా వుండాలి. రెండోది ప్రభుత్వం కూడా రెస్పాండ్ అయ్యేటట్లుగా వుండాలి. అట్లా కాకుండా ఏక కాలంలో 5, 6 ఇష్యూస్‌ను మెన్షన్ చేస్తే, గవర్నమెంట్ చేయగలిగేది ఏమీ లేదు. ఆ విధంగా చేయడం వల్ల తమరిని కూడా ఇబ్బంది పెట్టిన వారం అవుతున్నాము. దయచేసి ఆలోచించమని కోరుతున్నాను, సభను సజావుగా నడుపుకుందాము. ఈ ఎడ్జర్నమెంట్ మోషన్స్‌కు సంబంధించిన ఇష్యూస్‌ను కూడా మీరు ఆలోచించండి. ఇందాక నేను చెప్పాను, అందరు ప్రతిపక్ష నాయకులతో మాట్లాడతానని చెప్పాను, అందుకు నా అభ్యంతరం లేదు. సభను సజావుగా నడుపుకోవడం ఒకటే మా లక్ష్యం.

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: With regard to Floor Leaders' meeting IL will consult everybody. I will call for Floor Leaders' meeting and sort out the matter. All the Adjournment Motions have been disallowed. Most of the Adjournment Motions can be discussed in the Budget Demands. You will have an opportunity. As far as conduct of business is concerned బిజినెస్‌కు సంబంధించి గత కొన్ని సంవత్సరాల నుంచి నేను కొన్ని సూచనలు ఇస్తున్నాను, దానిపైన రేపో, ఎల్లుండో I will convene a meeting and we will sort out the matter. Now, we will go to the Question-Hour. I have made it very clear that ప్రతి ప్రశ్నకూ 5 నిమిషాల చొప్పున సమయం పెట్టుకుంటే మనకు అన్ని ప్రశ్నలనూ కవర్ చేసుకోవడానికి అవకాశం వుంటుంది.

( తిరిగి అంతరాయం )

We will try to cover all the questions. All the questions will be taken up in proportion of the time. All the questions are important. He suggested to convene Floor Leaders' meeting yesterday. I have made clear. నేను నిన్న చెప్పిన విషయాన్నే లెజిస్లేటరీ అఫెయిర్స్ మినిస్టర్ గారు చెప్పారు. We will sort out the matter in the Floor Leaders' meeting. There is no need for any discussion now.

( తిరిగి అంతరాయం )

ఇందులో యాంబిగ్యుటీ ఏమీ లేదు. క్లారిఫికేషన్ అవసరం లేదు. I will convene meeting of the Floor Leaders. మీ మీ అభిప్రాయాల ప్రకారమే నేను మీటింగ్ కండక్ట్ చేస్తాను.

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

MR. SPEAKER: We will take it up. We will call for the Floor Leaders' meeting.

( తిరిగి అంతరాయం )

శ్రీ జి.కిషన్ రెడ్డి : రేపటి నుంచీ అట్లానే చేద్దాము. ఈ రోజుకి మాత్రం మా ఎడ్జర్నమెంట్ మోషన్స్‌పై స్పందించమనండి.

MR. SPEAKER: By 10.00 A.M the Question-Hour will be closed. Kindly co-operate. I will call for Floor Leaders' meeting. It is only the suggestion made yesterday. I said I will call for Floor Leaders' meeting. The Minister said to call for Floor Leaders' meeting. We will call for Floor Leaders' meeting. You should be more responsible when you make the suggestion. Q.No. 7051 has been postponed at the request of the Member. Now, Q. No. 7215. I request the Members to co-operate. I have already made it clear in so far as two issues are concerned. ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను ఎప్పుడు టేకప్ చేయాలనే విషయం మీద I will call for Floor Leaders and we will discuss the matter. ప్రస్తుతం ఈ రోజు మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్స్‌కు సంబంధించి, బడ్జెట్‌పై డిమాండ్స్‌లో చర్చించే అవకాశం వుంది, అప్పుడు మాట్లాడవచ్చు. ఇప్పటికి 15 నిమిషాలైంది. I have made it very clear. You can rake up the matter in the Demands. Please resume your seats. Already we lost 15 minutes. Yesterday itself, we decided. I said that I will call for Floor Leaders' meeting and we will arrive at a consensus on that. On the other hand, if you want a discussion on the Floor of the House the matter will be considered. Please resume your seats. You have option.

డా. ఎన్. జనార్ధన రెడ్డి (హిమాయత్‌నగర్) : సర్, ఇది చాలా ఇంపార్టెంట్ ఇస్యూ, మాట్లాడనివ్వండి.

మిస్టర్ స్పీకర్ : మీరు రోజూ మాట్లాడుతూనే వున్నారు. మీకు అవకాశం వచ్చినపుడు మాట్లాడవచ్చు, దయచేసి కూర్చోండి. మీరు మాట్లాడిందంతా రికార్డులలో వుంది, ఏమి మాట్లాడారనేది ఇక్కడ చెప్పనక్కర లేదు. That is enough. Please resume your seats. Kindly co-operate. We will take it up in a different form. We already lost 15 minutes. I request the Hon'ble Members to kindly resume their seats. Every minute lost is directly reflected on the Question-Hour. All the questions will be closed at 10.00 A.M. Kindly co-operate. I will give you opportunity. But, not beyond this.

( తిరిగి అంతరాయం )

మీరు డిమాండ్స్‌లో మాట్లాడే అవకాశం వుందని చెప్పాను, అట్లా కాకుండా మీరు వెంటనే మాట్లాడాలంటే మీరు నోటీసు ఇవ్వండి. Yesterday, itself, we had a long discussion.

( తెలుగుదేశం సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలుచుని " చెయ్యాలి, చెయ్యాలి, ధర్మాన ప్రసాదరావు రాజీనామా చెయ్యాలి " అని నినాదాలు చేసారు )

ఎడ్జర్నమెంట్ మోషన్‌లో పేర్కొన్న అంశాలపై మీరు మాట్లాడడానికి అనేక అవకాశాలు వున్నాయని మీకు చెప్పాను. మనకు 10 ప్రశ్నలు, షార్ట్ నోటీసు క్వశ్చన్స్ వున్నాయి. If you go back to square I cannot help. Kindly understand and resume your seats. I am sorry. We lost 20 minutes. I request the Hon'ble Members to kindly resume their seats. Unless I get co-operation it will be very difficult to run the House. If you want to insist I cannot help. You are aware that this is not the way out. We are losing the questions every day.

(Interruptions)

I am sorry. Nothing will come out if you do like this. I have appealed to the Hon'ble Members repeatedly. I have given suggestion. I have shown the ways and means of bringing such issues in the House for 20 minutes. I have told that every minute lost would reflect on the Question-Hour. The Question-Hour will close at 10.00 A.M.

(Interruptions)

There are ten questions. Each question is important. I request the Members to kindly avail the opportunity given.

(Interruptions)

Please resume your seats. If you persist on this I cannot do anything except to adjourn the House. The House is adjourned for fifteen minutes.

(The House then adjourned at 8.49 A.M.)

( సభ ఉదయం 9.04 నిమిషములకు తిరిగి సమావేశమైంది.)
(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం.51(7051) ను గౌరవ సభ్యుల కోరిక మేరకు పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

## నానక్‌రాం గూడా వద్ద గోల్ఫ్ కోర్సు కోసం ఎమ్మార్ (ఇ.ఎం.ఎం.ఎ.ఆర్.) ప్రాపర్టీస్ వారు దేవాలయాలను కూల్చివేయుట

ప్రశ్న నెం .52(7215)

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్) – గౌ. పంచాయతీ రాజ్, దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) గోల్ఫు కోర్సుల ఏర్పాటు కోసం రంగారెడ్డి జిల్లా, నానక్‌రాం గూడ, గచ్చిబౌలీలలోని 10 దేవాలయాల చుట్టు ప్రక్కల ఉన్న ఆస్తులను ఇఎంఎంఆర్ అధికార వర్గం కూల్చి వేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**పంచాయతీ రాజ్, దేవాదాయ శాఖా మంత్రి ( శ్రీ జె.సి. దివాకర రెడ్డి) :**

అధ్యక్షా,
అ ) లేదండీ.
ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు తెలుసుకున్నారో లేదో గాని లేదు అని అంటున్నారు. అలా ఎందుకు చెబుతున్నారో గాని , ఇందులో ఒక లీగల్ పాయింట్ ఉందని మీ దృష్టికి తెస్తున్నాను. గతంలో తెలుగు దేశం ప్రభుత్వం ఉన్నప్పుడూ కూడా ఎమ్ఆర్ ప్రాపర్టీస్‌కి చెందిన వారున్నారు. జి.ఓ. నెం . 859, తేది. 4-9-2002 లో ఈ ఎమ్ఆర్ ప్రాపర్టీస్ వారు గోల్ఫు కోర్సుల ఏర్పాటు కోసం కోనేరు ప్రసాద్ కి ఇచ్చారు. ఆయన దుబై ప్రాపర్టీ వారికి ప్రతినిధి . అతను చంద్రబాబు నాయుడు గారికి బాగా క్లోజ్. ఆ విధంగా అతను సుమారు 90 ఎకరాల భూమిని నానక్‌రాం గుడాలో పేద రైతుల నుంచి అక్వైర్ చేసుకున్నాడు. ఈ మధ్య కాలంలో అందులో నుండి 15 లేక 20 ఎకరాల భూమిని సినీయాక్టర్సు కృష్ణ , విజయ నిర్మలల పేరిట ఉందని డెలీట్ చేయడం జరిగింది . ఈ భూమి మీద తెలుగు దేశం పార్టీ వారు రేటును ఫిక్స్ చేసిన తర్వాత ఇంకొక జీవో కూడా జారీ చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : జనార్దన రెడ్డి గారూ, ఇప్పుడు 10 దేవాలయాలకు సంబంధించిన విషయంపై మీరు ప్రశ్న చూస్తున్నారు. దానికి సంబంధించి మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, అదే ప్రశ్న గురించి అడుగుతున్నాను. మంత్రి గారు లేదు అని అన్నారు కాబట్టి అడుగుతున్నాను. ఈ మధ్య ఈ భూముల విషయమై మరొక జీవో ఇచ్చారు. గవర్నమెంటు రైతుల నుండి భూమిని తీసుకునేప్పుడు ఇంకా చాలా తక్కువ రేటు ఇచ్చింది. ఆ భూములలో సినీ యాక్టర్సు కృష్ణ, విజయ నిర్మలల పేరిటి కొంత భూమి ఉందని చెప్పి కొంత భూమిని డిలీట్ కూడా చేశారు. ప్రభుత్వం వారు పేద రైతుల నుంచి ఎకరా భూమి రూ. 5 లక్షల చొప్పున 78 ఎకరాలు తీసుకున్నారు. ప్రభుత్వం వారు తిరిగి ఈ ప్రాపర్టీస్ వారికి రూ. 29 లక్షలకు అమ్మింది. ఈ ఎమ్ఆర్ ప్రాపర్టీస్ వారు రైతుల నుండి రూ. 5 లక్షల ఎకరా భూమిని అక్వైర్ చేసినప్పటికీ, వారు 1000 గజాల భూమిని రూ. 5 కోట్లకు ఇప్పుడు అమ్ముతున్నారు. ఆ ఏజెన్సీ వారు ఆ భూమిలో ప్రభుత్వపు, మునిసిపాలిటీల అనుమతి లేకుండా ప్లాట్సు చేసి అమ్ముతున్నారు. అక్కడ నిర్మాణాలు కూడా చేపడుతున్నారు.

మిష్టర్ స్పీకర్ : జనార్దన రెడ్డి గారూ , ఒక్క నిమిషం వినండి. ఇప్పుడు మంత్రి గారు దేవాదాయ భూములకు సంబంధించిన ప్రశ్నకు జవాబు చెబుతున్నారు. రెవిన్యూ శాఖకు సంబంధించిన విషయం కాదు. మీకు ఆ విధంగా సమధానం కావాలంటే, మీరు వేరే విధంగా ప్రశ్న వేయండి. మీరు స్పెసిఫిక్‌గా ప్రశ్న వేయండి.

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధ్యక్షా, దేవాలయ భూములకు సంబంధించిన బ్యాక్ గ్రౌండ్ ఇందులో ఉంది. నేను మనవి చేసేది రూ. 5 కోట్లు 1000 గజాల భూమిని ఈ ఎమ్ఆర్ ప్రాపర్టీస్ వారు దుబై ఏజెంట్ కోనేరు ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటర్నెట్ ద్వారా లే అవుట్ చేసి అమ్మడం జరుగుతోంది. వారికి ఈ విధంగా ఆ భూమిలో ప్లాట్స్ చేసి అమ్మేందుకు గాను మునిసిపాలిటీ నుంచి, ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతీ లేదు. వారు పేద రైతుల నుంచి 78– 80 ఎకరాల భూమిని అతి తక్కువ ధరకు తీసుకున్నారు. ఈ విషయం చాలా ఇంపార్టెంట్ సార్. మా నియోజక వర్గానికి చెందిన విషయం . కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారిని అక్కడకు రానీయడం లేదు. మమ్మల్ని బాయ్‌కాట్ చేస్తున్నారు. రైతులకు ఇచ్చిన రేటు కంటే ప్రభుత్వానికి రూ. 19 లక్షలు ఆదాయం అధికంగా వచ్చింది. అంటే ప్రభుత్వం రూ. 29 లక్షలకు ఈ ప్రాపర్టీస్‌కు అమ్మడం జరిగింది. ఈ విషయమై మేము ముఖ్యమంత్రి గారికి ఒక రిప్రెజంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ విషయమై సుప్రీం కోర్టులో కేసు కూడా వేయబడింది. కోర్టు వారు ఒక ఆర్డరు కూడా ఇచ్చారు. ఎస్.ఎల్.పి. నెం . 1135/2006, తేది. 25-10-2006 లో ఉన్న విషయాన్ని తమకు చదివి వినిపిస్తాను. లాస్ట్‌లో ఉన్న విషయాన్నే చదువుతాను. మొత్తాన్ని చదవను. లాస్ట్‌లో అధ్యక్షా, "Pending further orders status quo position shall be maintained." సుప్రీం కోర్టు ఆర్డరు ఉండగా , ఆ స్థలాలలో ఎటువంటి పనీ చేయకుండా, దేవాలయాలు కట్టుకుని పూజలు చేస్తున్న స్థలాలలోకి మమ్మల్ని రానీయడం లేదు. దేవాలయాలకు చుట్టు ప్రక్కల ఉన్న భూమిలో ఉన్న ఇళ్లను ఇఎంఎంఎఆర్ అధికార వర్గం కూలగొట్టడం జరిగింది.

ఉ.9.10

నేను కలక్టర్ రంగారెడ్డి జిల్లా వారితో మాట్లాడితే , వారు దారి విడిపించడం జరిగింది. కానీ దీనికేమో దారి విడవడం లేదు. అకడ పూజలు చేసుకోడానికి వెళ్లనివ్వడం లేదు. వీరు వెళ్లి దేవాలయాలను కూల్చేస్తున్నారు కనుక, మంత్రి గారు అంటే అది కంటెంప్ట్ అవుతుందని, సమాధానంలో 'నో' అని మంత్రిగారు

చెపుతున్నారు. సుప్రీం కోర్టు స్టే ఉండగా ఇది ఎట్లా అవుతుంది. మరీ అన్యాయంగా కనపిస్తోంది. మంత్రి గారు సరైన సమాధానం చెప్పాలి.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :- అధ్యక్షా, జనార్ధనరెడ్డి గారు 1978వ సంవత్సరం నుండి శాసన సభ్యులుగా ఉన్నారు. చాలా అనుభవం ఉన్న వారు. మాకు ప్రతిపక్షనాయకులుగా కూడా వ్యవహరించారు. ఆయనకు ఏమి సమాధానం చెప్పాలి. నా దగ్గర ఉన్న సమాచారం మేరకు అక్కడ దేవాలయాలు లేవు. ఎండోమెంట్ శాఖలోఎక్కడా రిజిస్ట్రేషన్ జరగలేదు. అక్కడ దేవాలయాలు ఉన్నట్లు ఆచూకీ కూడా లేదు. ఆయన ఏదేదో చెపుతున్నారు. నాకైతే ఏమి అర్ధం కావడం లేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- జనార్ధనరెడ్డి గారు లాస్ సప్లిమెంటరీ. మాట్లాడండి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- లాస్ట్ సప్లిమెంటరీ అంటారు ఇదేమి అన్యాయం సార్. ఇప్పుడు సమయం ఉ.9.10ని.లే కదా. దయచేసి వినండి. అధ్యక్షా, నన్ను సి.ఎల్.పి. లీడర్ అని అన్నారు. 1978వ సంవత్సరం నుండి ఎమ్.ఎల్.ఏ.నని అన్నారు. వారు అంత మంచి సర్టిఫికెట్ ఇచ్చిన తరువాత మీరు లాస్ట్ సప్లిమెంటరీ అంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ :- సీనియారిటీని బట్టి సమయం కేటాయించడానికి వీల్లేదు కదా? సీనియర్ సభ్యులు కాబట్టి కేటాయించిన సమయంలోనే మాట్లాడతారని అనుకొంటున్నాను.

శ్రీ పి. జానార్ధనరెడ్డి :- క్వశ్చన్‌ని బట్టే సమయాన్ని కేటాయించండి. అధ్యక్షా, నేను మనవి చేసేది ఏమిటి అంటే, క్యాబినెట్ మినిస్టర్స్ అందరిదీ జాయింట్ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. నేను మంత్రిగా కూడా పనిచేశాను. అది వారు చెప్పలేదు. నేను మంత్రి గారితో నాలుగైదు రోజుల క్రితం మాట్లాడాను. వారు ఇది వారి శాఖకు సంబంధించిన ప్రశ్న కాదని, టూరిజం శాఖ మంత్రి గార్కి సంబంధించిందని చెప్పారు. టూరిజం మినిస్టర్ గార్కి పంపితే వారు జవాబు చెప్పనన్నారు. ఇది ఇద్దరి మంత్రుల తగాదాతో మా ప్రశ్నకు న్యాయం జరగకపోతే , మాకు సమయం ఇవ్వండి. టూరిజం మంత్రి గార్ని సమాధానం చెప్పమనండి. నేను అడిగేది తప్పని మంత్రి గారు అంటున్నారు. జాయింట్ రెస్పాన్సిబిలిటీ గా మంత్రి గారు అన్ని తెలుసుకోవాలి. సుప్రీం కోర్టు ఆర్డరు ప్రకారం స్టేటస్‌కో మెయిన్‌టేన్ చేయాలని ఉంది. వారు గుళ్లని కూల్చివేస్తున్నారు. మంత్రి గారు కూల్చివేశారని సమాధానం చెపితే కంటెంప్ట్ అవుతుందని చెప్పడం లేదు. మీరు హౌజ్ కమిటి వేయండి. ఫ్లోర్ లీడర్స్‌మి అందరం కలిసి వెళ్లి చూసి వద్దాము.

శ్రీ జె..సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, జనార్ధనరెడ్డి గారు ప్రశ్న వేసిన తరువాత నేను ఎంక్వైరీ చేయించాను. జనార్ధనరెడ్డి గారు ఒక దేవాలయానికి శంకుస్థాపన చేశారు. ఆ దేవాలయం ఒకటి మాత్రం అక్కడ అట్లాగే ఉంది. మా దేవాదాయ శాఖలో మిగతా దేవాలయాలు ఉన్నాయని ఎక్కడా లేదు. అలాగే వారిని విచారిస్తే కూడా టెంపుల్స్ ఉన్నాయని ఎక్కడా చెప్పలేదు. వారు ఏదైతే అడగదలచుకొన్నారో ప్రత్యేకంగా మరో ప్రశ్న వేయమనండి. సంబంధిత మంత్రి గార్కి వేయమనండి. సమాధానం చెపుతారు. జాయింట్ రెస్పాన్సిబిలిటి అయినంత మాత్రాన క్వశ్చన్ ఒకటి వేసి సమాధానం వేరొకటి ఎట్లా చెపుతాము?

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- దయచేసి వినండి. అన్ని పేపర్స్‌లో వచ్చింది. నిజాలు బయటకు రావాల్సి ఉంది. ఫ్లోర్ లీడర్స్‌ని తీసుకువెళ్లి చూపిస్తాను.

MR.SPEAKER: The question is very simple. దేవాలయాలను కూలకొట్టారనే మాట చెప్పారు. ఎండోమెంట్ శాఖలో రిజిస్టరైన టెంపుల్స్‌లోఇటువంటి సంఘటనలు జరగలేదని మంత్రి గారు చెప్పారు.

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- మాకు రిజిస్టరైన వాటిలో మా నోటీసుకు వచ్చిన.....

(అంతరాయం)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి :- రిజిస్టర్ కాకపోతే అవి దేవాలయాలు కాకుండా పోతాయా.

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :-మా శాఖలో వారు చెపుతున్న ఈ దేవాలయాలు ఉన్నాయో, లేవో నాకు తెలియదు. మా దాంట్లో మాత్రం లేవు. మా దృష్టికి అవి రాలేదు.

MR. SPEAKER : But any way now you will get it

SRI J.C.DIWAKAR REDDY : Definitely I will get it examined

(అంతరాయం)

MR.SPEAKER : Janardhana Reddy garu kindly understand. I said 5 minutes

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- ఇది చాలా ముఖ్యమైన సమస్య.

MR.SPEAKER : ALL QUESTIONS మీరు ఇచ్చారు కాబట్టి he will get them examined.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, సుప్రీం కోర్టు ఆర్డర్ ఉంది. అక్కడ రైతుల దగ్గర నుండి భూములు తీసుకొన్న దానిపైన పనిచేయవద్దు. దేవాలయాలను కూల్చి వేశారు. మంత్రి గారు సమాధానం అవును అంటే అది కంటెంప్ట్ అవుతుంది. కాబట్టే వారు కాదని సమాధానం చెప్పారు. మీరు కలక్టర్ గారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి రెండు మూడు రోజుల్లో నివేదికను తెప్పించుకోండి. కలక్టర్ గారి రిపోర్టు ప్రకారం దేవాలయాలు కూల్చి వేయబడ్డాయా లేదా అడిగి తెలుసుకోండి. మీరు ఎండోమెంట్ కమీషనర్, రంగారెడ్డి జిల్లా కలక్టర్ గార్లను పంపి జాయింట్‌గా ఇన్స్‌పెక్షన్ చేయమనండి. వారితో నేను కూడా వెళతాను. మంత్రి గారువస్తే మరింత సంతోషం. న్యాయమైన ప్రశ్న అడిగితే కూడా మీరు వినిపించుకోకపోతే ఎట్లా. అక్కడ ముస్లీమ్ గ్రేవ్‌యార్డు ని కూడా కూల్చారు. మేము వెళ్లి మాట్లాడితే ఆపివేయడం జరిగింది. వారికి దారి విడవడం జరిగింది. ఈ ఎమ్. ఆర్. ప్రాపర్టీస్‌కి సంబంధించి కోనేరు ప్రసాద్ గారు ఉన్నారు. సుప్రీం కోర్టు ఆర్డర్ ఉంటే వారు ఎట్లా కూల్చేస్తున్నారు.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి :- అధ్యక్షా, మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. మా రికార్డుల ప్రకారం అక్కడ దేవాలయాలు ఉన్నట్లు లేదు . సభ్యుల నుండి ప్రశ్న వచ్చిన తరువాత నేను మా అధికారులను పంపిస్తే, అక్కడ జనార్ధనరెడ్డి గారు ఫౌండేషన్ వేసి శంకుస్థాపన చేసిన దేవాలయం ఉన్న మాట వాస్తవమే. అది బేసిక్‌గా....

(అంతరాయం)

వారు చెప్పిన విషయం వాస్తవమా, కాదా అన్నది నా దృష్టికి రాలేదు. నాకు తెలియదు. నా శాఖకు సంబంధించింది కాదు. నా శాఖకు సంబంధించినంత వరకు, అక్కడ దేవాలయాలు ఉన్నట్లు రికార్డులు లేవు. ఒక దేవాలయాన్ని చూసిన మాట వాస్తవం. అక్కడ జనార్ధనరెడ్డి గారు ఫౌండేషన్ వేసి శంకుస్థాపన చేసిన దేవాలయం అక్కడ ఉన్నది. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఉందో లేదో తెలియదు. దీనికి సంబంధించి ప్రత్యేక ప్రశ్న అడగమనండి. దానిపై డిస్కస్ చేద్దాము. ప్రభుత్వం ఖచ్చితంగా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.

(అంతరాయం)

**ఉ.9.20**

శ్రీ పి. జనార్ధనరెడ్డి: చెప్పమనండి సర్, మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: హౌస్ కమిటీని వేయమనండి సర్.

MR. SPEAKER: This is not a good practice.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, మా రికార్డ్స్‌లో ఎక్కడా ఆ దేవాలయాల పేర్లుగాని, ప్రసక్తిగాని లేవు. గ్రౌండ్‌మీద చూస్తే చిన్నచిన్నవి రెండు అడుగులు, మూడు అడుగులు ఉన్నవి కనపడుతున్నాయి. వాటిల్లో దేవతా విగ్రహాలు కూడా లేవు.

MR. SPEAKER: Anyway, you get it examined.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: సుప్రీంకోర్ట్ సంగతి చెబుతున్నారు. Our Department is not at all a party. మేము పార్టీనే కానప్పుడు సుప్రీంకోర్ట్ జడ్జిమెంట్ ఇస్యూ మాకు ఎట్లా తెలుస్తుంది?

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, దేవాలయాలను ఇట్లా కూలగొడితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్: మీరు ఫర్‌దర్ ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. He will get it enquired. Now Question No.7454, Minister for Revenue.

## ప్రకృతి వైపరీత్యాలకు కేంద్ర సహాయం

ప్రశ్న నెం53(7454)

సర్వశ్రీ జి. కిషన్‌రెడ్డి, డి. ఉమామహేశ్వరరావు (నందిగామా), పి. కేశవ్ (ఉరవకొండ), డి. నరేంద్రకుమార్ (పొన్నూరు), ఇ. దయాకరరావు (వర్ధన్నపేట), ఎల్. లలిత కుమారి(పలమనేరు), గాదె వెంకటరెడ్డి (బాపట్ల), ఎమ్. వెంకట రమణారావు (కూచినపూడి) – గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాసశాఖ మంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రం గత రెండున్నర సంవత్సరాల కాలంలో అనావృష్టి , వరదలు, తుఫానులువంటి అనేక ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని భారీ నష్టాలను చవిచూసిన విషయం వాస్తవమేనా?

ఆ) ప్రకృతి వైపరీత్యాలకు గురైన ప్రజల కోసం తాత్కాలిక సహాయాన్ని, శాశ్వతమైన పునరావాసాన్ని కూడ కల్పించవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిన విషయం వాస్తవమేనా? అయితే, వివిధ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్ధించిన సహాయం వివరాలు ఏమిటి? కేంద్రప్రభుత్వం మొత్తం ఎంత ఆర్ధిక సహాయాన్ని అందచేసింది?

అ) కేంద్రప్రభుత్వంనుండి రాష్ట్రానికి అందవలసిన ఆర్ధిక సహాయాన్ని పొందేందుకు తీసుకున్న చర్యలేమిటి?

**రెవెన్యూ, సహాయ, పునరావాసశాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

| | కేంద్రప్రభుత్వాన్ని అభ్యర్ధించిన సహాయం | రాష్ట్రానికి అందించిన సహాయం |
|---|---|---|
| 1)2004 లో సంభవించిన సునామీకి | రూ.317 కోట్లు, ఎస్.జి.ఆర్.వై. (ఎస్.సి.) క్రింద బియ్యం 19,500 మెట్రిక్ టన్నులు | సునామి సహాయానికి రూ.70 కోట్లు, బియ్యం 10,000 మెట్రిక్ టన్నులు టి.ఆర్.పి.(సునామి పునరావాస కార్యక్రమం) రూ.87.60కోట్లు, పర్యావరణ కోస్తా పరిరక్షణ +సూక్ష్మ ఆర్ధికత, జీవనాధారానికి రూ.87.60 కోట్లు, మొత్తం రూ.175.20 కోట్లు. |
| అనావృష్టి నిమిత్తం | ఎస్.జి.ఆర్.వై. (ఎస్.సి.) క్రింద రూ.1093.04 కోట్లు, బియ్యం 20 లక్షల మెట్రిక్ టన్నులు | అనావృష్టి సహాయానికి రూ.17.88 కోట్లు+ 22.13 కోట్లు |
| 2)2005లో సంభవించిన భారీ వర్షాలు/వరదలకు | రూ.1200.85 కోట్లు | అందినది రూ.100 కోట్లు + వరదలు/భారీ వర్షాలకు విడుదల నిమిత్తం సూచించినవి రూ.17.80 కోట్లు |

| | | |
|---|---|---|
| 3)2006, ఆగస్ట్/సెప్టెంబర్‌లో సంభవించిన భారీ వర్షాలు/ వరదలకు | రూ.3644.15 కోట్లు (అంటే తాత్కాలిక) సహాయానికి రూ.921 కోట్లు, శాశ్వత సహాయానికి రూ.2722.91 కోట్లు | వరదలు/భారీ వర్షాలకు రూ.200 కోట్లు |
| అక్టోబర్/నవంబర్‌లో సంభవించిన ఓగ్ని తుఫానుకు | రూ.6242.22 కోట్లు (అంటే తాత్కాలిక సహాయానికి రూ.430.37 కోట్లు, శాశ్వత చర్యలకు రూ.5,811.85 కోట్లు | కేంద్రప్రభుత్వానికి ఒక సవివరమైన వినతి పత్రం సమర్పించడమైనది. కేంద్ర బృందం రాష్ట్రాన్ని సందర్శించి, కేంద్రంనుండి ఆర్థిక సహాయం అందే అంశం పరిశీలనలో ఉంది. |
| అనావృష్టికి | రూ.380.31 కోట్లు | కేంద్రప్రభుత్వానికి ఒక సవివరమైన వినతి పత్రం సమర్పించడమైనది. కేంద్ర బృందం రాష్ట్రాన్ని సందర్శించి, కేంద్రంనుండి ఆర్థిక సహాయం అందే అంశం పరిశీలనలో ఉంది. |

ఇ) కేంద్రప్రభుత్వంనుండి రాష్ట్ర ప్రభుత్వానికి అందవలసిన ఆర్థిక సహాయాన్ని పొందటానికి అన్ని సాధ్యమైన చర్యలు తీసుకోవటం జరుగుతున్నది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరువుపైన, వరదలపైన, తుఫానుపైన, సునామిపైన జరిగిన చర్చ సందర్భంగా కేంద్రప్రభుత్వాన్ని ఎంత సహాయం అడగటం జరిగిందో మంత్రిగారు ఈ సభలో ఇచ్చిన నోట్స్ అన్నీ నావద్ద ఉన్నాయి. మీరు స్పీకర్‌గా అయిన తరువాత ఈ అసెంబ్లీలో జరిగిన చర్చల సందర్భంగా మినిస్టర్‌గారు అసెంబ్లీలో సర్క్యులేట్ చేసిన నోట్స్ నావద్ద ఉన్నాయి. మీరు ఇచ్చిన నోట్స్‌లో చాలా పొరపాట్లు ఉన్నాయి. మీరు కేంద్రప్రభుత్వాన్ని ఏమి అడిగారో అప్పుడు సూచించారు. ఈరోజు దానిని తక్కువ చేసి చూపిస్తున్నారు. మనం కేంద్రప్రభుత్వాన్ని అడిగింది ఎంత? ఈ రాష్ట్రానికి ఇచ్చింది ఎంత? 2004లో సంభవించిన సునామి, అదే సంవత్సరం వచ్చిన అనావృష్టి, కరువు సందర్భంగాగాని, 2005లో వచ్చిన భారీవర్షాల సందర్భంగాగాని, 2006లో వచ్చిన భారీ వర్షాల సందర్భంగాగాని బియ్యం అడిగాము. అనేకసార్లు బియ్యం మరియు ఆర్థిక సహాయాన్ని అడిగాము. కేంద్ర కమిటీలను రాష్ట్రానికి పిలిపించి మరీ నిధులు అడిగాము. కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రిగారు వచ్చారు. ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లి అనేకసార్లు సహాయం అడిగారు. కేంద్రంనుండి విడుదలైనది ఎంత? చాలా అన్యాయం. ఎంతో అవమానం మన రాష్ట్ర ప్రభుత్వానికి, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు జరిగింది. ఇచ్చిన పర్సంటేజ్ ఎంతో చూస్తే ఆంధప్రదేశ్ ప్రభుత్వ అసమర్థత తెలుస్తుంది.

మనం కేంద్రాన్ని అడిగిన సహాయాన్ని నిలదీసి తెచ్చుకోవటంలో ప్రభుత్వానికి ఎందుకు భయం? అనేకసార్లు పత్రికల్లో "కేంద్ర సహాయం హుళక్కే" అని ఆర్టికల్స్ వచ్చాయి. ఇది చాలా ప్రతిష్టాకరమైన సమస్య. వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి ప్రాజెక్ట్‌లు కడుతున్నామని చెబుతున్నారు. కేంద్రం ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా

డబ్బులు ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని రాబట్టటంలో రాష్ట్రప్రభుత్వం వైఫల్యం చెందుతోంది. ఒకసారి 19,500 మెట్రిక్ టన్నుల బియ్యం అడిగితే 10,000 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారు. ఇంకొకసారి 22 వేల 50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అడిగితే మనకు 2 లక్షలు మాత్రమే ఇచ్చారు. అదేవిధంగా రూ.3,444 కోట్లు ఆర్థిక సహాయం అడిగితే మనకు ఇచ్చింది రూ.200 కోట్లు మాత్రమే. 2004లో అనావృష్టి సందర్భంగా రూ.1093 కోట్లు అడిగితే రూ.18 కోట్లు ఇచ్చారు. ఒకసారి రూ.22 కోట్లు ఇచ్చారు. కనీసం 1%, 2%, 3% కంటే ఎక్కువ కేంద్ర సహాయం తెచ్చుకోలేనటువంటి నిస్సహాయ స్థితిలో ఈ ప్రభుత్వం ఎందుకు ఉన్నది? ఈ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా ఎందుకు ఈ ప్రభుత్వం కేంద్రంనుండి సహాయం తెచ్చుకోలేకపోతోంది? ప్రకృతి వైపరీత్యాల విషయంలోనే కాదు కిరోసిన్ కోటా, వంటగ్యాస్, ఎలక్ట్రిసిటి ప్రాజెక్ట్‌లకు గ్యాస్‌ల విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన అయితే అడ్రస్‌లేకుండా పోయింది. పనికి ఆహార పథకాన్ని మూసివేశారు. స్వజలధార ఎక్కడకో పోయింది. నేషనల్ హైవేస్ ప్రాజెక్ట్‌లు ఎక్కడకు పోయాయో!

మిస్టర్ స్పీకర్: డిబేట్‌గా మార్చకండి. సబ్జక్ట్‌పైనే అడగండి, స్పెసిఫిక్‌గా అడగండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: స్పెసిఫిక్‌గానే అడుగుతాను. ఈనాడు ప్రభుత్వం ఎందుకు కేంద్రసహాయాన్ని రాబట్టడంలో వైఫల్యం చెందుతోంది? ఎందుకు అసమర్థంగా వ్యవహరిస్తోంది?

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండుసార్లు కరువు, నాలుగుసార్లు భారీవర్షాలు, సునామి రావటం జరిగింది. మీరు కేంద్రప్రభుత్వాన్ని రూ.12,876 కోట్లు సహాయం అడిగారు. 20,19,500 మెట్రిక్ టన్నుల బియ్యం అడిగారు. ఈ మూడు సంవత్సరాలలో ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వంనుండి తెచ్చింది రూ.522 కోట్లు మరియు 10,000 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే. అంటే వీరు అడిగినదాంట్లో కేంద్రం ఇచ్చింది కేవలం 4% మాత్రమే. ఈరోజు కేంద్రంలో మన రాష్ట్రంనుండి 30 మంది పార్లమెంట్ సభ్యులుగా ఉన్నారు. 8 మంది మంత్రులు ఉన్నారు. ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి ప్రతి నెల రెండు నుండి నాలుగుసార్లు వెళుతుంటారు. ఈ మూడు సంవత్సరాల్లో సుమారుగా వందసార్లు తిరిగి ఉంటారు. మా జిల్లాలో సునామి వస్తే ప్రధానమంత్రిని తీసుకురావటం కూడా చేతకాలేదు. కేంద్రంద్వారా జాతీయ విపత్తు నిధినుండి వందల, వేల కోట్ల రూపాయలు తెచ్చి మా డ్రైనేజ్ వ్యవస్థ అంతటికీ సిమెంట్ లైనింగ్ చేయిస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఎంత ఘోరమంటే, ఎంత సిగ్గుచేటంటే ప్రక్కన ఉన్న తమిళనాడువారు వందల, వేల కోట్ల రూపాయలు తీసుకెళుతున్నారు. ఈ పెద్ద మనుష్యులు, ఇంత మంది ఎమ్.పి.లు ఉన్నప్పటికీ, కేంద్రంలో మీ ప్రభుత్వమే అధికారంలో ఉన్నప్పటికీ కేంద్రంనుండి డబ్బులు తీసుకురావటం ఎందుకు చేతకావటంలేదని అడుగుతున్నాను.

ఉ.9.30

అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. ఇవ్వాళ సునామీ వల్ల కానివ్వండి, వరదల వల్ల కానివ్వండి, ఓగ్ని వల్ల కానివ్వండి పెద్దయెత్తున నష్టం జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు కాబట్టి వినాలని కోరుతున్నాను. గతంలో ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయుడు గారు చక్రం తిప్పుతున్నప్పుడు ఐదు వేల కోట్ల బియ్యం తీసుకొచ్చారు. ఇవ్వాళ మీ చేతకానితనం వల్ల, మీ అసమర్థత వల్ల రాష్ట్రానికి రావలసిన డబ్బు రాబట్టలేకపోతున్నారు........

(అధికార సభ్యుల నుంచి అభ్యంతరాలు)

వాస్తవాలు అధ్యక్షా..... పక్కనున్న తమిళ్‌నాడు నుంచైనా చూసి నేర్చుకోండి....... రైల్వేబడ్జెట్‌లో బీహార్ కాని, తమిళ్‌నాడు కాని.......

MR. SPEAKER: Let it be confined to calamities.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇద్దరు మాట్లాడుతూ ఏదీ స్పెసిఫిక్‌గా అడగకుండా కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు రాబట్టలేకపోయారనే మాట చెప్పారు. ఈ దేశంలో విదర్భ తరహా ప్యాకేజీ ప్రకటించటం జరిగింది. ఈ దేశంలో పెద్దయెత్తున 31 జిల్లాలలో మూడు సంవత్సరాలకు అమలు చేసే ఒక ప్యాకేజీని ప్రకటిస్తే ఆ 31 జిల్లాలలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 16 జిల్లాలలో తీసుకోవటం జరిగింది. రు960 కోట్లు ఈ ప్యాకేజీ క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వస్తాయి. దీనిని బట్టి మీరు ఒకసారి ఆలోచన చేయాలని మనవిచేస్తున్నాను. ఎప్పుడైనా ఇంత పెద్దయెత్తున దేశంలో ఆంధ్రప్రదేశ్‌కి ప్రయోజనం కలిగించే కార్యక్రమం మీరు తీసుకోలేదు. మీ హయాంలో బియ్యం గింజలు తెచ్చారు. ఆ బియ్యం గింజలు వేరే దానికి ఉపయోగించారు. బియ్యం గింజలే ప్రాధాన్యంగా పెట్టుకున్నారు మీరు. ఆ బియ్యం గింజలు ఏ విధంగా దుర్వినియోగమయ్యాయో మనకు తెలుసు. నేడు మా ప్రభుత్వం 13 జిల్లాలలో లాస్ట్ ఇయర్ ఎన్ ఆర్‌ఇజిపి క్రింద తీసుకున్నాం. రు. 950 కోట్లు సుమారుగా తీసుకున్నాం. ఈ సంవత్సరం మరొక ఐదు జిల్లాలకు తీసుకున్నాం. కేంద్ర ప్రభుత్వం నుండి ఈ ప్రభుత్వం రాబట్టలేకపోయిందన్న మాట వాస్తవం కాదు. మీకు తెలియక మాట్లాడుతున్నారు. పెద్దయెత్తున తీసుకున్నాం . ఎఐబిపి క్రింద దేశంలో అన్ని రాష్ట్రాలు తీసుకునే మొత్తంలో సగం ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే తీసుకోగలిగింది. కనుక మీ మాటలు వాస్తవం కాదని మనవిచేస్తున్నాను. ఈ దేశంలో ఉన్న సాంప్రదాయమేమంటే కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలలో ఏర్పడే కెలామిటీస్ సదర్భంలో ఒక విధానం అనసరిస్తారు. దాని ప్రకారం రాష్ట్రం ఒక వంతు భరిస్తే కేంద్రం మరొక మూడు వంతులు భరిస్తుంది. ఆ రెండు మొత్తాలు కలిపి కెలామిటీ రిలీఫ్ ఫండ్ క్రింద ప్రతి రాష్ట్రానికి కేటాయింపు జరుగుతుంది. ఎప్పుడైనా కెలామిటీ జరిగినప్పుడు దానిని జాతీయస్థాయి విపత్తుగా కేంద్రం గుర్తిస్తే తప్ప పెద్దయెత్తున నిధులు ఇవ్వటానికి అవకాశముండదు. అందుచేతనే మా ప్రభుత్వం మూడు సంవత్సరాల పాటు అమలు చేసే నిమిత్తం 18 జిల్లాలలో (13ప్లస్ 5) ప్యాకేజీ క్రింద రు. 9600 కోట్లు ఎన్ ఇర్‌ఇజిపి క్రింద లాస్టియర్ తీసుకుంది. ఈ సంవత్సరం రు. వెయ్యి కోట్లకు పైగా తీసుకునే అవకాశముంది. మా ప్రభుత్వం కేంద్రం నుండి ఇలాంటి కెలామిటీని ఎదుర్కోవటానికి అవసరమైన నిధులు రాబట్టటంలో వైఫల్యం చెందటం కాదు. పెద్దయెత్తున విజయం సాధించింది. దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే పెద్దయెత్తున రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం ఈ విషయంలో ముందుందని మీకు మనవిచేస్తున్నాను. ఇకపోతే బాధితులకురిలీఫ్‌కు సంబంధించి ఈ ప్రభుత్వం ఏదైతే ప్రకటించిందో, ముఖ్యమంత్రి గారు కాని, మేం కాని అక్కడికి పోయిన సందర్భంలో ప్రభుత్వం తరఫున ప్రకటించిన సహాయాన్ని ప్రతి ఒక్కరికి చెల్లిస్తుంది. ఒకవేళ కెలామిటీ రిలీఫ్ ఫండ్‌లో డబ్బు లేకపోతే ప్రభుత్వం ఇతర నిధులను డైవర్ట్ చేసైనా చేయటం జరుగుతుంది. ఏదైతే ప్యాకేజీ ప్రకటించామో ప్రతి నయాపైసా బాధితులకు తప్పకుండా ఇవ్వటం జరుగుతుందని మనవిచేస్తున్నాను. దాని కోసం మీరు బాధపడాల్సిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2004,2005, 2006, మరియు 2007 ఈ నాలుగు సంవత్సరాలలో భారీ వర్షాలు కాని, సునామీ కాని అదేమాదిరిగా

కరువుకు కాని ఎంత డబ్బు తెచ్చారని అడుగుతున్నాను. అదేవిధంగా ఎంత బియ్యం కావాలన్నారు? మీకు ఎంత వచ్చింది? ఆ వివరాలు చెప్పండి. అదేమాదిరిగా మీరు ఇంకొక మాట చెప్పారు. అన్ని రాష్ట్రాలలో కంటే బ్రహ్మాండంగా మన రాష్ట్రానికే వచ్చిందని చెబుతున్నారు. తమిళ్‌నాడు కాని, ఇంకొక రాష్ట్రం కాని ఎవరికి ఏ విధంగా వచ్చాయో చర్చిద్దాం. కావాలంటే ఎవరికి ఏప్రాజెక్ట్స్ పోయాయో, మనకు ఏ ప్రాజెక్ట్స్ ఇచ్చారో అవి కూడా చర్చించడానికి మీరు సిద్ధంగా వుంటే మేం సిద్ధంగా వున్నాం.... చర్చిద్దాం. దానివల్ల రాష్ట్రానికి మేలు జరుగుతుంది. మీరు పూర్తి గా ఫెయిల్ అవుతున్నారు. అది వాస్తవం. ఏదో మీరు ఎదురుదాడి చేసి అది చేశాం, ఇది చేశామని కాదు. మొత్తం ఫ్యాక్ట్స్ అన్నీ తెప్పించండి. తమిళ్‌నాడుకి ఏమేమి పోయాయి, వేరే రాష్ట్రాలకు ఏమేమి పోయాయి, మన రాష్ట్రానికి ఏమి వచ్చాయి ఈ మూడు, నాలుగు సంవత్సరాల్లో మన రాష్ట్రానికి ఎంత అన్యాయం జరిగిందో మేం ఎస్టాబ్లిష్ చేస్తాము. ఇప్పుడు నేను అడిగింది నాలుగు సంవత్సరాల్లో వరదలవల్ల కాని, కరువు వల్ల కాని, సునామీ వల్ల కాని మీరు ఎంత అడిగారు, ఎంత వచ్చింది?

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, గత ఆగస్టు,సెప్టెంబర్ మాసాల్లో వచ్చిన వరదల్లో నా నియోజకవర్గమైన భద్రాచలానికి రు. కోటి 65 లక్షల విలువైన పంట నష్టం జరిగితే ఇంతవరకు ఇవ్వలేదు. విత్తనాల కోసం కూపన్స్ ఇచ్చారు. కాని ఇంత వరకు విత్తనాలు ఇవ్వలేదు. నేను ముఖ్యమంత్రి గారిని కలిశాను. రెవిన్యూ మినిస్టర్ గారిని కలిశాను. వ్యవసాయ శాఖ మంత్రి గారిని కలిశాను. కోనేరు రంగారావు గారు మా జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్ గారు వారు కూడా వచ్చి చూశారు. కాని ఇంతవరకు ఇవ్వలేదు. అసలే గిరిజన రైతులు. విత్తనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు.

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. మేము చాలా చేస్తున్నాము. దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందున్నామన్నారు రెవిన్యూ మినిస్టర్ గారు. వారు ఈ రోజే ఇచ్చిన నోట్ విషయం గురించి మాట్లాడుతున్నాను. 2006 ఆగస్టు, సెప్టెంబర్‌లో సంభవించిన భారీ వర్షాల సందర్భంగా రు.3644 కోట్లు అడిగితే ఎన్‌సిసిఎఫ్ క్రింద రు. 200 కోట్లు వచ్చాయి. ఇక మరో నయాపైస రాలేదు. మళ్లీ అదే సంవత్సరం అక్టోబర్,నవంబర్ నెలల్లో తుఫాను వస్తే రు.6,242 కోట్లు కేంద్రాన్ని అడిగారు. దానిపై కేంద్రం ఇంకా పరిశీలిస్తున్నది. ఇప్పుడు ఇంకో సంవత్సరంలో ఉన్నాము. మార్చి నెలలో ఉన్నాము. మంత్రి గారు ఇచ్చిన వివరణ పత్రంలో గత అక్టోబర్,నవంబర్ నెలలో వచ్చిన తుఫాను సందర్భంగా రు. 4,442 కోట్లు సహాయం అడుగుతూ పంపించాము. కేంద్ర బృందం రాష్ట్రాన్ని సందర్శించింది. కేంద్ర ప్రభుత్వం యొక్క ఆర్థిక సహాయం ఇంకా పరిశీలనలో ఉంది. ఇంకొకటి.... 2006లో వచ్చిన అనావృష్టి సందర్భంగా కేంద్రానికి రు. 3080 కోట్లు అడుగుతూ వినతి పత్రం సమర్పించాము. కేంద్ర బృందం రాష్ట్రాన్ని సందర్శించింది. కేంద్రం నుండి ఆర్థిక సహాయం ఇంకా పరిశీలనలో ఉంది. మళ్లీ ఇప్పుడు కరువు వస్తోంది అధ్యక్షా...... ఈ సంవత్సరం అప్పుడే కరువుకు ప్రజలు సిద్ధమవుతున్నారు...... మనం లాస్టియర్ కేంద్రానికి అడిగిన సహాయమే ఇంకా కేంద్రం పరిశీలనలో ఉంది. మంత్రి గారేమో చాలా గొప్పగా చెబుతున్నారు..........(మైకు కట్ అయ్యింది)

మిస్టర్ స్పీకర్: కరువు వస్తోంది అంటున్నారు...... అంటే కరువు కోరుతున్నారా? లేక కరువు వస్తోందని మీరు భావిస్తున్నారా? వదిలేయండి....... కరువు ఎందుకు రావాలి ......

(INTERRUPTIONS)

Now, the Minister will reply.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, సభ్యులకు ఒక్క మాట మనవిచేయదలచుకున్నాను. గత ఎనిమిది సంవత్సరాల వివరాలు ఇప్పుడు నేను చెబుతాను. వారు కూడా ఈ ముడు సంవత్సరాలకు ముందు అధికారంలో ఉన్నారు. ఒకసారి ఆ వివరాలు చూడమనండి..... 1999-2000 సంవత్సరంలో టోటల్ ఖర్చు చేసింది సిఆర్ఎఫ్ క్రింద మరియు ఎన్‌సిసిఎఫ్ క్రింద రెండూ కలిపి రు. 182.50 కోట్లు, 2000-01లో రు. 360 కోట్లు, 2001-02లో రు. 213 కోట్లు, 2002-03లో కేవలం రు.213 కోట్లు, 2002-03లో రు. 525 కోట్లు, 2003-04లో రు. 375 కోట్లు..... అంటే అప్పటికి కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చింది అధ్యక్షా..... ఒకసారి మీరు చూడండి....... 2004-05లో రు. 495 కోట్లు ఖర్చు పెట్టాము. 2005-06లో రు. 557 కోట్లు, 2006-07లో రు. 668 కోట్లు ఎన్‌సిసిఎఫ్ క్రింద , కెలామిటీ రిలీఫ్ ఫండ్ క్రింద కలిపి ఖర్చు పెట్టటం జరిగింది.
ఉ.9.40

ఒక రాష్ట్రానికి కెలామిటీ అంటే కేవలం వరదలు వచ్చినపుడు కేంద్రం నుంచి వచ్చిన నిధులను మాత్రమే మీరు లెక్కలు వేస్తారా? ఇతర ప్రోగ్రామ్స్ క్రింద వచ్చిన వాటిని లెక్క వేయరా? మీరు అడిగినటువంటి ప్రశ్న ఏమిటి? ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్టిన నిధులేమిటని అడిగారు . ప్రధానమంత్రి ప్యాకేజీ క్రింద దేశంలో 31 జిల్లాలను ఐడెంటిఫై చేస్తే అందులో 16 జిల్లాలు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవే ఉన్నాయి. దీంట్లో మూడు సంవత్సరాలకు కలిపి రూ. 9600 కోట్లు వస్తున్నాయనే విషయాన్ని మీరు అంగీకరించరా? అలాగే గత సంవత్సరం 13 జిల్లాలు, ఈ సంవత్సరం ఐదు జిల్లాలు మొత్తం 18 జిల్లాలకు సంబంధించి గత సంవత్సరం రూ. 1000 కోట్లు, ఈ సంవత్సరం రూ. 1500 కోట్లు నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ప్రోగ్రాము క్రింద ఈ రాష్ట్రానికి వచ్చే అవకాశం వుంది. దీన్ని మీరు అంగీకరించరా? ఈ ఖాతా క్రింద నిధులు తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. అన్ని రాష్ట్రాలు బార్గెయిన్ చేస్తున్నట్లుగానే మన రాష్ట్రం కూడా బార్గెయిన్ చేస్తోంది. ఈవిధంగా బార్గెయిన్ చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సక్సెస్ అయిందని మనవి చేస్తున్నాను. ఈ రెండు ఖాతాల క్రింద దేశంలో ఏ రాష్ట్రానికి రానటువంటి విధంగా మన రాష్ట్రానికి నిధులు వచ్చాయనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందడం కాదు, ఇది కేవలం రాజకీయ దురుద్దేశ్యంతో చెబుతున్న మాట . రాష్ట్ర ప్రభుత్వం సక్సెస్ అయింది. ఇతర రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌ను చూసి ఇంత పెద్ద ఎత్తున నిధులు లాక్కుపోతున్నారని ఈర్ష్య పడుతున్న సందర్భంలో మీరు ఈవిధంగా మాట్లాడడం ధర్మం కాదు. రాష్ట్ర ప్రభుత్వం ఏవైతే బాధిత ప్రాంతాలలో ప్రకటించిన సహాయ కార్యక్రమాలున్నాయో తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచైనా సరే ఖర్చు చేసి చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః అధ్యక్షా, నేను ప్రొటెస్ట్ చెబుతాను .

మిస్టర్ స్పీకర్ ః Your protest should be brief, ఉపన్యాసాలు వద్దు . Kishan Reddy garu, you should understand the spirit of my appeal. The spirit of my appeal is to accommodate all the Questions. దీంతో సబ్జెక్ట్ క్లోజ్ కాదు, You have opportunities to discuss the matter. అయినా మంత్రిగారు ఇచ్చిన సమాధానంపై నిరసన చెప్పాలనుకుంటే బ్రీఫ్‌గా చెప్పి you can register your protest.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః అధ్యక్షా, గతంలో కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం ఉన్నపుడు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎక్కువ సహాయం చేస్తోందని చెప్పి ఇప్పుడు ఆర్థిక శాఖా మంత్రిగా వున్న రోశయ్యగారు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఉత్తరాలు రాశారు. ఏమి చేస్తున్నారు మీరు, ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఎక్కువ సహాయం చేస్తోంది, ఇక్కడున్న తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కువ సహాయం రాబడుతోంది, మీరంతా ఏమి చేస్తున్నారని రోశయ్యగారు వారికి ఉత్తరాలు రాశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆవిధంగా పెద్ద ఎత్తున సహాయం చేసిన చరిత్ర ఎన్‌డిఏ ప్రభుత్వానికి వుంది. ఈరోజు మీరు అడిగిన శాతం ఎంత, ఎంత ఎమౌంటు వచ్చింది? అని అడిగితే చెప్పలేకపోయారు. ఈరోజు మీరు ఇచ్చినటువంటి నోటు ప్రకారం గత సంవత్సరం మీరు ఎంత, ఎందుకు అడిగారు? ఎందుకు రాష్ట్రంలో కేంద్ర బృందాలు తిరిగాయి. ఎందుకు ఆ విషయం ఇంకా కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది? ఈ విషయాలు చెప్పమంటే ఈరోజు మినిష్టర్‌గారు మామీద ఎదురు దాడి చేస్తున్నారు. మీయొక్క అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే ఈవిధంగా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులు రాబట్టడంలో , ఈ రాష్ట్ర హక్కులు కాపాడడంలో రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది కాబట్టి, వరదలు, తుఫానుల్లో చిక్కుకుని బలైపోతున్న ప్రజలకు సహాయం అందించడంలో ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది కాబట్టి, ఈ రాష్ట్ర ప్రజల హక్కులను పట్టించుకోలేదు కాబట్టి, ఈ ప్రభుత్వ అసమర్థకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాం.

(భారతీయ జనతా పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ న్. చంద్రబాబునాయుడు ః అధ్యక్షా, కనీసం మంత్రిగారు దీన్ని అవకాశంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు రాబడుతారని ఆలోచించాం . కాని మంత్రిగారు కావాలని ఎదురుదాడి చేస్తూ, సమస్యను ప్రక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. మీరు వచ్చిన తర్వాత కేంద్రాన్ని రూ. 12576 కోట్లు అడిగారు, అయితే రాష్ట్రానికి వచ్చింది కేవలం రూ. 562 కోట్లు మాత్రమే. అంతే ఐదు శాతం నిధులు కూడా రాష్ట్రానికి రాలేదు . ఐదు శాతం నిధులు కూడా మీరు తేకుండా మళ్లీ ఈ విధంగా మాట్లాడడం చాలా దారుణం . బియ్యం కూడా మీరు పెద్ద ఎత్తున అడిగారు, బియ్యం కూడా ఎక్కడా రాలేదు. కేంద్రం గాని, మీరుగాని ఎంత ఎఫెక్టివ్‌గా పని చేస్తున్నారో ఒక ఉదాహరణ చెబుతాను. గత సంవత్సరం మే, జూన్ లో కరవు వస్తే కేంద్రం నుంచి కరవు పరిశీలన బృందం వచ్చి జిల్లాల్లో తిరిగి వెళ్లింది. అలాగే మొన్న వరదలు వచ్చినపుడు కూడా కేంద్ర బృందం వచ్చి వెళ్లింది. కాని రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు. దీన్ని చూస్తే మీరు, కేంద్రం ఎలా పని చేస్తున్నారో అర్థం అవుతోంది. రాష్ట్రానికి ఎంతో సాధించామని మంత్రిగారు అంటున్నారు, ఏమేమి సాధించారో డిస్కస్ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం . ఎందుకంటే మా ఆతృత, ఆలోచన అంతా కూడా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలి, రాష్ట్రానికి న్యాయం జరగాలని. మొన్న కేంద్ర బడ్జెటు చూశాం, అందులో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. రైల్వే బడ్జెటులో కూడా రాష్ట్రానికి అన్యాయమే జరిగింది. అలాగే వరద సహాయంలో అన్యాయం జరిగింది రాష్ట్రానికి . అడుగడుగున నిర్లక్ష్యం , అన్యాయం తప్ప మరొకటి కనబడం లేదు. మీరు పోరాడలేకపోతే మమ్ములను కలుపుకొనిపోండి, అందరం కలిసి ఫైట్ చేద్దాం, ఆవిధంగా కలిసి కేంద్రప్రభుత్వంతో నిధుల విషయంలో ఫైట్ చేద్దామంటే దానికి కూడా మీరు ముందుకు వచ్చే పరిస్థితి లేదు. ఇది చాలా దారుణం, బాధాకరం . మీ ఎంపీలైతే మొన్న ఢిల్లీలో చేతులెత్తేశారు. కేంద్ర బడ్జెటులో, అలాగే రైల్వే బడ్జెటులో రాష్ట్రానికి అన్యాయం జరిగితే కనీసం ఫైట్ చేయకుండా చేతులెత్తేశారు. మీ అసమర్థత వల్ల రాష్ట్రం నష్టపోతోంది. దయచేసి అర్థం చేసుకోండి. ఇప్పటికైనా ముందుకురండి. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి. ముఖ్యమంత్రిగారైతే ఢిల్లీకి నెలకు నాలుగైదు సార్లు వెళతారు. రాజకీయాల గురించి వెళుతున్నారేమో, దాని గురించి నేను మాట్లాడడం లేదు. కానీ

రావలసిన నిధులు తేవడం లేదు, న్యాయం జరగడం లేదు. అందుకని మళ్లీ అడుగుతున్నాను, ఈ అసెంబ్లీలో మనం చర్చిద్దాం . మన రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై మొత్తం చర్చించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొద్దాం . మేమందరమూ కూడా వస్తాం, సహకరిస్తాం, దానికి ఒప్పుకోండి. మేము కూడా కూర్చుని మాట్లాడుకుంటాం . ముఖ్యమంత్రిగారు, మంత్రులు ఇక్కడున్నారు, మేము అడుగుతున్న దానికి కనీస రెస్పాన్స్ ఇస్తారని అనుకున్నాం . కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఈ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది . రోశయ్యగారు కూడా సభలో ఉన్నారు. మేము ఆరోజు కేంద్రం నుంచి నిధులు తెస్తుంటే, ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ నిధులు వస్తున్నాయి, మీరంతా వెళ్లి అడ్డుకోండని చెప్పి కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రులందరికీ రోశయ్యగారు లెటర్స్ వ్రాసిన పరిస్థితి వుంది. మేము ఆవిధంగా కాకుండా మీకు సహకరిస్తామంటున్నాం, అవసరమైతే ఢిల్లీకి వెళదాం, కేంద్రంపై ఒత్తిడి తీసుకొద్దాం . కానీ దానికి ఒప్పుకోవడం లేదు. కరవు, వరదలు, సునామీ సహాయం విషయంలో రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరిగింది. బడ్జెటు కేటాయింపులు తక్కువగా వస్తున్నాయి. స్పెషల్ ప్రాజెక్టులు రావడం లేదు. రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న వివక్షతకు తీవ్ర నిరసన తెలియజేస్తూ, ఈ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్ల రాష్ట్రానికి పూర్తిగా నష్టం జరుగుతోంది, దీనికి నిరసనగా మేము సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

(అనంతరం తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం పట్ల మా ప్రొటెస్ట్ తెలియజేస్తున్నాం . రైతుల ఆత్మహత్యల ప్యాకేజీ కూడా దీంట్లో కలిపారు. అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకున్నది నిజమే. కానీ దాన్ని దీంట్లో కలపడం న్యాయం కాదు. ఒకటి మాత్రం నిజం . ఈ మూడు సంవత్సరాల కాలంలో మీరు అడిగినటువంటి సహాయం, కేంద్రం చేసిన సహాయం చూస్తే – తాటికాయంత నష్టం జరిగింది, సహాయం చేయమని మీరు అడిగితే, కేంద్రం ఆవగింజంత సహాయం చేసింది. పర్సేంటేజీ చెప్పండి? మా భద్రాచలం ఎంఎల్ఏ రాజయ్యగారు చెప్పినట్లు రూ. 1.50 కోట్ల నష్టం జరిగిందని అంచనా వేస్తే ఇప్పటికీ ఐదు పైసల బిల్లు ఇవ్వలేదు. కేంద్రం ఇవ్వలేదు కాబట్టి వీళ్లు ఇవ్వలేదు. కూపన్లు ఇచ్చారు గాని విత్తనాలు ఇవ్వలేదు. కేంద్రాన్ని గట్టిగా అడగడంలో మీకేమైనా నిష్టూరుంగా ఉంటే ఆల్ పార్టీ డెలిగేషన్‌ను తీసుకెళ్లండి. రావడానికి మేము సిద్ధంగా ఉన్నాం . కనీస ఉమ్మడి కార్యక్రమం వల్ల మీ ప్రభుత్వం అక్కడ నిలబడింది. రాష్ట్రానికి రావలసిన ప్రయోజనాల విషయంలో మీరు అన్ని రకాలుగా విఫలమవుతున్నారు, సఫలం కావడం లేదు. మీరు విఫలమవుతున్నందున రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఇది ఆలోచించకుంటే ఎలా? ఇది రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన విషయం . ఇది ఏ ఒక్కరికో సంబంధించింది కాదు. మీ ఒక్కరి పాపాల వల్లే రైతులు చనిపోయి ఉండకపోవచ్చు, మీపాపం కాకపోవచ్చు . మీరు తేవలసిన నిధులు తేకపోవడం అత్యంత బాధాకరం . రైతులకు సంబంధించిన అతివృష్టి, అనావృష్టి సమస్యల విషయంలో మీకు కేంద్రాన్ని మెడలు వంచవలసిన బాధ్యత వుంది. మీ పార్టీకి చెందిన 30 మంది ఎంపీలున్నారు అక్కడ, ఇప్పుడు మెడలు వంచకపోతే ఎప్పుడు వంచుతారు? గతంలో బియ్యం తెచ్చినా, నూకలు తెచ్చినా చెప్పాం . మరి ఇప్పుడు ఎందుకు నిధులు తీసుకరాలేకపోతున్నారు? ఇది అత్యంత బా ధాకరం . ఇవి రైతు వ్యతిరేక చర్యలు . ఇది రైతు ప్రభుత్వమంటున్నారు, హరిత విప్లవమంటున్నారు, మరి పరిస్థితి ఈవిధంగా వుంటే ఎలా? అందుకని మంత్రిగారి సమాధానాన్ని నిరశిస్తూ, ప్రొటెస్ట్ చేస్తున్నాం .

శ్రీ చాడ వెంకటరెడ్డి(ఇందుర్తి) : అధ్యక్షా, ఆగస్ట్–సెప్టెంబరు, అక్టోబర్–నవంబర్ మాసాలలో సంభవించిన ఓగ్ని తుఫాను రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన పరిస్థితి వుంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు

తీసుకోవడంలో మేము తప్పు పట్టడం లేదు. చాలా సీరియస్‌గా చర్యలు తీసుకున్నారు. అయితే కేంద్రం నుంచి సహాయం రాబట్టడంలో వైఫల్యం చెందిన పరిస్థితి వుంది. కేంద్ర బృందం ఇక్కడికి వచ్చి వెళ్లిన తర్వాత కూడా , సహాయం చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నదే నాబాధ, ఆవేదన .

ఉ..9.50

ఈ రోజు రైతులు కష్టనష్టాల పాలైన వారిని ఆదుకోలేని పరిస్థితి ఉంది. రోడ్లు లాంటి పర్మినెంట్ స్ట్రక్చర్స్‌ను అన్నీ చేయలేకపోయాము. కేంద్ర బృందం పైన ఒత్తిడి తీసుకురావడానికి అవసరమైన పద్ధతులలో ఆల్ పార్టీ డెలిగేషన్ను వెళ్లి ఒత్తిడి తెస్తే బాగుంటుంది. మేము కూడా యుపిఎకి మద్దతు ఇస్తున్నాము. కాబట్టి మన రాష్ట్రానికి రావలసిన సహాయాన్ని పొందడానికి ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం నుండి సాయం అందనందుకు నిరసన వ్యక్తం చేస్తున్నాను.

డా. జి. విజయ రామారావు (స్టేషన్ ఘనపూర్)ః అధ్యక్షా, 2005-6 సంవత్సరంలో భారీ వరదలు, వర్షాల వల్ల తెలంగాణా ప్రాంతంలో విపరీతంగా చెరువులు, కుంటలు రహదారులు తెగిపోయాయి. వరంగల్ జిల్లాలో రు. 10 కోట్లు విలువైన ....

మిస్టర్ స్పీకర్ః దయచేసి అర్థం చేసుకోవాలి. మధ్యలో ఆపి అప్పీల్ చేస్తున్నాను. క్వశ్చన్ అవర్ చాలా బ్రీఫ్‌గా ఉంటుంది. మిమ్ములను ఉద్దేశించి చెప్పడం లేదు. మీ ప్రొటెస్ట్ కంటే ముందు I have an appeal to the Members. క్వశ్చన్ అవర్‌లో బ్రీఫ్‌గా ఆ ప్రశ్నకు సంబంధించిన ఉప ప్రశ్నలు అడిగితే దానితో ఇష్యూ క్లోజ్ అవుతుంది. ఒక గంట లోపల పది ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెబుతుంది. వాటిపై ఉప ప్రశ్నలు అడుగుతారు. ఒక ప్రశ్నపై డిబేటు క్రింద చేస్తున్నాము. వాటికి షార్ట్ డిస్కషన్, 304లాంటి వేరే మార్గాలున్నాయి. ప్రొసిజర్ ప్రకారం నడిస్తే అనేక అంశాలు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. హౌస్‌లో ఉన్న రూల్సు అండ్ రెగ్యులేషన్స్‌ను, ప్రొసిజర్స్‌ను గమనించి నడుచుకోవాలని సభ్యులను కోరుతున్నాను. Now you can register your protest.

డా. జి. విజయరామారావుః ఇఆర్‌పి కోటా క్రింద జిల్లాల్లో తెగిపోయిన చెరువులు, కుంటల మరమ్మత్తులు చేయాలని రెండు మూడు సంవత్సరాల నుండి ముఖ్యమంత్రిగారికి, సంబందిత మంత్రిగారికి రిప్రజెంట్ చేశాము. బియ్యం రెండు సంవత్సరాల నుండి రిలీజ్ చేయలేదు. కరువు కాటకాల సందర్భంగా, వరదల సందర్భంగా పునరావాసం అందచేయడంలో బాగా పని చేశామని చెప్పారు. కాని మూడు సంవత్సరాల నుండి ఎందుకు కేటాయింపులు జరగలేదు. ఆ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తుంది. అందుకు మా పార్టీ తరపున తీవ్రమైన నిరసన వ్యక్తం చేస్తున్నాము.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః కేంద్ర ప్రభుత్వాన్ని సహాయం కోసం అర్థించలేదని అన్నారు. కృష్ణా, గోదావరి, డెల్టాలను ఆధునీకరించడానికి రు.5వేల కోట్లు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. నిజానికి పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం ఎటువంటి కార్యక్రమాలు చేయకుండా వదలివేస్తే , రైతులు గోల పెడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. దాని కోసం కేంద్ర ప్రభుత్వాన్ని సాయం కోరడం జరిగింది. గోదావరి, నాగావళి, వంశదార నదులకు కరకట్టలు వేసే కార్యక్రమం పది సంవత్సరాలు చేయకుండా విడిచి పెడితే ప్రతిసారీ వరదలు వచ్చినప్పుడు, ఆ ప్రాంతాల వారు నష్ట పోతుంటే, ఈ ప్రభుత్వ సహాయం చేయాలని కేంద్రాన్ని రు. 2వేల కోట్లు కోరడం జరిగింది. గత ప్రభుత్వం పది

సంవత్సరాలుగా కేంద్రం నుండి తెచ్చిన నిధులను చదివి వినిపించాను. ఎక్కడైనా ఈ ప్రభుత్వం కంటే ఎక్కువ తెచ్చిన సందర్భాలున్నాయా? బియ్యం గింజలు ఎవరి కోసం తెచ్చారు? రాజకీయాలను కలుషితం చేసే కార్యకర్తల కోసం వాడారు. మీ బలహీనతలను అడ్డం పెట్టుకొని చేశారు. అందువల్ల ప్రజలకు ఒరిగింది ఏమి లేదు. బియ్యం ఇస్తే కేంద్ర ప్రభుత్వాన్ని సపోర్టు చేస్తారని బియ్యం ఇచ్చారు. నేడు పదమూడు జిల్లాల్లో సంవత్సరం క్రితం నుండి ఎన్‌ఆర్‌ఇజిపి అమలు చేస్తున్నాము. ఒక్క పత్రికలో అయినా అవకతవకలు జరిగాయని వచ్చిందా? కేంద్ర ప్రభుత్వం నుండి అందించిన సహాయం పేదలకు అందించడంలో , ఈ ప్రభుత్వం యొక్క చొరవను, నిజాయితీని చెప్పాలి కాని ఎన్ని గింజలు తెచ్చామో ముఖ్యం కాదు. దేశంలో 31 జిల్లాల్లో అత్యంత బాధిత ప్రాంతాలను గుర్తించి రైతు ఆత్మహత్యలు తగ్గించడానికి, ఇతర సౌకర్యాలు పెంపొందించడానికి ప్రైమ్ మినిస్టర్ ప్యాకేజీని అనౌన్స్ చేశారు. దానిలో పదహారు జిల్లాలు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవి. ఈ కార్యక్రమం క్రింద రు.9600కోట్లు మూడు సంవత్సరాలలో ఈ రాష్ట్రానికి లభిస్థాయి. దానిలో కేంద్రప్రభుత్వం రు.5400కోట్లు పెట్టుకుంటే మిగతాది రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకోవలసి ఉంది. నేడు మరొక ఐదు జిల్లాల్లో నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ ప్రోగ్రామ్ క్రింద చేర్చడం జరిగింది. ఎఐడిపి క్రింద దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనంత పెద్దయెత్తున ఇరిగేషన్ కోసం గడచిన మూడు సంవత్సరాలుగా ఖర్చు పెట్టడం జరిగింది. గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. ఎక్కడ వైఫల్యం చెందింది? వారి హయాంలో ఎఐడిపి క్రింద ఎంత తెచ్చారు? ఏ కార్యక్రమంలో ఈ ప్రభుత్వం వెనుకబడి ఉందో చెప్పాలి. కేంద్రప్రభుత్వం నుండి ఐఐటి పెట్టుకోవడానికి మీరు లాబీ చేసి ఫెయిల్ అయ్యారు. మా ముఖ్యమంత్రిగారి ప్రయత్నం వల్ల ఐఐ టిని ఈ రాష్ట్రంలో పెట్టుకోబోతున్నాము. అనేక ప్రాజెక్టులు, ఇన్‌స్టిట్యూషన్సును పెట్టుకోబోతున్నాము. అనేక ప్రాజెక్టులు కంప్లీట్ చేయబోతున్నాము. కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులను రాబట్టుకుంటున్నాము. రాజకీయంగా బురద చల్లే కార్య క్రమం తప్ప ఇంకొకటి కాదు. నర్సింహయ్యగారు మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యలను ఈ ప్యాకేజీలో ఎందుకు చూపిస్తున్నారని అన్నారు. అది కూడా కెలామిటీయే. గడచిన కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కడైనా ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే ఆ రైతు కుటుంబాన్ని పలకరించిన దిక్కు లేదు. ఆ రైతు కుటుంబాన్ని విడిచి పెట్టారు. వారిని ఓదార్చిన సందర్భం లేదు. వారికి నాలుగు పైసలు సహాయం చేసే కార్యక్రమం లేదు. మీరు వదలి వేసిన కుటుంబానికి రు.1.5 లక్షలు డబ్బులు ఇచ్చి వారి తాలూకూ అభివృద్ధిని కొనసాగించడానికి దోహదం చేసింది. ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది అని చెప్పడానికి ఆస్కారం లేదు. అనేక మార్గాలలో కేంద్ర ప్రభుత్వం నుండి ఎక్కువ సహాయం పొందుతున్న రాష్ట్రంగా మన రాష్ట్రం గురించి ఇతర రాష్ట్రాల వారు చెప్పుకునే తరుణంలో ఈ నిరసనలకు, వాకౌట్సుకు అర్థం లేదని మనవి చేస్తున్నాను.

## గృహ నిర్మాణ మండలి వారు కంప్యూటర్లు, పరికరాలను కొనుగోలు చేయుట

ప్రశ్న నెం . 54 (7071)

శ్రీ టి. వెంకటరావు(గుంటూరు 2) - గౌరవనీయులైన హోం, గృహ నిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

అ. రాష్ట్రంలోని ఇందిరమ్మ గృహాలకు సంబంధించి ఆన్‌లైన్ సమాచారాన్ని సమకూర్చడం కోసం హౌసింగ్ బోర్డు శాఖ రు.20 కోట్ల విలువైన కంప్యూటర్లు, ప్రింటర్లు, డిజిటల్ కెమేరాలను కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ. ఏవేని కంప్యూటర్లు, ప్రింటర్లు, డిజిటల్ కెమేరాలను రాష్ట్రంలోని ఏవేని జిల్లా కార్యాలయాలను సరఫరా చేయడం జరిగిందా?

ఇ. కమీషన్ కోసం అధికారులు కంప్యూటరు, సంబంధిత పరికరాలను కొనుగోలు చేసిన విషయం కూడా వాస్తవమేనా?

ఈ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం, గృహ నిర్మాణ శాఖా మంత్రి (శ్రీ కె. జానారెడ్డి)**

అ. గృహనిర్మాణ మండలి కొనుగోలు చేయలేదండీ. అయితే, ఇందిరమ్మ కార్యక్రమాన్ని కంప్యూటరీకరించడం కోసం ఐటి అండ్‌సి శాఖ పర్యవేక్షణలో ఐఇజి ద్వారా రు.3.34 కోట్ల ఖర్చుతో మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ కంప్యూటర్లు, ప్రింటర్లు, డిజిటల్ కెమేరాలను, సర్వర్లను కొనుగోలు చేయడం జరిగింది. రు.20కోట్ల ఖర్చుతో కాదు.

ఆ. అవునండి.

ఇ. లేదండి.

ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.10.00

శ్రీ యస్. ఉదయభాను(జగ్గయ్యపేట)ః అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తముగా హౌసింగ్ ప్రోగ్రామ్స్ అనేవి ఇందిరమ్మ గ్రామాలలో చాలా చక్కగా జరుగుతుంది. దానిలో ఎటువంటి సందేహం లేదు. అయితే సిబ్బంది నియామకంలో ఎక్కువ కొరత వుంది. సిబ్బంది విషయంలో ఇంతకు ముందు గత అసెంబ్లీ సమావేశంలో కూడా మేము తెలియజేశాము. మండలానికి ఒక ఏ.ఇ., ఒక వర్క్ ఇన్‌స్పెక్టర్ కావాలని చెప్పాము. అయినప్పడికీ కూడా ఆ సిబ్బంది తిరగడానికి సరైన వాహనాలు లేవు. ఆ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అదే విధంగా సిమెంటు, స్టీలు మొదలైనవి డిపార్టుమెంట్ సప్లయ్ చేయాలి. ఒక ఇంటికి పదహారు అడుగుల పొడవు, తొమ్మిది అడుగుల వెడల్పుతో నలభై బస్తాల సిమెంటు ఇవ్వాలి. ఈ మధ్య సిమెంటు కొరత రావడం వల్ల కొంత తగ్గించి ఇవ్వడం జరుగుతోంది. నార్మ్స్ ప్రకారం నలభై బస్తాల సిమెంటును తగ్గించకుండా ఇవ్వాలని కోరుతున్నాను.

MR. SPEAKER : The Question is relating to Computers.

శ్రీ యస్. ఉదయభాను ః కంప్యూటర్స్ దాని పైన సభ్యులు లేరు కాబట్టి సజెషన్స్ ఇస్తున్నాము.

MR. SPEAKER: I am sorry, nothing more on this question. Now I will take up Short Notice Questions. Rest of the questions is deemed to have been answered.

(Interruptions)

I have already made it clear. At 10.00 a.m. the Question Hour will be closed.

శ్రీ కె. జానారెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన, సూచించిన విషయాలు ఈ ప్రశ్నకు సంబంధం లేనప్పటికీ వారు సూచించిన సూచనలు దృష్టిలో పెట్టుకొని, ఆ విషయాలను అన్నింటినీ కూడా సక్రమంగా జరగడానికి వీలుగా సూచనలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

MR. SPEAKER: I have a postponed Short Notice Question before me.

(Interruptions)

I can accommodate only one question. Already 10.00 a.m. Please cooperate with the Chair.

( Interruptions)

మనం స్టార్టింగ్ అంటే అల్లరి, పోస్ట్‌పోన్ అంటే అల్లరి. Now, this is not good. మీరంతా వినండి. Please sit down.

( శ్రీ పి. శశిధర్‌రెడ్డి గారి నుండి అంతరాయం )

Sasidhar Reddy garu, please sit down. మాట్లాడుతుంటే మధ్యలో నాన్-స్టాప్‌గా మాట్లాడడం ఏమిటి? ..........

## రాష్ట్రంలో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.ని పునర్వ్యవస్థీకరించుట

ప్రశ్న నెం.55 (6975)

సర్వశ్రీ/ శ్రీమతి యనమల రామకృష్ణుడు (తుని), పడాల అరుణ (గజపతినగరం), ఇ. దయాకర్ రావు, కె. సుబ్బారాయుడు (నర్సాపురం), సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), ఎ. శ్రీదేవి (ఆసిఫాబాద్), అక్బరుద్దీన్ ఓవైసి (చాంద్రాయణ గుట్ట), ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకత్‌పురా), మహ్మద్ ముక్తాద్ ఖాన్ (కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషా ఖ్వాద్రీ (చార్మినార్), మహ్మద్ మొజం ఖాన్(ఆసిఫ్‌నగర్) , ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట), ఇ. రాజేందర్ (కమలాపూర్), ఎ. గోవింద నాయక్ (ఖానాపూర్), ఇ. రవీంద్రా రెడ్డి (ఎల్లారెడ్డి), కె. నగేష్ (ఆలేరు), టి. పద్మారావు (సికింద్రాబాద్), ఎం. పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట), టి. హరీష్ రావు (సిద్ధిపేట) – గౌరవనీయులైన సహకార, రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా కొన్ని డిపోలను మూసి వేయాలని ప్రభుత్వం నిర్ణయించిందాః

(ఆ) సదరు నిర్ణయం మూలంగా ఉద్యోగులు అభద్రతా భావానికి లోనవుతూ, ఆందోళన చేపడుతున్నందున ప్రజలు అసౌకర్యానికి గురవుతున్న విషయం వాస్తవమేనాః

(ఇ) ప్రజల అభిప్రాయంతో ఏకీభవిస్తూ సదరు నిర్ణయాన్ని విరమించుకునే ప్రతిపాదన ఏదైనా వుందా?

**సహకార, రవాణా శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ)ః**

(అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(Interruptions)

# నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)

మిస్టర్ స్పీకర్ ః అన్నీ ఇంపార్టెంట్. ఈ రోజు పోస్ట్‌పోన్ క్వొశ్చన్ వుంది. ఇప్పుడు మీరంతా కూర్చోండి. నేను మాట్లాడేటప్పుడు దయచేసి, శశిధర్ రెడ్డి గారూ, మీరు వినండి. Single member will be allowed for single supplementary. 9.30 గంటల తరువాత సింగిల్ సప్లిమెంటరీస్. 10 గంటల తరువాత క్వొశ్చన్ అవర్ will close. ఈ రోజు పోస్ట్‌పోన్ క్వొశ్చన్ వుంది.

( అంతరాయం )

శ్రీ పి. శశిధర్ రెడ్డి(మెదక్) ః మా పార్టీకి అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ ః నేను మొదటే చెప్పాను. 9.30 గంటల తరువాత సింగిల్ సప్లిమెంటరీస్. It is a well-established procedure.

( అంతరాయం )

శ్రీ చాడా వెంకట రెడ్డి ః అధ్యక్షా, ఇది మా క్వొశ్చన్. ఈ రోజున ఆర్‌టిసి., సమస్య చాలా పెద్ద సమస్యగా వుంది.

మిస్టర్ స్పీకర్ ః 9.30 గంటల తరువాత సింగిల్ సప్లిమెంటరీస్. It is one of the well established procedures. నేను స్టార్ట్ చేసింది కాదు కదా. I have made it very clear that the Question Hour will be closed exactly at 10.00 a.m. అని చెబుతూ అప్పీలు చేస్తూ వచ్చాను.

శ్రీ వై. రామకృష్ణుడు ః ఇప్పుడు రెండు సార్లు వాటిని పోస్ట్‌పోన్ చేశారు.

MR. SPEAKER : After 9.30 a.m. only Single Supplementaries. After taking into consideration of the mood of the House, I will postpone it to a later date and I will ensure that the same can be listed at the very earliest possible.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః ఇదే క్వొశ్చన్ మీద వెంకట రెడ్డి గారు అడిగితే రోశయ్య గారు అసెంబ్లీలో స్టేట్‌మెంట్ చేస్తానని అన్నారు. ఈ రోజు ఇది క్వొశ్చన్ రూపంలో వచ్చింది.

( అంతరాయం )

MR. SPEAKER: The Minister desires to make a statement on the same subject. After consulting with the Minister, I will work out and get back to you.

## స్వల్పవ్యవధి ప్రశ్నలు

Question No. 7521-I (60-A) is postponed at the request of the Member.

Now, Short Notice Question No. 7520-Z (60-B):

## విద్యుచ్ఛక్తి కనెక్షన్లకు దేవాలయాలు, మసీదులు, చర్చిలకు అదనపు డిపాజిట్లు

ప్రశ్న నెం.60-బి(7520-Z:)

Sri E. Dayakar Rao,Smt. Padala Aruna(Gajapathinagaram),Sri K. ubbarayudu,Smt. L. Lalitha Kumari (Palamanair)Smt. A. Uma Madhava Reddy(Bhongiri) - WILL THE MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS, ENERGY AND COAL BE PLEASED TO STATE:

a) Whether orders have been issued to collect additional deposits from temples, mosques and churches for power connections in the State.
b) Whether it is a fact that the power charges are being collected from those places of worship on part with the commercial connections; and
c) Whether there is any proposal with the Government to exempt small worship places which are financially not sound from those charges?

**MINISTER FOR ENERGY AND COAL:( SRI MOHAMMED ALI SHABBIR)**

a) No Sir. However, as per the terms and conditions of supply, the DISCOMs review the security deposit of the consumers generally once in a year and collect the shortfall of the security deposit, if any from all categories of the consumers.
b) No Sir. The places of worship are categorised under L.T. Category. VII (General Purpose) and charged @ Rs. 4.00 per unit for all the units consumed.
c) No Sir.

శ్రీమతి పి. అరుణ : సార్, ఇప్పుడు చిన్న మసీదులకు, దేవాలయాలకు కరెంట్ ఇవ్వమని చెప్పి గౌరవ మంత్రివర్యులు చెప్పడం జరిగింది. మసీదులకు ఇవ్వకపోతే ప్రార్థనా స్థలాలకు క్యాటగిరీ 7 క్రింద చేసుకోవడం జరిగింది. దానిని రెగ్యులరైజ్ చేయవలసిన అవసరమున్నది. గ్రామీణ ప్రాంతాలలో చిన్న, చిన్న కోవెలలు, మసీదులు, ప్రార్థనా స్థలాలు, మందిరాలు వుంటాయి. దానిని మీరు పరిగణనలోనికి తీసుకోవాలి. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలలోని స్లమ్ ఏరియాలలో వుండే వారు చిన్నవాళ్లు కాబట్టి వారికి కరెంటు కట్టుకొనే పరిస్థితి వుండదు. దేవాలయాలకు వచ్చి పూజ చేయించుకునే వారు అర్థ రూపాయి, రూపాయి వేస్తారు తప్పించి ఎక్కువ వేసే పరిస్థితి లేదు. కరెంటు కొనుక్కునే పరిస్థితిలో లేరు. కాబట్టి దానిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. అదే విధంగా ఈ రాష్ట్రంలో అసలు రెగ్యులరైజ్ కానివి ఎన్ని మసీదులు, ఎన్ని దేవాలయాలు వున్నాయి? వాటిని ఐడెంటిఫికేషన్ చేయమని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను. దానిలో క్యాటగిరీవైజ్ వున్నాయి. ఎందుకంటే తిరుపతిలో గాని, విజయవాడ వంటి మంచి దేవాలయాలలో మీరు కట్టవలసిన అవసరం లేదు. కాని చిన్న,చిన్న దేవాలయాలలో, మసీదుల్లో గాని, చర్చిలలో గాని పేదవారు వున్నారు. వాటిని రెగ్యులరైజ్ చేసి ఫ్రీ క్రింద తీసుకురావలసిన అవసరమున్నదని చెప్పి మీద్వారా

మంత్రివర్యులను అడుగుతున్నాను. ఎన్ని స్థలాలు వున్నాయి? ఏయే దేవాలయాలు వున్నాయనే విషయం చెప్పవలసిందిగా మీద్వారా మంత్రివర్యులను అడుగుతున్నాను.
ఉ . 10 . 10

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, క్యాటగరీ 7 లో మేము కనెక్షన్స్ ఇస్తున్నాము . క్యాటగరీ 7 లో ఎన్ని యూనిట్లు కాలినా రు . 4 లకే ఇస్తున్నాము . ఇతర క్యాటగరీలకు పోతే ఎక్కువ కరంటు కాలితే రు . 5 . 50 పెసలు, రు . 6 . 20 పైసలకు ఉంది . ఇది మాత్రమే స్లాబ్ సిస్టం రు . 4లు గా ఉంది . వారు చిన్న చిన్న దేవాలయాలు మసీదుల విషయంలో చెప్పడం జరిగింది . దానిని పరిశీలిస్తాము . చాలా రోజుల నుండి దీనిని అడుగుతున్నారు . మీరు చూస్తున్నారు, ఈ రోజు 180 మిలియన్ యూనిట్స్ 8800 ఎంవి ఈ రోజు డిమాండ్ ఉంది . మా ఉత్పత్తి తక్కువగా ఉండడం వలన, గ్యాస్ షార్టేజ్ వలన రు . 1250 కోట్లతో అదనంగా కరంటు కొంటున్నాము . కాబట్టి ఇది సాధ్యం కాదు . మనకు ప్రొడక్షన్, జనరేషన్ జరుగుతున్నపుడు ఈ విషయం తప్పకుండా ఆలోచిస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీమతి పి . అరుణ : అధ్యక్షా, మంత్రిగారు చెప్పారు క్యాటగరీ బి క్రింద ఇందిరమ్మ గ్రామాలకు ఉచిత విద్యుత్ ప్రజలకు ఇస్తామని వాగ్దానాలు చేశారు . అదే ఉచిత విద్యుత్ కనీసం దేవాలయాలకు, మసీదులకు, చర్చీలకు ఇవ్వాల్సి ఉంది . చాలా పేదలు గ్రామీణ, పట్టణ, స్లం ఏరియాలలో చిన్న చిన్న దేవాలయాలు వారు కట్టుకున్న పరిస్థితి ఉంది . వారు పేదవాళ్లు కాబట్టి మీరు కన్సిడర్ చేయాలని కోరుతున్నాను . విద్యుత్ మీద చాలా చేస్తున్నామని మీరు చెప్పుకుంటున్నారు . ఇందిరమ్మ గ్రామాలలో ఉచిత విద్యుత్ అంటున్నారు . కనీసం 108 దేవాలయాలు రాష్ట్రం మొత్తం మీద ఉందని చెబుతున్నారు . వాటికి ఉచితంగా ఇవ్వడం పెద్ద సమస్య కాదు . పేదవారు చిన్న చిన్న రామాలయాలలో పెండ్లిండ్లు చేసుకునే పరిస్థితి ఉంటుంది . అలాంటివాటికి ఉచితంగా ఇస్తే బాగుంటుందని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు ఇందిరమ్మ గ్రామాలకు ఉచిత కరంటు లేదు . ఇందిరమ్మ గ్రామాలలో రాజీవ్‌గాంధీ గ్రామ విద్యుత్ యోజన స్కీం క్రింద కేంద్రప్రభుత్వం 90 శాతం, రాష్ట్రప్రభుత్వం 10 శాతం తో వారు రు . 120 కడితే మీటరు, పోలు, సర్వీసు వైరు అని కనెక్షన్లు చేసి కేవలం రు . 120 లకే ఇస్తున్నారు . ఇందిరమ్మ గ్రామాలు, ఐడెంటిఫై చేసిన హ్యాబిటేషన్స్‌కు ఇస్తున్నాము . ఉచిత కరంటు లేదు . చిన్న గ్రామాలలో దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాల విషయంలో పరిశీలిస్తాము . ఇప్పుడు మాత్రం చాలా షార్టేజ్ ఉంది . కనీసం 2000 ఎంవి రావలసింది, గ్యాస్ షార్టేజ్ వలన జనరేషన్ తక్కువగా ఉంది . మనం బయట నుండి యూనిట్ రు .6..20 పైసలకు అట్లాగే రు . 1250 కోట్లు ఈ సంవత్సరం బడ్జెట్‌లో అదనంగా కరంటు కొనుగోలుకు కేటాయించడం జరిగింది . దీని విషయంలో పరిశీలిస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీమతి పి . అరుణ ః సార్, మేము ఇందిరమ్మ గ్రామాలలో ఉచితంగా ఇవ్వడంలేదని అంటున్నారు . ఇందిరమ్మ గ్రామాలలో రు . 125 కట్టినా ఉచితంగా ఇచ్చే పరిస్థితి లేదు . కట్టిన తరువాత నెలల తరబడి .....

మిస్టర్ స్పీకర్ ః ఇది మందిరాల ప్రశ్న . డీవియేట్ అవుతుంది .

శ్రీమతి పి . అరుణ ః సార్, సార్, మంత్రిగారు చెప్పిన దానికి నేను చెబుతున్నాను . వాస్తవాలు చెబుతున్నాను . అది కూడా వినకపోతే ఎట్లా సార్ ? మహిళా సభ్యులు మాట్లాడేప్పుడు కనీసం ఓపిక ఉండాలి సార్ .

మిస్టర్ స్పీకర్ ః మీరు అవకాశం రాగానే స్పీకర్ పైన పడే ప్రయత్నం చేస్తున్నారు అందరూ . ఆ క్వశ్చన్ దానికి సంబంధించింది కాదు అని చెప్పే ప్రయత్నం చేస్తున్నాను . అంతే . అడగండి .

శ్రీమతి పి . అరుణ ః సార్, ఇందిరమ్మ గ్రామాలలో రు . 125 కడితే ఇస్తామని అంటున్నారు . కనీసం పోల్ వేసుకోడానికి వాళ్లు రు . 125 కట్టుకుంటున్నా మీరు ఇచ్చే పరిస్థితిలో ఉండాలి . గ్యాస్ కొరత ఉందని మీరు ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో కరంటు ఇవ్వడం మానివేయలేదు కదా . వాటికి కూడా కొత్త మీటర్లు ఇప్పటివరకు బిగించలేదు . మాటలవరకే చేస్తున్నారు . ఆచరణలో ఎక్కడా లేదు . ఎలక్ట్రిసిటీ మంత్రిగారు కొంచెం పునరాలోచన చేసి మసీదు , గురుద్వారా, రామాలయం, చర్చ్‌లు వీటన్నింటికీ ఉచితంగా ఇవ్వాలని మీద్వారా మంత్రివర్యులను అడుగుతున్నాను . మంత్రిగారు టిడిపి ప్రభుత్వంలో 9 గంటలు ఇచ్చామని అంటున్నారు . ఇప్పుడు 9 గంటలు కాదు గదా 5 గంటలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది . వారికి క్యాటగరీ 7 క్రింద వారికి ఉచితంగా కరంటు ఇవ్వాలని కోరుతున్నాను .

جناب ممتاز احمد خان۔ جناب اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں کہ مساجد اور دیگر عبادت گاہوں کو فری کرنٹ سربراہ کیا جائے۔ جہاں پر مساجد کو آمدنی ہوتی ہے وہاں وقف بورڈ کو وقف فنڈ بھی دینا پڑتا ہے۔ ایسے مساجد جہاں پر کوئی آمدنی نہ ہو وہاں حکومت کو چاہیئے کہ فری کرنٹ سربراہ کیا جائے۔ مساجد اور دیگر عبادت گاہوں کو کمرشیل یونٹ کے طور پر برقی بل ادا کرنا پڑ رہا ہے۔ میں آپ کے ذریعہ پھر حکومت سے مطالبہ کرتا ہوں کہ مساجد کو فری لائٹ سربراہ کیا جائے یا انہیں سبسڈی دی جائے۔

శ్రీ పి . శశిధర రెడ్డి ః స్పీకర్ సర్, మీద్వారా మంత్రిగారిని కోరేది ఇందిరమ్మ గ్రామాలలో ప్రతి ఇంటికీ రు . 125 లతో ఏదైతే మీటర్లు పెట్టించే కార్యక్రమం ఉందో, దానికి జివో ఇష్యూ అయినా ఇంకా చాలా గ్రామాలకు ఇంప్లిమెంటేషన్ విషయంలో కొంత ఇబ్బంది అవుతున్నది .

మిస్టర్ స్పీకర్ ః మందిరాలు, మసీదులలకు సంబంధం ఉన్న ప్రశ్న అడగండి . డీవియేట్ కాకండి .

శ్రీ పి . శశిధర రెడ్డి : సార్, అనేక గ్రామాలలో , అనేక సంవత్సరాలుగా చిన్న చిన్న టెంపుల్స్ ధూపదీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాలకు, ఉచిత కరంటు ఇచ్చే ఆలోచన చేయాలని కోరుతున్నాను .

మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, నేను చెప్పడం జరిగింది . ఎలక్ట్రిసిటీ ప్రవేశపెట్టినప్పటి నుండి ఇప్పుడు మునుపెన్నడూ లేనివిధంగా 180 మిలియన్ యూనిట్స్ అంటే 8800 మెగావాట్స్ వరకు డిమాండ్ ఉంది . కానీ గౌరవసభ్యులు చెప్పారు . మీరు అందరికీ ఇస్తున్నారు అన్నారు . ఎవరికీ ఇవ్వలేదు . ఆర్‌సిపైజ్ ఇస్తున్నాము . 9 గంటలని కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడూ చెప్పలేదు . 7 గంటలు అన్నాము . గౌరవ ముఖ్యమంత్రిగారు గవర్నర్‌గారి ప్రసంగం ద్వారా కూడా చెప్పడం జరిగింది . దీనిపై ఏ ఎంక్వయిరీకయినా సిద్ధంగా ఉన్నాను . 2003 లో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నపుడు మా దగ్గర ఖరీఫ్, రబీకి మీరు ఇచ్చిన ఆర్డర్స్‌లో కూడా ఉంది . 7 గంటలు ఖరీఫ్‌కు, రబీకి అది కూడా రెండు స్పెల్స్‌లో ఇవ్వాలని చెపారు . ఇది కొత్తది కాదు . 7 గంటలు 2003 లో ఇచ్చారు . దానినే మేము కంటిన్యూ చేస్తున్నాము . చిన్న మసీదుల విషయంలో చెప్పారు . ఆ విషయం డిపార్ట్‌మెంట్ అధికారులతో పరిశీలించి చేస్తామని మనవిచేస్తున్నాను .

## జీరో అవర్

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్) : అధ్యక్షా, గతంలో చాలా సంవత్సరాలు కంటిన్యూయస్‌గా వర్షాలు లేకపోవడం వలన చిన్న చిన్న వాగులు, వంకలలో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని ఇసుక రవాణాను రెస్ట్రిక్ట్ చేయడం జరిగింది . కానీ గత రెండు మూడు సంవత్సరాలుగా మంచి వర్షాలు పడి స్థానికంగా పెద్ద పెద్ద నదులలో గానీ పెద్దఎత్తున ఇసుక ఎక్యుములేట్ కావడం జరిగింది . మాకు తెలిసి ఈ సంవత్సరమయితే రెండుసార్లు చెరువులు, కుంటలు తెగి చాలా చెరువులలో కుంటలలో ఇసుక మేటపెట్టింది . పంట పొలాల్లో కూడా ఇసుక మేటలు పెట్టడం జరిగింది . ఈ పరిస్థితులలో అక్కడ వున్న అధికారులు, ఇసుక రవాణా చెరువులు, కుంటలలో వేసిన ఇసుక మేటలు గానీ , పంటపొలాల్లో వేసిన ఇసుకమేటలు గానీ తొలగించ కునే క్రమంలో అక్రమంగా అనేకరకాల కేసులు పెడుతున్నారు .

ఉ. 10.20

అధ్యక్షా, తమరి ద్వారా ఒకటి కోరుతున్నాను. గతంలో భూగర్భ జలాలు లేని మాట వాస్తవము. గతంలో ఇసుక రవాణాను రెస్ట్రిక్ట్ చేసిన మాట వాస్తవమే. కాని ఇప్పుడు విపరీతమైన ఇసుక వుంది. ఇవాళ ఇందిరమ్మ గ్రామాల క్రింద హౌసింగ్ ప్రోగ్రాం నడుస్తుంది. ఇతరత్రా కార్యక్రమాలు కూడా నడుస్తున్నాయి కాబట్టి లోకల్ ఏరియాలలో, చెరువులలో, పంట పొలాలలో, లోకల్ వాగులలో ఎక్యుమ్యులేట్ అయి వుందో వాటిని స్థానిక అవసరాల కోసం ఇవ్వడం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా స్థానిక అవసరాల కోసం తెచ్చుకుంటున్న క్రమంలో ఐదు వేల రూపాయల నుండి పది వేల రూపాయల వరకు ట్రాక్టర్లకు ఫైన్ వేస్తున్నందున, అటువంటి ఫైన్ నిబంధనలను తొలగించాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఇది చిన్న ఇష్యూ కావచ్చు గాని గ్రామాలలో మొత్తం డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ అన్నీ ఆగిపోయే ప్రమాదం వుంది. ఇప్పటికే సిమెంటు రేట్లు పెరిగాయి. ఐరన్ రేట్లు పెరిగాయి, బ్రిక్స్ రేట్లు

పెరిగాయి. ఇసుకకు కూడా బ్లాక్‌లో విపరీతమైన రేట్లు పెరిగే ఆస్కారం వుంది. దీనిపై తగు చర్యలు చేపట్టాలని సంబంధిత మంత్రి గారికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : గౌరవ శాసనసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. దీనిపైన ఒక నిర్ణయం కూడా తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.ఏ. గఫూర్(కర్నూలు) : అధ్యక్షా, ఇది గౌరవ హోం మంత్రిగారికి సంబంధించినది. హోం మంత్రి గారు లేరు. రాష్ట్ర వ్యాప్తముగా సివిల్ పోలీసులు యాభై నాలుగు వేల మంది పైగా వున్నారు. అసెంబ్లీలోని శాసనసభ్యులందరికీ వేలాది మంది రిజర్వ్ కానిస్టేబుల్స్ గన్‌మెన్‌లుగా వున్నారు. బయట కూడా పనిచేస్తున్నారు. ఈ పోలీసు కానిస్టేబుల్స్ సేవలను మాత్రం ప్రభుత్వం చాలా ఉపయోగించుకుంటుంది. ఎక్కడ ఏ ప్రజా ఉద్యమం జరిగినా, వారి మనస్సాక్షికి వ్యతిరేకంగా కొట్టమని చెప్పి, కొట్టిస్తున్నారు, బాగానే వుంది. వారితో రాత్రింబవళ్లు డ్యూటీలు చేయిస్తున్నారు. కాని వారికి ఇచ్చే దానిలో మాత్రం కనీసం మానవత్వం లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. వారికి టి.ఏ., రోజుకు అరవై రూపాయిలు వుంటుంది. పిఆర్‌సి., తరువాత రోజుకు టి.ఏ., వంద రూపాయలు చేస్తామని అన్నారు. గన్‌మెన్ డ్యూటీలు చేసేవారు బయట పడిగాపులు కాస్తుంటారు. వారు హోటల్స్‌లో తినాలి. ఎనిమిది నెలలు అయింది గాని వారికి టి.ఏ., రూపంలో ఒక్క పైసా కూడా ఇంతవరకూ ఇవ్వలేదు. అట్లాగే సైకిల్ అలవెన్స్ ఇంతకు ముందు నూట ఇరవై అయిదు రూపాయలుగా వుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు పెట్రోల్ అలవెన్స్‌ను రెండు వందల రూపాయలుగా ఇస్తామని అనౌన్స్ చేశారు. తొమ్మిది మాసాలు అయినప్పటికీ ఒక్క పైసా కూడా సైకిల్ అలవెన్స్ వారికి ఇవ్వలేదు. సంవత్సరానికి రెండు జతల యూనిఫార్మ్స్ ఇవ్వవలసి వుండగా, ఒక్క జత మాత్రం ఇచ్చి సర్దుకోమని చెబుతున్నారు. రిజర్వ్ కానిస్టేబుల్స్ క్యాటగిరీలో ప్రమోషన్స్‌కి చాలా అన్యాయం జరుగుతుంది. చాలా ఆవేదన, అసంతృప్తి వుంది. నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, మినిష్టరు గారు లేరు కాబట్టి ప్రభుత్వం తరపున కనీసం ఈ సంవత్సరం టి.ఏ., ఇవ్వాలి. గన్‌మెన్‌లు ఆకలితో వుంటే వారు ఎం.ఎల్.ఏ.,లను ఏమి కాపాడతారు అధ్యక్షా? వారికి బకాయిలతో సహా టి.ఏ.,ను వెంటనే ఇవ్వాలని నేను కోరుతున్నాను.

శ్రీ డి.యస్. రెడ్యా నాయక్ : గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువస్తాను.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) : అధ్యక్షా, ఇది ఏపియస్‌ఆర్‌టిసి.,కి సంబంధించిన అంశం. ఏపియస్‌ఆర్‌టిసి., ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వారి సమస్యల పైన ఈ రోజు ఇందిరా పార్కు వద్ద ధర్నా చేస్తున్నటువంటి పరిస్థితి వుంది. ఏపియస్‌ఆర్‌టిసి., సంస్థ పట్ల ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి విధానాల వల్ల ఈ సంస్థ యొక్క భవిష్యత్తు, కార్మికుల భవిష్యత్తు కూడా అగమ్యగోచరముగా మారిన పరిస్థితి వుంది. మరి ఈ రోజున ఆర్థిక సంస్కరణల పేరుతో ఈ సంస్థను కుదించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సంస్థ పాలనా వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం ఎక్కువ అయినటువంటి సందర్భంలో ఆర్‌టిసి., నష్టాల పేరుతో డిపోలు మూసి వేసినటువంటి పరిస్థితి వుంది. 2005 సమ్మె సందర్భముగా ప్రభుత్వం ఆ రోజున ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైనటువంటి పరిస్థితి వుంది. ఈ రోజున ఆర్‌టిసి.,లో చూసినప్పుడు కార్మికులు కట్టుబానిసలుగా పనిచేస్తున్నటువంటి పరిస్థితి కనబడుతుంది. అదే విధంగా ఈ కార్మిక చట్టాలు కూడా ఘోరంగా ఉల్లంఘించబడుతున్నాయి.

ఆర్‌టిసి.,కి చెల్లించవలసినటువంటి రాయితీలు అన్నిటినీ కూడా బడ్జెట్‌లో కేటాయించలేదు. ఈ రోజున కొత్త బస్సుల కొనుగోలుకు సంబంధించి కూడా ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఐఏయం., బెంగుళూరు రిపోర్టును యూనియన్స్‌తో చర్చించకుండానే అమలుచేస్తున్నటువంటి పరిస్థితి వుంది. దీనికి సంబంధించి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 21,22 తారీఖులలో రాష్ట్ర వ్యాప్తముగా అన్ని డిపోల వద్ద కూడా ఏపియస్ఆర్‌టిసి., యూనియన్స్ ఆధ్వర్యములో వందలాది మంది కార్మికులు సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇంతకు ముందు ఇచ్చినటువంటి హామీలు ఏవైతే వున్నాయో, వాటిని కూడా ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేయాలని ఈ రోజున ఇందిరా పార్కు వద్ద ధర్నా జరుగుతున్నది. ఈ ధర్నాలో వందలాది మంది ఆర్‌టిసి., కార్మికులు పాల్గొంటున్నారు. ఈ డిమాండ్స్ ప్రధానంగా ఈ రోజున జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో ప్రభుత్వం బస్సుల కొనుగోలుపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని, అద్దె బస్సులను రద్దు చేయాలని, క్యాజువల్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ కూడా రెగ్యులరైజ్ చేయాలని, కాంట్రాక్టు పద్ధతిలో కార్మికుల నియామకాలను ఆపాలని, పని భారాలను తగ్గించాలని, డిపోల మూసివేతలను మానుకోవాలని, సిబ్బంది కుదింపును కూడా మానుకోవాలని, ఆర్‌టిసి., పరిపాలనా వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం మానుకోవాలనేటటువంటి అనేకమైన డిమాండ్స్ పైన ఇందిరా పార్కు వద్ద ఏపియస్ఆర్‌టిసి., ఆధ్వర్యములో ధర్నా చేస్తున్నారు. మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఏపియస్ఆర్‌టిసి., ఆధ్వర్యంలో వున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చెప్పి, ఇంతకు ముందు వున్న హామీలను ఇంప్లిమెంట్ చేయాలని చెప్పి కోరుతున్నాను.

శ్రీ డి.యస్. రెడ్యా నాయక్ : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువస్తాను.

جناب سیّد احمد پاشاہ قادری۔ محترم اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت کے سامنے یہ بات لانا چاہتا ہوں کہ بروز اتوار پہاڑی شریف میں تقریباً 300 مسلمانوں کے مکانات کو یہ کہہ کر منہدم کردیا گیا کہ یہ حکومت کی زمین ہے۔ وہ لوگ یہاں پر دس‘ بارہ سالوں سے اُن مکانات میں رہ رہے تھے۔ وہ لوگ لائٹ کا کنکشن بھی حاصل کئے تھے اور مکانات کا ٹیکس بھی ادا کررہے تھے۔ اُن لوگوں کے پاس سرکاری دستاویزات بھی موجود تھے۔ جو عہدیدار لائٹ کے کنکشن دیئے اور مکانات تعمیر کرنے کی اجازت دیئے تھے اُن عہدیداروں کے خلاف کاروائی کریں۔ یہ تمام مکانات جو توڑے گئے ہیں وہ سب کے سب مسلمانوں کے تھے۔ وہاں پر ایک مسجد بھی تھی اس کو بھی یہ کہتے ہوئے شہید کردیا گیا کہ یہ وقف بورڈ میں رجسٹرڈ نہیں ہے۔ یہ فرقہ پرست عہدیدار ایک نئی اصطلاح Registered and un Registered نکالے ہیں اور اس مسجد کو Un-registered کہہ کر شہید کردیا گیا۔ سٹی کالج کے پاس ایک شراب کی دوکان ہے جس کے قریب ایک مندر ہے۔ ہم مطالبہ کئے تھے کہ اس شراب کی دوکان کو بند کردیا جائے۔ میں حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ کیا اس مندر کو Un-registered ہے کہہ کر توڑدینگے؟ جو عہدیدار 300 مکانات کو بنانے کی اجازت دیئے ہیں ان عہدیداروں کے خلاف کاروائی کریں۔ عہدیدار یہ کہتے ہیں کہ سروے کے مطابق یہ زمین گورنمنٹ کی ہے وقف بورڈ کی نہیں ہے اور سروے کا بہانہ بناکر 300 مکانات کو توڑدیا گیا۔ ان لوگوں کیلئے کوئی متبادل انتظام بھی نہیں کیا گیا۔ یہ غریب مسلمان ہیں۔ مکانات کو توڑتے وقت بچے اور عورتیں بھی زخمی ہوئے ہیں۔ 5 بجے اس علاقہ کی ناکہ بندی کرکے ان مکانات کو توڑا گیا۔ میں ریوینیو منسٹر مسٹر دھرمنا پرساد صاحب سے یہ درخواست کرتا ہوں کہ وہ کلکٹر حیدرآباد و رنگا ریڈی کو ہدایات جاری کریں کہ جہاں پر بھی مساجد ہیں چاہے وہ وقف میں رجسٹر ہو یا نہ ہو وقف بورڈ کی ہی کہلاتی ہیں۔ مساجد کی حفاظت کی جائے اور جو 300 مکانات توڑدیئے گئے اُن کے مکینوں کے لئے کوئی متبادل انتظام کیا جائے۔

جناب محمد فرید الدین۔ معزز رکن نے جس مسئلہ کو اُٹھایا ہے یہ مسئلہ دو تین محکموں سے تعلق رکھتا ہے۔ ہم سب منسٹر مل کر اس کا حل جلد سے جلد نکالیں گے۔

ఉ 10.30

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు):- అధ్యక్షా, విశాఖ జిల్లా గిరిజన ప్రాంతాలలో నిత్యావసర సరుకులు డిపోల ద్వారా సరఫరా జరుగుతోంది. అయితే అ ప్రాంతాలలో ఎక్కువ గ్రామాలు మారుమూల ప్రాంతాలలో ఉండడడం వల్ల కొత్తగా డిపోలు ఏర్పాటు చేయాలని జిసిసి ఉన్నతాధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. కానీ ప్రభుత్వం కొత్తగా డిపోలు ఏర్పాటు చేయలేదు. దీనివల్ల మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలు నిత్యావసర వస్తువులుఅందుబాటులో లేక తీవ్రంగా గురవుతున్నారు. ఈ డిపోలు పెంచవలసిన అవసరం ఉంది. సేల్స్‌మెన్ పోస్టులను కూడా భర్తీ చేయాలని, తక్షణమే డిపోలను ఏర్పాటు చేయాలని గౌరవ పౌరసరఫరాల శాఖా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజారావు గారి చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళతాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– ఈ రోజు హైదరాబాద్ – విజయవాడ నేషనల్ హైవేలో వేలాదిమంది చేనేత కార్మికులు ఆందోళన చేస్తున్నారు. చేనేత కార్మికుల సమస్యపైన గతంలో వేసిన మంత్రి వర్గ సబ్ కమిటీ నివేదికలు కానీ అంతకు ముందు ఉన్నటువంటి ఎక్స్‌పర్ట్స్ నివేదికలు కానీ పేపర్ల మీద ఉన్నాయి. ఈ సందర్భంగా కోరేది ఒక్కటే. నిధుల కొరత పేరుతో చేనేత కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వ్యవసాయ రంగం తరువాత అత్యధిక జనం ఆధారపడి జీవనం కొనసాగించేది చేనేత రంగమే. మన రాష్ట్రంలో చేనేత రంగం పట్ల ఈ ప్రభుత్వం, ఏ ప్రభుత్వం ఉన్నా కూడా ఆ ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిర్లక్ష్య ధోరణి వల్ల కానీ ఇప్పుడు వస్తున్న ఆర్థిక రంగంలో కానీ జీవన విధానలలో వస్తున్న మార్పుల వల్ల కానీ, అనేక రకాల టెక్నాలజీలతో వస్తున్న మిల్లులు కానీ ఈ చేనేత కార్మికులు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. గతంలో రోశయ్య గారి నేతృత్వంలో చేనేత రంగాన్ని ఆదుకోవడానికి మంత్రి వర్గ సబ్ కమిటీ వేశారు. అ కమిటీ రిపోర్టును ఇంప్లిమెంట్ చేయవలసిందిగా, చేనేత కార్మికులను ఆదుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చి పరిశీలన చేయమని కోరతాను.

శ్రీ కె. సత్యనారాయణ:– అధ్యక్షా, మా తాడేపల్లిగూడెం నియోజక వర్గంలో పెంటపాడు మండలం ఉంది. అక్కడ పరిమెల్ల గ్రామం దగ్గర బోడపాడు డ్రైన్ అని ఇరిగేషన్‌కు సంబంధించిన డ్రైన్ ఉంది. దానికి పరిమెల్ల దగ్గర యు.టి గట్టు ఉంది. 120 సంవత్సరాల క్రితం బ్రిటిషర్స్ టైమ్‌లో కట్టిన స్టోన్ స్ట్రక్చర్ యు.టి. దాని మీద నుంచి మిడ్ లెవల్ కెనాల్ పై నుంచీ వెళుతూ ఉంటుంది. దాని దగ్గర సుమారు 10 వేల ఎకరాల ఆయకట్‌లో ఉన్న మురుగు అంతా ఆ డ్రైన్ లో నుంచే వెళ్లాలి. ప్రతి ఖరీఫ్ సీజన్ లో కూడా ఆ డ్రైన్ ఓల్డ్ స్ట్రక్చర్ మూలంగా ఆ స్టోన్ స్ట్రక్చర్ లెంగ్త్ తక్కువ, కాలమ్స్ చాలా వెడల్పుగా ఉంటాయి. దానివల్ల అధిక వర్షాలు ఎప్పుడు కురిసినా కూడా ఆ 10 వేల ఎకరాలు మునిగిపోతుంది. 2005 లో కూడా దానికి సంబంధించి రు.5.00 కోట్లు ఇన్స్యూరెన్స్ కూడా ఇవ్వడం జరిగింది. దాని మీద మంత్రిగారి సమక్షంలో ఒక రెవ్యూ మీటింగ్ కూడా జరిపారు. దానిని మంత్రి గారు పరిశీలించమని చెప్పారు.. సి.ఇ.సి లో డిజైన్ కూడా అప్రూవ్ చేశారు. దానిని కెనాల్ క్లోజర్ టైమ్‌లో కట్టలేకపోతే మళ్లీ ఇంకో సంవత్సరం రైతులు అందరూ కూడా పంట కోల్పోయే పరిస్థితి వస్తుంది. దానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి ఇమీడియట్‌గా కెనాల్ క్లోజర్ మే నెలలో పని పూర్తి చేయాలని, దానికి న్యాయం జరిపించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామ రాజు:– వారు చెప్పిన విషయం related to Major and Medium Irrigation. వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధించిన మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చి తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ జి. శ్రీనివాస రావు (చోడవరం):– అధ్యక్షా, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు విశాఖపట్నం కార్పొరేషన్‌ను గ్రేటర్ విశాఖగా రూపకల్పన చేయడం, అనేక సంక్షేమ కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి. కానీ దురదృష్టం ఏమంటే దేశానికే తలమానికమైనటువంటి విశాఖపట్నం ఓడరేవు నా నియోజక వర్గంలో శాపగ్రస్తంగా

తయారయింది. అక్కడ ఐరన్ ఓర్ కన్వేయర్ బెల్ట్స్ ద్వారా పంపిస్తున్నారు. దాని నుంచీ వచ్చే కాలుష్యం వల్ల ప్రజలు చాలా తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, ఆడపిల్లలు ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ వ్యాధులు, కళ్ల వ్యాధుల వల్ల వాళ్లు చాలా తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. వైద్యం కూడా చేయించుకో లేని పరిస్థితులలో ఉన్నారు. ఎందుకంటే ఒకపూట తింటే ఒకపూట పస్తు ఉండే పరిస్థితులలో ప్రజలు అక్కడ జీవనం సాగిస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పోర్ట్ అధికారులతో, కేంద్ర ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక మైన సమావేశం పెట్టి ఆ కాలుష్య బాధల నుంచీ నా నియోజక వర్గంలోని ప్రజలను కాపాడవలసిందిగా దానికి సంబంధించిన మంత్రి గారిని కోరుతున్నాను. ఆడపిల్లలు కూడా చాలామంది పెళ్లి కాని పరిస్థితిలో ఉన్నారు. ఎందుకంటే వారికి సరైన ఆరోగ్యం ఉంటే సరైన ఉపాధి ఉంటేనే వారికి పెళ్లిళ్లు కానీ, ఉద్యోగావకాశాలు కానీ వస్తాయి. ముఖ్యమంత్రి గారు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. ఫ్యాషన్ టెక్నాలజీ పెట్టారు. ట్రైనింగ్ ఇప్పిస్తు న్నారు. ఉపాధి కల్పిస్తున్నారు. పావలా వడ్డీకి రుణాలు ఇప్పిస్తున్నారు. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడానికి కావలసిన చర్యలు చేపడుతున్నా సరే వారికి వైద్యం చేయించుకునే దానికి డబ్బు ఖర్చు అవుతున్న సందర్భంలో వారిని కాలుష్య కోరల నుంచీ కాపాడాలని మంత్రి గారిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను హృదయపూర్వకంగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు:- గౌరవ సభ్యులు చెప్పింది కాలుష్యం కూడా ఉంది. The matter is related to 2, 3 Departments.

MR. SPEAKER : You have reacted very urgently on environmental issue. Continue to do so.

శ్రీ ఎస్. విజయరామరాజు:- మేము అందరమూ కోనేరు రంగారావు గారు అందరము కలసి కూర్చుని పరిశీలించి తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి):- అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో సోషల్ వెల్ఫేర్, బి.సి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ కు సంబంధించిన హాస్టల్స్ 60 అద్దె భవనాలలో నడుస్తున్నాయి. ఉన్న హాస్టల్స్‌లో కూడా టాయిలెట్స్ లేక మంచినీటి వసతి లేక అదనపు గదులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. 2005-2006 సంవత్స రంలో మా శాసనసభ్యుల అభ్యర్థన మేరకు జిల్లాకలక్టర్ గారు ప్రభుత్వ అనుమతి తీసుకుని మా జిల్లాలో సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి 31 హాస్టల్స్, బి.సి వెల్ఫేర్‌కు సంబంధించి 20 హాస్టల్స్, ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించి 5 హాస్టల్ బిల్డింగ్స్ చేపట్టారు. ఒక్కో హాస్టల్ బిల్డింగ్ రు.19.40 లక్షలతో 60 హాస్టల్ బిల్డింగ్స్ కు రు.11.64 కోట్లతో చేపట్టడం జరిగింది. హాస్టల్ భవనాలు పూర్తి అయ్యే దశలో ఉన్నాయి. హాస్టల్స్‌కు ఇచ్చిన డబ్బులో భోజ నశాల కానీ, వంటశాల కానీ కట్టడానికి ఏర్పాటు చేయలేదు. నిర్మాణం పూర్తి అయ్యే దశలో ఉన్నాయి. మా జిల్లాలో ప్రభుత్వం తరఫున అక్షరాస్యత పెంచడానికి ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా కానీ పేద విద్యార్థులు ఉండే హాస్టల్స్‌కు డైనింగ్ హాల్, కిచెన్ నిర్మాణం కూడా ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టినట్లయితే వచ్చే విద్యా సంవ త్సరం నుంచీ ఆ హాస్టల్‌లో ఉండే విద్యార్థులు అన్ని సౌకర్యాలు పొందే అవకాశం ఉంది. ప్రభుత్వానికి అద్దె కూడా తగ్గే అవకాశం ఉంది. 60 వసతి గృహాలలో డైనింగ్ హాల్, కిచెన్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ పరంగా వెంటనే నిధులు మంజూరు చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలి స్తాము.

ఉ. 10.40

శ్రీ వి. నరేందర్‌రెడ్డి (మహబూబాబాద్): అధ్యక్షా, వరంగల్ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ శాఖలో మేజర్‌గా జరుగుతున్నటువంటి అవకతవకల గురించి నిన్న ఈనాడు పత్రికలో ప్రచురితమైయ్యింది. వరంగల్ జిల్లాలో వేరియస్ జి.ఒల ద్వారా మైనర్ ఇరిగేషన్‌లో శాంక్షన్స్ తీసుకొచ్చారు. వర్క్స్ ఏమవుతున్నాయో అర్థం కావడం లేదు. తెలంగాణ ప్రాంతంలో చెరువుల రిపేర్స్ చాలా అవసరం. చెరువుల యొక్క ఆవశ్యకత అవసరం. అది వాస్తవం. డబ్బును మాయం చెయ్యడం, అవినీతిగా పనిచేయించుకునే పద్ధతి వరంగల్ జిల్లాలో పెరిగిపోయింది. దీంట్లో ప్రజాప్రతినిధుల పాత్ర కొంత ఉంది, దాదాపు మూడు కోట్ల రూపాయలు అధికారులు వసూలు చేశారని ఇచ్చారు. అక్కడ చెరువులు లేవు. మైదానాలు ఉన్నాయి. ఎస్.పి స్టేజ్ 2 క్రింద రిజర్వాయర్స్ కడుతుంటే ఆ రిజర్వాయర్స్ మునిగి పోయాయి. అక్కడ చెరువులు లేవు. చెరువులకు జాగా లేదు. కొంత ప్లేగ్రౌండ్ ఉంది. అవన్నీ చెరువుల రూపంలో చూపించి శాంక్షన్స్ తీసుకున్నారు. వరంగల్ జిల్లాలో ఒకటి, రెండు నియోజకవర్గాలే ఉన్నాయా? మొత్తం వరంగల్ జిల్లాలో చాలా నియోజకవర్గాలున్నాయి. తెలంగాణాలో అన్ని జిల్లాలలో చెరువులు అవసరం ఉన్నాయి. ఒకరిద్దరికి శాంక్షన్స్ ఇచ్చారు. కె.వి.పి రామచంద్రరావు గారి దగ్గర నుండి మొదలుపెడితే క్రింది దాకా ఏదో రాయించుకొని శాంక్షన్స్ తెచ్చుకున్నారు. అన్ని నామినేషన్స్ మీదనే సార్. అవినీతికి అవకాశం దొరుకుతుంది. జి.ఒలు పేర్ల మీద ఇస్తున్నారు. ఆ పేర్ల మీద జి.ఒలు తీసుకొచ్చుకున్నారు. పది లక్షల రూపాయలు వర్క్స్ ఉంటే పది వేల రూపాయల వర్క్స్ కూడా అవ్వలేదు. మొత్తం అక్కడ జి.ఒ 28 క్రింద వరంగల్‌లో మూడు కోట్ల రూపాయల బియ్యం ఇచ్చారు సార్. ఆ బియ్యం కూడా వరంగల్ జిల్లాలో తినేసారు. అక్కడ అధికారులు నాలుగేళ్ల నుండి పాతుకుపోయారు సార్. ఒకరిద్దరు ఇ.ఇలు ఇదే కార్యక్రమంలో ఉన్నారు సార్. కోట్ల రూపాయలు సంపాదించుకుంటూ అక్కడ ప్రజాప్రతినిధులను సాటిస్‌ఫై చేయించుకుంటున్నారు. దీని మీద విజిలెన్స్ ఎంక్వయిరీ వేయించండి. ఈ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి డబ్బు ఇచ్చింది. ఆ డబ్బు దుర్వినియోగం అవుతుంది. దగాకోరుల, దోపిడీదారుల జేబుల్లోకి ఆ డబ్బు వెళ్తుంది. ఆ అధికారుల మీద యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది. మైనర్ ఇరిగేషన్ మినిస్టర్ గారున్నారు. వారిని జవాబు చెప్పమనండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గౌరవసభ్యులు నరేందర్‌రెడ్డి గారు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. మైనర్ ఇరిగేషన్ మంత్రి గారి దృష్టికి తీసుకొస్తాను.

శ్రీ వి. నరేందర్‌రెడ్డి: సార్ మైనర్ ఇరిగేషన్ మినిస్టర్ గారున్నారు.

మిస్టర్ స్పీకర్: మీరు లేవనెత్తిన అంశం గురించి Minister has made a note and కన్సర్న్డ్ మినిస్టర్ గారికి తెలుపుతారు.

శ్రీ పి. అరుణ: అధ్యక్షా, మా గజపతినగరం నియోజకవర్గంలోని ఆగోలు గ్రామంలో 140 ఇళ్లు మొన్న అగ్నికి ఆహుతి అయిపోయాయి. అదే విధంగా మధుపాడ విలేజ్‌లో 30 ఇళ్లు కాలిపోయాయి. అన్ని కలిపి సుమారు నా నియోజకవర్గంలో 200 ఇళ్ల వరకూ కాలిపోయాయి. వాటన్నిటికి కూడా ఐ.ఎ.వై ఇళ్లు శాంక్షన్ చెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. మా గ్రామాలలో తాటాకుల ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి. వారు ఇందిరమ్మ ఇళ్ల గురించి చెప్పారు. అర్హులైన వారికి ఇవ్వకుండా వేరే వాళ్లు తీసుకునే పరిస్థితి ఉంటుంది.

అర్హులైన వాళ్లకి ఇవ్వని పరిస్థితి ఉంది కాబట్టి వారికి ఐ.ఎ.పై ఇళ్లు శాంక్షన్ చెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవసభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకొస్తాను.

MR. SPEAKER : I have an announcement to make.

## ప్రకటన

"I am to announce to the House that as part of the knowledge partnership with the United Nations, a workshop on "Gender Budgeting" will be held at 3.30 p.m. today the 7th March, 2007 in the Committee Hall No.1 of the Assembly Buildings, Hyderabad. At 4.25 p.m., the Emergency Management Research Institute will make a presentation about their emergency management activities."

ఈ రెండు ఇష్యూస్ వర్క్‌షాప్‌లో ఉంటాయి. యునైటెడ్ నేషన్స్‌తో జెండర్ బడ్జెటింగ్ పైన వారితో ఒక వర్క్‌షాప్ కండెక్ట్ చేస్తున్నాము. అలాగే ఇ.యం.ఆర్.ఐ యాంబులెన్స్ సర్వీసెస్ పైన వారు అందిస్తున్న సర్వీసెస్ పైన గౌరవ శాసనసభ్యులను అవగాహనపరచడానికి ఒక వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నారు. దయచేసి, all of you kindly make it convenient to attend it from 3.30 p.m. this afternoon.

## 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) - పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **XV (15)** – క్రీడలు, యువజన సేవలు

అభ్యర్థన నెం. **XII (12)** – పాఠశాల విద్య

అభ్యర్థన నెం. **XVI (16)** – వైద్య, ఆరోగ్యం

అభ్యర్థన నెం. **XIII (13)** – ఉన్నత విద్య

అభ్యర్థన నెం. **XIV (14)** –సాంకేతిక విద్య

({ç³†-´ë-¨…^èþ-º-yìþ-¯èþ-Ñ)

SRI DHARMANA PRASADA RAO: Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.130,31,80,000/- under Demand No. XV (15) – Sports and Youth Services."

SMT. N. RAJYALAKSHMI : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.6364,35,88,000/- under Demand No.
XII (12) – School Education."

SRI K. ROSAIAH : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2726,10,75,000/- under Demand No.
XVI (16) – Medical and Health.

SRI PINNAMANENI VENKATESWARA RAO : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1450,87,64,000/- under Demand No.XIII (13) – Higher Education.

"That the Government be granted a sum not exceeding Rs. 232,21,32,000/- under Demand No.XIV (14) – Technical Education."

MR. SPEAKER: Demands moved. Cut Motion Nos.122 to 210 are deemed to have been moved.

MR. SPEAKER: We will continue with the discussion on Demands.

ఇప్పుడు మనం డిమాండ్స్‌లోకి వెళ్లి కంప్లీట్ చేసి, రిప్లై తీసుకుందాము.

(INTERRUPTIONS)

We will take it up tomorrow. We will complete the reply today. ఈరోజు డిమాండ్స్ ఏవైతే డిస్కషన్‌లో ఉన్నాయో వాటిని ఈరోజు పూర్తి చేసుకుంటే, రేపటి నుండి నెక్ట్స్ డిమాండ్స్‌కి వెళ్లవచ్చు. We will continue the discussion on Demands. Please resume your seat. We will take it up.

(INTERRUPTIONS)

అదే చెప్పాను. ఈరోజు కంప్లీట్ చేసి మిగతావి we will take it up tomorrow.

(INTERRUPTIONS)

ఈ డిమాండ్స్‌కి రిప్లై పూర్తికానివ్వండి. Then we will take it up. అవునండీ! పూర్తయ్యాకా టేకప్ చేద్దాము. నేను చాలా సమయం తరువాత రెండు నిమిషాలు వెనక్కి వెళ్లి కూర్చున్నాను. దయచేసి నన్ను కూర్చొనివ్వండి.

# 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై చర్చ

(కొనసాగింపు)

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ప్రధానమైనటువంటి విభాగాలకు సంబంధించినటువంటి ఈ డిమాండ్స్ పైన పాల్గొనడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను శాసనసభ్యునిగా ఈ యొక్క సభలో అడుగుపెట్టినప్పటి నుండి వరుసగా ప్రతి సమావేశంలో అడుగుతున్నటువంటి ప్రధానమైనటువంటి సమస్య బి.సి స్కాలర్‌షిప్స్ సమస్య. ప్రతిసారి కూడా నేను ఈ బి.సి స్కాలర్‌షిప్స్ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని చెబుతున్నాను. అదే విధంగా బి.సి స్కాలర్‌షిప్స్‌తోబాటు, ఎస్.సి స్కాలర్‌షిప్స్‌లో కూడా ఈ సంవత్సరం ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురికావడం జరిగింది. మేము సాంఘిక సంక్షేమ శాఖ మినిస్టర్ గారి ఇంటికి వెళ్లి అయ్యా! ఇంతవరకూ కేంద్రప్రభుత్వం నుండి ఎస్.సి స్కాలర్‌షిప్స్‌కి సంబంధించిన నిధులు రాలేదని అడిగాము. కేంద్రప్రభుత్వానికి సంబంధించిన పొరపాటు జరిగింది. నిధులు రావడంలో ఆలస్యం జరిగింది. మేము రాష్ట్రప్రభుత్వం నుండి కొంత సహాయం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం కూడా గత సంవత్సరం లాగానే ఇంతవరకూ ఈ స్కాలర్‌షిప్స్ విద్యార్థులకు చేరలేదు.

ఉ..10.50

నిన్నటి నుండి ఇంటర్మీడియేట్ ఎగ్జామ్స్ కూడా ప్రారంభమయ్యాయి. గతంలో ముఖ్యమంత్రిగా వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, దరఖాస్తు చేసుకున్న ప్రతి బి.సి. విద్యార్థికి స్కాలర్‌షిప్పు ఇస్తామని చెప్పారు. అంతేకాకుండా, అంతకు ముందు ప్రధాన ప్రతిపక్షనాయకుడుగా ఉన్నప్పుడు కూడా అనేకసార్లు బి.సి. విద్యార్థుల గురించి ఆ రోజుల్లో మాట్లాడారు. కాని అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే బి.సి. స్కాలర్‌షిప్పులకు సంబంధించి కేటాయింపుల్ని రూ.78 కోట్ల నుండి 62 కోట్లకు తగ్గించారు. గత ఎనిమిది నెలలుగా స్కాలర్‌షిప్పుల కోసం నిరీక్షించి, ఓపిక నశించిన విద్యార్థులు ఆందోళనలు చేస్తుంటే, వారి మీద లాఠీ ఛార్జీలు ఉపయోగిస్తున్నారు. కేసులు బనాయిస్తున్నారు. హరాస్ చేస్తున్నారు తప్ప, అర్హులైన, దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి స్కాలర్‌షిప్పు మంజూరు చేస్తామని గతంలో ఇచ్చిన హామిని మాత్రం ఈ ప్రభుత్వం నిలబెట్టకోలేకపోతున్న విషయాన్ని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

అదే విధంగా, ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి స్థాయిలో స్కాలర్‌షిప్పులు గాని, ట్యూషన్ ఫీజులు గాని చెల్లించడం సాధ్యం కాదని ముఖ్యమంత్రిగారు ఇటీవల తెగేసి చెప్పిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నేను వారిని కోరేదీ ఒకటే--2005-06 బడ్జెట్‌లో మెట్రిక్ అనంతరం ఉపకార వేతనాల పద్దు కింద నిధుల్ని పూర్తిగా ఖర్చు చేయలేదని కాగ్ ఇచ్చిన నివేదిక గురించి కూడా మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. 1998 నుండి 2003 సంవత్సరం వరకు బి.సి. స్కాలర్‌షిప్పుల కోసం దరఖాస్తు

చేసుకున్న విద్యార్థుల్లో 80 నుండి 90 శాతం వరకు మంజూరు అయ్యే పరిస్థితి ఉండేది. కాని 2003-04 సంవత్సరం వచ్చేటప్పటికి అది 54 శాతానికి తగ్గగా, 2004-05లో మరీ దారుణంగా 34 శాతానికి పడిపోయింది. గత రెండేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బి.సి. స్కాలర్‌షిప్పుల పద్దుల్లో కోతలు విధించడమయింది. అయితే ఈ ఏడాది వాటిని పెంచినట్లుగా చెప్పుకోవడం సరైంది కాదు. నేను కోరేది ఒకటే, చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, బి.సి. విద్యార్థుల్లో అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థికి తప్పనిసరిగా స్కాలర్‌షిప్పులు మంజూరు చేయవలసిన అవసరం ఉంది. మెస్ ఛార్జీలు 25 శాతం పెంచారని చెపుతున్నారు. కాని ఈనాడు కిరోసిన్, మంచి నూనె, పప్పు దినుసులు, కూరగాయలు వంటి నిత్యావసర వస్తువుల ధరలు 100 నుండి 200 శాతానికి పెరిగాయి. మీరేమో కేవలం 25 శాతం మాత్రమే మెస్ ఛార్జీలు పెంచారు. అటువంటప్పుడు విద్యార్థులు తమ హాస్టళ్లను ఏ విధంగా మేయిన్‌టేయిన్ చేయగల్గుతారనే విషయాన్ని ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఈ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభానికి ముందు పది రోజుల పాటు, నేను పాదయాత్రలు చేసి ఇక్కడకు వచ్చాను. ఆ సందర్భంగా ప్రజలు నా వద్దకు వచ్చి, రేషన్‌కార్డులపై కిరోసిన్ ఇవ్వడం లేదని, వంట గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని చెప్పడమయింది. అదే సందర్భంగా నా నియోజకవర్గంలోని నింబోలి అడ్డలో వుమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎస్సీ బాలికల అనాథ ఆశ్రమానికి వెళ్లి, ఆ రాత్రికి ఆ పసిపిల్లలతోనే గడిపి, అక్కడే పడుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆ పసిపిల్లలు రెండు టేబుళ్లు తెచ్చి నాకు వేశారు. నేను టేబుల్ మీద పడుకోను, కిందే పడుకుంటాను అని అంటే, సార్, మీరు ఎమ్.ఎల్.ఏ., మా సార్, మీరు కింద పడుకుంటే, ఎలుకలు మిమ్మల్ని కరుస్తాయి అని చెప్పినప్పటికీ, నేను కిందే పడుకున్నాను. అయితే నేను పడుకున్న తర్వాత, నన్ను ఎలుకలు కరవకుండా నాకు రక్షణగా ఆ పసిపిల్లలు పడుకున్నారంటే, హాస్టళ్ల పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

కిరాయి బిల్డింగుల్లో ఉంటున్న ఎస్సీ హాస్టళ్లకు ప్రభుత్వం రెంట్ ఇవ్వడం లేదు. ఎలక్ట్రిసిటీ కట్ అవుతున్నది. ఏ దుకాణాల నుండి హాస్టళ్ల వార్డన్లు నిత్యావసర వస్తువులు కొనుగోలు చేస్తారో, ఆ దుకాణాలకు ఆరు నెలలు దాటినా డబ్బులు చెల్లించకపోవడం వల్ల ఆ దుకాణదారులు వస్తువులు ఇవ్వకపోవడం వల్ల, అటు విద్యార్థులు, ఇటు వార్డన్లు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. కాబట్టి నేను కోరేది ఒకటే ---వసతి గృహాలకు సంబంధించి కేటాయించిన మెస్ ఛార్జీలు ప్రతి నెల ఖచ్చితంగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి. నా నియోజకవర్గంలోని కాచిగూడలో ఉన్న ఎస్సీ హాస్టల్‌లో ఉంటున్న సుమారు 600 మంది సీనియర్ విద్యార్థులకు గత ఆరు నెలలుగా మెస్ ఛార్జీలు రాని కారణంగా వారంతా పది రోజుల క్రితం నా దగ్గరకు వచ్చి ఒక మెమోరాండం ఇచ్చారు. ఆ కాపీని మీ ద్వారా మంత్రిగారికి పంపిస్తాను. అంతేకాకుండా ఆ హాస్టల్ ఒక ప్రయివేట్ బిల్డింగులో నిర్వహించబడుతున్నది. దానికి కనీసం పది సంవత్సరాల నుండి రంగులు వేయలేదు. బాత్‌రూమ్స్‌కు తలుపులు లేవు. మంచినీటి ట్యాంకు పాచి పట్టిపోయింది. అందులో పురుగులు చేరాయి. దాన్ని క్లీన్ చేయడం లేదు. అదే విధంగా బాత్‌రూములు పాకుడు పట్టడంతో, పిల్లలు పడిపోయిన ఉదంతాలు కూడా ఉన్నాయి. వాటిని క్లీన్ చేసే పరిస్థితి లేదు. ఎలక్ట్రిసిటీ డిస్‌కనెక్టు చేశారు. మేము వెళ్లి అధికారులతో మాట్లాడిన తర్వాత, తిరిగి కనెక్షన్ ఇచ్చారు. ఈ విధంగా ఎస్సీ, ఎస్టీ, బి.సి. హాస్టళ్ల నిర్వహణ సరిగా లేక, అందులో నివసించే విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

అంతేకాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో చేతి వృత్తులు చేసుకునే వారికి కేటాయించే బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరుగుతోంది. రజకులకు సంబంధించి, హైదరాబాద్ నగరంలో దోభీఘాట్‌ల నిర్మాణం కోసం గత సంవత్సరం కేవలం రూ. 2 లక్షలు కేటాయించారు. కాని హైదరాబాద్ నగరంలో ఎన్ని లక్షలు బట్టలు ఉతకవలసి వస్తుంది, అందుకు ఎంత మంది రజకులు కావాలి, వారికి ఎన్ని దోభీఘాట్‌లు కావాలి, రజకుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏ రకంగా చర్యలు తీసుకోవాలి అనే విషయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం లేదు. దాని గురించే ఈ ఒక్క చేతి వృత్తిని ఉదాహరణగా చెపుతున్నాను. గీత కార్మికుల సమస్యలు గాని, చేనేత కార్మికుల సమస్యలు గాని, కంసాలి, వడ్రంగి, మత్స్య కార్మికుల సమస్యలు గాని, గొర్రెల పెంపకందార్ల సమస్యలు గాని, ఎవరి సమస్య తీసుకున్నా, తీర్చలేని సమస్యలుగానే ఉన్నాయి. కాని మనం మాత్రం బడ్జెట్ కేటాయింపులు అంత పెంచాము, ఈ సంవత్సరం కేటాయింపులు ఇంత పెంచామని చెపుతున్నారు. కాని ఆ కేటాయింపులు ఆయా వర్గాల జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు పెంచలేకపోతున్నామనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించడం లేదు. మన మంత్రులు ఎంతసేపూ, గత సంవత్సరం రూ. 200 కోట్లు ఉంటే, ఇప్పుడు మేము రూ.202 కోట్లు చేశాము, లేదూ, గత సంవత్సరం రూ.500 లు ఉంటే, ఈ సంవత్సరం రూ.501 కు పెంచామని, ఈ విధంగా ఒకటి, రెండు, అయిదు శాతం కేటాయింపులు పెంచామని చెపుతున్నారు, కాని వాస్తవానికి ఆ నిధులు ఆ వర్గాలకు అందవలసిన స్థాయిలో అందుతున్నాయా లేదా, వారికి సామాజిక న్యాయం జరుగుతున్నదా లేదా అని ఆలోచించవలసిన నైతిక బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. ఎలుకలు, పందులు, పశువులు నివసించే కొట్టాల వంటి హాస్టళ్లో చదువుకుంటున్న విద్యార్థులు, ఎ.సి. రూముల్లో , కంప్యూటర్ల సహాయాన్ని తీసుకుని చదువుకుంటున్న మిగతా విద్యార్థులతో ఏ రకంగా పోటీ పడి, విద్యలో ముందుకు వెళ్లగల్గుతారు అనే విషయాన్ని ఆలోచించవలసిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈరోజున గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు సరైన విద్యను బోధించే టీచర్లు లేరు. ఉన్న టీచర్లు కూడా అరకొర చదువులు చదువుకున్న వారే. అటువంటి వారు అక్కడి విద్యార్థులకు ఏ రకంగా సరైన విద్యను అందించగల్గుతారనే విషయాన్ని కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

ఉ.11.00

గిరిజనులకు చెందిన అనేక హాస్టల్సులో, ముఖ్యంగా అమ్మాయిల హాస్టల్సులో ఏ రకమైన సంఘటనలు జరుగుతున్నాయో పత్రికలలో చూస్తున్నాము. అనేక ప్రాంతాలలో మహిళలు అన్యాయాలకు గురవుతున్న విషయాన్ని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

ఈ రోజు బడ్జెటులో బి.సి.లకు సంబంధించిన అనేక సమస్యలు పట్టణ ప్రాంతాలలో ఉన్న పరిస్థితి మనం చూస్తున్నాము. ఈ విషయంలో ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించి, వికలాంగుల సంక్షేమం పట్ల ఆలోచన చేయడం లేదు. వికలాంగుల పైన సవితి తల్లి ప్రేమ చూపిస్తోందని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో 75 లక్షల మంది వికలాంగులు ఉన్నారని అంచనా. జనాభా ప్రాతిపదికగా వికలాంగులకు నిధులు కేటాయింపు జరుగుతోందా? కేటాయిస్తున్న నిధులలో ఆ శాఖ జీతభత్యాలకు గాను 70 శాతం ఖర్చు అవుతోంది. ప్రస్తుతం కేటాయిస్తున్న నిధులు వికలాంగుల శాఖకు సంబంధించి ఏ రకంగానూ సరిపోవడం లేదు.

వాళ్లకున్న 3 శాతం రిజర్వేషను ఏ శాఖలో అయినా పూర్తి స్థాయిలో అమలు జరుగుతోందా? వాళ్ల 3 శాతం రిజర్వేషను అమలు గురించి ప్రస్తుతం ఉన్న గవర్నమెంటు గాని, గతంలో ఉన్న గవర్నమెంటు గాని పరిశీలించిందా? నేను కోరేది, ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఉన్న 3 శాతం రిజర్వేషనును వికలాంగులకు ఇవ్వడంలో పొరబాట్లు చేస్తే, అందుకు బాధ్యులైన అధికారుల మీద చర్య తీసుకునే విధంగా ఈ ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి. ఆ విధంగా వికలాంగులకు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉందా అని అడుగుతున్నాను.

వికలాంగులకు ఇవ్వవలసిన స్వయం ఉపాధి అవకాశాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. వికలాంగుల స్వయం ఉపాధికి సంబంధించి గత కొన్నేళ్లుగా 3 వేల దరఖాస్తులు పెట్టుకున్నా, ఈ సంవత్సరం, గత సంవత్సరం కూడా వారికిచ్చే అవకాశాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు ఈ రోజు కమిషన్లు ఉన్నాయి. బాలలకు కూడా కమిషన్లు ఈ రోజు ఏర్పాటు చేస్తున్నాము. అలాగే వికలాంగులకు కూడా కమిషను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ పథకంలో ఇళ్ల నిర్మాణం చేస్తున్న వాటిలో ఖచ్చితంగా వికలాంగులకు కోటా పెట్టవలసిన అవసరం ఉంది. కడుతున్న ఇళ్లలో గ్రౌండులెవెల్లో ఉన్న బిల్డింగ్సును వారికి కేటాయించవలసిన అవసరం ఉంది. 2 లక్షల వికలాంగులకు రూ.100 ఉండే పెన్షనును రూ.200కు పెంచడం జరిగింది. ఈ రోజు ఈ డిసేబుల్డ్‌కు సంబంధించిన పెన్షన్సు ఎన్ని శాంక్షను చేస్తున్నారు?

డిసేబుల్డ్‌కు సంబంధించిన కార్పొరేషన్ హైదరాబాదులో 6వ అంతస్తులో ఉంది. దానికి ఉన్న లిఫ్టు 4వ అంతస్థు వరకే పని చేస్తుంది. ఆ తర్వాత 5 మరియు 6వ అంతస్థులకు వెళ్లడానికి కళ్లు, కాళ్లు లేని వికలాంగులు నడుచుకుంటూ వెళ్లాలి. వికలాంగులకు సంబంధించి మన అధికారుల దృక్పథం ఎలా ఉందనేదానికి ఇది అద్దం పడుతున్నది. 4వ అంతస్థు నుంచి అవిటి, చెవిటి, గుడ్డి వికలాంగ విద్యార్థులు, వ్యక్తులు 6వ అంతస్థులోకి ఎంత కష్టపడి వెడతారనేది ఆలోచించాలి. ఇది వారి సంక్షేమం పట్ల మనం అనుసరిస్తున్న దానికి అద్దం పడుతున్నది. మన ఆలోచనా విధానంలో మార్పు రావాలి. దురదృష్టవశాత్తు ఒక అవయవ లోపం వల్ల వాళ్లు వికలాంగులయ్యారు. వికలాంగుల పట్ల మానవతా దృక్పథంతో నిధుల కేటాయింపు విషయంలో వాళ్లకు సంబంధించిన కార్యక్రమాలకు సహకరించవలసినదని మనవి చేస్తున్నాను.

ఈ రోజు ప్రభుత్వ లెక్కల ప్రకారం 1,948 బ్యాక్‌లాగ్ పోస్టులు వికలాంగులకు ఉన్నాయి. వాళ్లకు కళాశాలలో చదువుకోడానికి 120 మందికి మాత్రమే విద్య అందుబాటులో ఉంది. వికలాంగులకు సంబంధించిన జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, పిజి కళాశాలలు పెంచాల్సిన అవసరం ఉంది. వాళ్లకు సంబంధించిన సీట్లను కూడా ఖచ్చితంగా వికలాంగులకు ఇవ్వవలసిన అవసరం ఉంది.

వికలాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే రూ.3 వేలు ఇస్తున్నారు. రూ.3 వేల కోసం సకలాంగుడు వికలాంగ అమ్మాయిని గాని, అబ్బాయిని గాని పెళ్లి చేసుకుంటాడా? ఆలోచన చేయండి. వారిని మరింత ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. అప్పుడే ఆ వికలాంగుల జీవితంలో వెలుగును నింపిన వాళ్లం అవుతాము. ప్రభుత్వం రూ.3 వేలు ఇస్తోంది. దానిని కనీసం రూ.1 లక్ష కు పెంచాలని కోరుతున్నాను.

మహిళలకు సంబంధించిన సంక్షేమ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. మహిళలకు సంబంధించి, దేశంలో ప్రధాన నగరాలైన బొంబాయి, కలకత్తా, చెన్నయ్, బెంగళూరు ఎక్కడ చూసినా దేశంలో వ్యభిచార గృహాల మీద దాడి చేసినపుడు ప్రతి సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగు ఆడపడుచులు, మైనర్ అమ్మాయిల దీన గాథలే బయట పడుతున్నాయి. దేశంలో ఎక్కడ వ్యభిచార గృహాల మీద దాడి చేసినా ఆంధ్రప్రదేశ్ అమ్మాయిలే బయటపడుతున్నారంటే మనకు ఎంత అవమానం? ఇది ప్రభుత్వం గాని, సమాజం గాని ఆలోచించవలసిన విషయం. అటువంటి ఆడపడుచుల దీన బ్రతుకులు బాగుపరచడం ఒక సవాలు వంటిది. ఆ సవాలను మనం స్వీకరించాలి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అమ్మాయిలను ఈ వ్యభిచార వృత్తి నుంచి కాపాడి, ఆదుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. అలాగే బలవంతంగా వారిని ఈ వృత్తిలోకి దింపుతున్న దళారులకు కఠిన శిక్ష విధించాలి. అవసరమైతే ఉరిశిక్ష విధించాలి. ఈ విధంగా చేసిన వ్యక్తుల మీద మామూలు కేసులు పెడుతున్నారు. దానితో వారు పోలీసు స్టేషను నుంచే బెయిలు పొందుతున్నారు. జెయిలుకు పోయినా ఒక్కరోజులో తిరిగి వస్తున్నారు. ఈ నేరం కంటే మించిన నేరం మరొకటి లేదు. అమ్మాయిలను, పసిపిల్లలను బలి చేస్తున్న ఈ విషయంలో చట్టంలో కఠినమైన మార్పులు తీసుకువచ్చి, శిక్షించే విధంగా, వ్యభిచారంలో పాల్గొనే వారిని, దానికి ప్రోత్సహించిన వారిని, ఈ గృహాలు నడుపుతున్నవారిని, కఠినంగా శిక్షించడానికి చట్టంలో మార్పులు తీసుకువచ్చి, ఈ దురాచారాన్ని సమూలంగా నిర్మూలించవలసిన అవసరం ఉంది. ఈ కంప్యూటరు యుగంలో, చంద్ర మండలానికి వెడుతున్న రోజులలో వంద రూపాయలకు, రెండు వందల రూపాయలకు వొళ్లు అమ్ముకోవలసిన పరిస్థితి మన స్త్రీలకు, ఆడపడుచులకు ఉందంటే ఇది సమాజానికి ఒక సవాలు వంటిదని మనవి చేస్తున్నాను.

ఈ ప్రభుత్వం చెప్పింది, మహిళలకు పావలా వడ్డీకి రుణాలిస్తామని. నా హిమాయత్‌నగర్ నియోజకవర్గంలో నేను ఎన్నికై 3 సంవత్సరాలైంది. నా నియోజకవర్గం సెక్రటేరియట్‌కు కూత వేటు దూరంలో ఉంటుంది. ఒక మహిళా సంఘానికి కూడా నా నియోజకవర్గంలో పావలా వడ్డీకి రుణం ఈ ప్రభుత్వం ఇవ్వలేదని, రుణ సదుపాయం కల్పించలేదని మనవి చేస్తున్నాను.

ఉ.11.10

ఈ రుణానికి సంబంధించి అసెంబ్లీలో మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. నేను మా నియోజకవర్గంలో బస్తీలో వెళుతూ ఉంటే, అయ్యా రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం పావలా వడ్డీకే రుణం ఇస్తున్నారు. మాకు ఎందుకు రాదు అంటే, నేను జవాబు చెప్పలేని పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని కలెక్టర్‌ని, మంత్రిగారిని అడిగినా కూడా సరియైన సమాధానం లేదు. పావలా వడ్డీ పథకం హిమాయత్‌నగర్‌లో లేదు. 10 శాతం జనాభా రాష్ట్రంలో ఈ హిమాయత్‌నగర్‌లో నివసిస్తూ ఉంటే, హిమాయత్‌నగర్ సెక్రటేరియట్‌కి కూతవేటు దూరంలో ఉంది. పావలా వడ్డీ పథకం నా నియోజకవర్గంలో ఇవ్వడం లేదా లేక రాష్ట్రం అంతటా ఇవ్వడం లేదా? రాష్ట్రం అంతా పొదుపు సంఘాలకు రుణ సౌకర్యం కల్పిస్తూ ఉంటే, హిమాయత్‌నగర్‌కి ఎందుకు ఇవ్వరు. ప్రభుత్వానికి సవాలు చేస్తూ డిమాండ్ చేస్తున్నాను. మధ్యాహ్న భోజన పథకం అందించే డ్వాక్రా సంఘాలు అప్పులపాలవుతున్నాయి. వంట కాంట్రాక్ట్ తీసుకున్న డ్వాక్రా సంఘాలు 50,000 వరకూ ఉన్నాయి. పప్పు, నూనె ధరలు ఆకాశాన్ని అంటుతూ ఉంటే, అవన్నీ అప్పుల ఊబిలోపోతున్నాయి. మధ్యాహ్న భోజనం నడిపే డ్వాక్రా సంఘాలకు అవసరమయితే నిధులు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ఆర్థిక సహాయం చేసయినా డ్వాక్రా సంఘాలను ఆదుకోవలసిన అవసరం ఉందని చెబుతున్నాను. సకాలంలో బిల్లులు

చెల్లించని కారణంగా విపరీతంగా పెరిగిన ధరలవల్ల కోట్లాది రూపాయల అప్పు రాష్ట్ర వ్యాప్తంగా ఈ డ్వాక్రా సంఘాల మీద ఉన్నాయి. మధ్యాన్న భోజన పథకం చేస్తామని స్వచ్ఛందంగా ముందుకు వచ్చినా అప్పులపాలవుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి ఈ మధ్యాహ్న భోజన పథకం తీసుకునే డ్వాక్రా సంఘాలను ఆదుకోవాలని కోరుతున్నాను. అంగన్‌వాడీ కార్యకర్తలు నిరంతరం వారి సమస్యల కోసం ఉద్యమాలు చేస్తున్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేకసార్లు హామీలు ఇచ్చింది. వారు ప్రతి సంవత్సరం ఉద్యమం చేస్తున్నారు. చేయని సంవత్సరం లేదు. బడ్జెట్ సమావేశంలో , ప్రతీ అసెంబ్లీ సమావేశాల్లో వారి సమస్యలు పరిష్కరిస్తామని వారు చేస్తే, ప్రభుత్వం హామీలకు, చర్చలకు మాత్రమే పరిమితమవుతున్నది తప్ప వారి సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడం లేదు. బాలికల సదనాలు తక్కువగా ఉన్నాయి. ప్రతీ జిల్లాలో వీటిని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

గిరిజనులకు సంబంధించి రెండు, మూడు డిమాండ్స్ ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లా స్వాతంత్ర్య సమర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన కొమరం భీం పేరును ఆ ఆదిలాబాద్ జిల్లాకు పెట్టవలసిందిగా కోరుతున్నాను. విశాఖపట్టణం జిల్లాకు అల్లూరి సీతారామరాజు జిల్లాగా పేరు పెట్టాలని ప్రభుత్వానికి అనేకసార్లు చెప్పడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలి. అల్లూరి సీతారామరాజుగారి సమాధి గిరిజన ప్రజలకే గొప్పతనం కాదు, ఈరాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క యువకుడికి ఒక స్ఫూర్తిని వ్యక్తం చేసేటట్లుగా ఉంది. అల్లూరి సీతారామరాజుగారి మ్యూజియం ఈనాడు ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదు. దానిని కూడా ఈనాడు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. టాంక్‌బండ్ మీద వెళుతున్నప్పుడు అనేక ప్రముఖుల విగ్రహాలు ఉంటాయి. గిరిజనుడికి సంబంధించిన ఉద్యమకారుడయిన కొమరం భీంగారి విగ్రహం లేదు. అక్కడయినా, ఇంకెక్కడయినా వారి విగ్రహాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

2001 జనాభా గణాంక వివరాలు చూస్తే, ప్రముఖంగా జనాభా 6 నుండి 7 శాతం వరకూ పెరిగింది. ఆ శాతానికి తగ్గట్లు ఈనాడు రిజర్వేషన్ ఉందా అని అడుగుతున్నాను. పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా ఆ రిజర్వేషన్ శాతం పెంచాలని భారతీయ జనతా పార్టీ తరఫున కోరుతున్నాను. రాజకీయంగా ఏవైతే రిజర్వేషన్స్ ఉన్నాయో అవి తప్ప మిగిలిన చోట గిరిజనులు ఎక్కడా రావడం లేదు. ప్రభుత్వం ఆలోచన చేసి గిరిజనులకు సంబంధించి ప్రోత్సాహం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

ఇక సహకార రంగానికి సంబంధించి మాట్లాడదలచాను. ప్రభుత్వ సహకారం పొందుతున్న సహకార సంఘాలు 12,951 ఉండగా, కేవలం 7,686 మాత్రమే ఆడిట్ చేయబడ్డాయని అన్నారు. ప్రభుత్వ సహకారం పొందుతున్న సహకార సంఘాలు ఈ రోజు 40 శాతం మాత్రమే సహాయం పొందుతున్నాయి. అనేకమయిన నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతూ ఉంటే, ఈ మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు సహకార సంఘాల ద్వారా వస్తువులు సరఫరా చేయవలసిన అవసరం ఉంది. సహకార పరపతి సంఘాలు తగ్గించారు. ఈ తగ్గించిన పరిస్థితిలో ప్రభుత్వ సహకారం జనాభాకు అనుగుణంగా రావలసిన అవసరం ఉంది.

ఈ రోజు హౌజింగ్ స్కీమ్ ఏ విధంగా తయారయిందో ఆ విషయం చెప్పదలచాను. మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగస్తులు, వర్కింగ్ క్లాస్‌వారు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారు. వారిని ఆదుకోవలసిన పరిస్థితి ఉంది. వీరికి హౌజింగ్ బోర్డ్ ద్వారా ఇళ్ల నిర్మాణం చేయవలసిన పరిస్థితి ఉంది. ఈ రోజు హైదరాబాద్ నగరంలో, మున్సిపల్ కార్పొరేషన్‌లలో, ఎక్కడైనా సరే, ఆంధ్రప్రదేశ్‌లో వున్న పట్టణాల్లో ఇళ్లు కట్టుకోవడం ఉద్యోగస్తులు ఎవరూ కలలో కూడా ఊహించని పరిస్థితిగా తయారయింది. విపరీతంగా భూముల రేట్లు

పెరిగాయి. గత 10 రోజులుగా ప్రభుత్వం తీసుకొన్న తప్పుడు నిర్ణయాల కారణంగా, అనాలోచిత కారణాలవల్ల సిమెంట్ ధర రు.230కి పెరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రు.90, రు.100 వరకూ ఉండేది. ఈ రోజు బస్తా సిమెంట్ రు.230కి పెరిగింది. ఇలా ఉంటే ప్రజలు ఇల్లు కట్టుకునే అవకాశం ఉందా. ఇల్లు కట్టుకోవడానికి శక్తి చాలుతుందా? భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాల కారణంగా భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. స్థలం కొనని పరిస్థితి ఏర్పడింది. సిమెంట్, ఇసుక పరిస్థితి చెప్పవలసిన అవసరం లేదు. హౌజింగ్ బోర్డ్ ద్వారా సరసమయిన ధరలకు ప్రభుత్వం నుండి తక్కువ ధరకు భూములు సేకరించి ఇళ్లు కట్టించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఈ విషయంలో పేద ప్రజలకు, మధ్య తరగతి ప్రజలకు, ఉద్యోగస్తులకు, వర్కింగ్ క్లాస్‌కి సహాయం చేయవలసిన అవసరం ఉంది. హౌజింగ్ బోర్డ్ ఈ మధ్యలో కొత్త కార్యక్రమాలు మొదలు పెట్టింది. మిగులు భూములు వేలం వేయడం తప్ప, కొత్తగా మధ్య తరగతి వారికి ఇళ్ల నిర్మాణం చేయడం లేదు. అటువంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు ఎక్కడా కనబడడం లేదు.

కుకట్‌పల్లి, మౌలాలి, బాగ్‌లింగంపల్లి మొదలైన అనేక మున్సిపాలిటీలలో హౌజింగ్ బోర్డ్ నిర్మాణాలు చేపట్టిన కాలనీలున్నాయి. ప్రజలను ఆదుకోవాలని ఏ లక్ష్యంతో హౌజింగ్ బోర్డ్‌ను పెట్టడం జరిగిందో, ఆ లక్ష్యాన్ని హౌజింగ్ బోర్డ్‌వారు విస్మరించడం జరిగింది. మధ్య తరగతి ప్రజలను ఆదుకోవడం కోసం హౌజింగ్ బోర్డ్ ద్వారా లక్షలాది ఇళ్ల నిర్మాణం నో లాస్, నో ప్రాఫిట్ పద్ధతిలో చేయాలని కోరుతున్నాను. హౌజింగ్ బోర్డ్‌ను వ్యాపార సంస్థగా నిర్వహిస్తున్నారు. ఈ రోజు మిగులు భూములు, పార్క్‌ల కోసం కేటాయించిన భూములు ఏమి చేస్తున్నారు? కుకట్‌పల్లి, బాగ్ లింగంపల్లి, మౌలాలి క్వార్టర్స్‌లో పార్కుల కోసం కేటాయించిన భూములను హౌజింగ్ బోర్డ్ వేలం వేసి డబ్బులు తీసుకుంటోంది. ఇది తప్పు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది.

' ఇందిరమ్మ ' పథకం క్రింద ఈ రోజు వేలాది ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని చెబుతున్నారు. ఆ లక్ష్యాలను మనం చేరుకుంటున్నామాఅనేది ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. హౌజింగ్ మినిస్టర్‌గారు సభలో ఉన్నారు. నా నియోజకవర్గంలో మూడు సంవత్సరాల్లో ఒక్క ఇల్లయినా లబ్ధిదారుడికి హ్యాండోవర్ చేశారా అని తమ ద్వారా వారిని కోరుతున్నాను. హౌజింగ్ స్కీమ్ ఏ విధంగా జరుగుతోందో చూడాలి. ఇది ఒక్క ఉదాహరణ మాత్రమే. నా నియోజకవర్గంలో అనేక ప్రాంతాలలో హౌజింగ్ స్కీమ్స్ మొదలు పెడతామని చెప్పినప్పటికీ, ఒక దగ్గర ఇళ్ల నిర్మాణం చేసి ఒకటిన్నర సంవత్సరాలయింది. డ్రైనేజ్, రోడ్లు మొదలైన శాఖల మధ్య సమన్వయం లేని కారణంగా ఎంత అరచినా అరణ్య ఘోషే అయింది. ఈ హౌజింగ్‌కి సంబంధించి రోడ్లు, డ్రైనేజ్, వాటర్,ఎలక్ట్రిసిటి కనెక్షన్స్ లేవు. దాని వల్ల ఒకటిన్నర సంవత్సరాల క్రిందట కార్యక్రమం చేపట్టినా ఇళ్లు లేవు. గతంలో కుడా తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడు నిర్మాణం చేసిన ఒక్క ఇల్లు కూడి లబ్ధిదారుడికి ఇవ్వని నియోజకవర్గం నాది. నేను రెగ్యులర్‌గా కలెక్టర్, హౌజింగ్ బోర్డ్ అధికారుల దృష్టికి వారానికి ఒక్కసారైనా తీసుకువెళుతూ ఉంటాను, మాట్లాడుతూ ఉంటాను అయినా కూడా దున్నపోతు మీద వర్షం పడినట్లే పరిస్థితి ఉంది.

ఉ.11.20

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో 17 లక్షల ఇళ్లు నిర్మించాము, 12 లక్షల ఇళ్లు నిర్మించబోతున్నామని అన్నారు. అన్నీ కూడా పేపర్ల మీద. నిర్మాణం ఉండదు. పేపర్ పాత పడుతుంది. ప్రజలే వాస్తవం గ్రహిస్తారు.

ఇళ్ల నిర్మాణం చేస్తున్నామని చెబుతున్న విషయం వాస్తవంగా నిర్మాణాత్మకంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. రాజీవ్ గృహ కల్ప హైదరాబాద్ నగరంలో షుమారు 50 వేల మంది ఒక్కొక్కరూ రు.1,000 చెక్ పెట్టి ధరఖాస్తుతో తీసుకోవడం జరిగింది. ఈ విషయంలో ఈనాడు ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది. దాదాపు 52,000, 55,000 మంది వద్ద దరఖాస్తులతోబాటు చెక్కులు తీసుకున్నారు. వారందరికి ఇళ్లు నిర్మించబోతున్నారా? మా బస్తీలలో నేను అడగుతీసి అడుగు వేయలేని పరిస్థితి ఉంది. ఎందుకంటే, వారంతా కార్డ్ ఇచ్చారు మాకు, రాజీవ్ గృహ కల్ప సంగతి ఏమిటిఅని నిలదీస్తున్నారు. వారిచ్చిన రు.1,000 సంగతి అడుగుతున్నారు. వారి సంగతి ఏమిటి? వారికి ఇస్తారా, ఇవ్వరా? ఆ స్కీమ్ రద్దయినట్లుగా అధికారులు చెబుతున్నారు. ఈ విషయం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

సిమెంట్ ధర విషయంలో ఈ ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. ఈప్రభుత్వమయినా చర్య తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ సిమెంట్ ఉత్పత్తిలో అత్యధికంగా ఉన్న రాష్ట్రం. ఈనాడు సామాన్య ప్రజలు మధ్య తరగతి ప్రజలు, ఈ సిమెంట్ కొనే పరిస్థితిలో లేరు. సదరు సిమెంట్ కంపెనీల మెడలు వంచి ధరలు తగ్గించవలసిన అవసరం ఉంది. ఏ మాత్రం ఈ ప్రభుత్వానికి సిమెంట్ కంపెనీల మీద అజమాయిషీ చేసే శక్తి ఉన్నా ధరలు తగ్గించవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరడం లేదు, డిమాండ్ చేస్తున్నాను. ఈ సిమెంట్ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన స్టేట్‌మెంట్లు ఏ విధంగా ఉన్నాయంటే, ఉత్తరకుమారుడి ప్రగల్భాలలాగా ఉన్నాయి. నిబంధనలు పెడుతున్నారంటే, ఒక్కోనిబంధనకు రు.20, ఇంకో నిబంధనకు రు.30, మరొక నిబంధనకు రు.40 చొప్పున వారు రేట్లు పెంచుతున్నారు తప్ప ధరలు తగ్గించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరకుమారుని ప్రగల్భాలు మాని చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ధరలు తగ్గించవలసిందిగా కోరుతున్నాను.

( అంతరాయం )

సాంఘిక సంక్షేమం విషయంలో ఇంకా మాట్లాడవలసిన అంశాలు ఉన్నాయి. తమ ఆదేశాల మేరకు నా ఉపన్యాసాన్ని త్వరగా ముగిస్తాను. దళితుల, బలహీన వర్గాల, మహిళల సంక్షేమంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరుతున్నాను. ఈ రంగాలకు వారి నిష్పత్తికి అనుకూలంగా సంక్షేమానికి అనుకూలంగా నిధులు కేటాయించాలని కోరుతున్నాను. కేటాయించినవి తప్పకుండా ఖర్చు చేయాలని కోరుతున్నాను. ఒక్క నయాపైసా కూడా అవినీతికి గురి కాకుండా పక్కదారి పట్టకుండా ఈ సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలని కోరుతున్నాను. వారు అభివృద్ధి చెందకుండా ఎన్ని ప్రాజెక్టులు తీసుకున్నా, ఎన్ని సాఫ్ట్‌వేర్ ప్రాజెక్ట్‌లు తీసుకున్నా, ఎన్ని ఎస్.ఇ.జడ్‌లు వచ్చినా, రాకెట్లో వెళ్లినా, చంద్రమండలానికి వెళ్లినా దేశం అభివృద్ధి చెందదు. బలహీనవర్గాలవారు అనేక సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురై సామాజిక వివక్షతకు గురవుతున్నారు.

ఈవిషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధి వహించవలసిన అవసరం ఉంది. కానీ రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం ఈ వర్గాల పట్ల ఆ విధంగా చిత్తశుద్ధితో వ్యవహరించకపోవడం వల్ల వారంతా అభద్రతా భావానికి గురవుతున్నారు, ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధి వహించవలసి ఉంది. ఈ విషయాలను ఆలోచించాలి. ప్రభుత్వం ఆ వర్గాలను విస్మరించి అన్యాయానికి గురి చేస్తే రానున్న రోజులలో వారిలో అసంతృప్తి పెరిగే అవకాశం ఉంది. అప్పుడు వీరి ప్రభుత్వం కొట్టుకుపోతుందని హెచ్చరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు డిమాండ్ల మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. భారతదేశ స్వతంత్ర్య సముపార్జనలో హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రిస్టియన్లు ఈ నలుగురి పాత్ర అమోఘమయినది. ఈభారతదేశంలో మైనారిటీలకు సంబంధించి తొలుత ఈ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి దాదాపు 11 అసెంబ్లీలు జరిగినప్పటికీ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో కష్టపడి ఈ రాష్ట్ర జనాభాలో ఉన్న ముస్లిం మైనారిటిల సంక్షేమానికి ఎన్నడూ లేని విధంగా నిధులను కేటాయించడం జరిగింది. గతంలో 2004లో రు.35 కోటు, 2005-06లోరు.65 కోట్లు ఈనాడు ఏకంగా రు.123 కోట్లు కేటాయించడం సర్వత్రా హర్షణీయమైనది. గత ప్రభుత్వం మైనారిటి సమస్యలను పూర్తిగా గాలికి వదిలింది. ఈ ప్రభుత్వం ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక,విద్యవ్యాపార, వ్యవసాయ రంగాల అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మసీదుల నిర్మాణం, గ్రేవ్‌యార్డ్స్ కాంపౌండ్‌వాల్స్ నిర్మాణాలకు ఎంతో పెద్ద ఎత్తున వక్ఫ్ బోర్డ్ నుండి , మైనారిటి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుండి ఎన్నో నిధులను ఇవ్వడం జరిగింది. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి మైనారిటీలకు సంబంధించి అనేక నిధులను మంజూరు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. స్కాలర్‌షిప్స్ విషయంలో కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం ప్రభుత్వం పెద్ద పీట వేసింది.

అయినా కూడా ఒక సూచన. జనాభాకి తగ్గట్లు ఇంకా నిధులు పెంచవలసిందిగా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ప్రతీ పేదవాడికీ ఇల్లు కట్టించాలనేదే ఈ ప్రభుత్వ ముఖ్యోద్దేశం. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో వారి నాయకులకు అడుగులకు మడుగులు ఒత్తిన వారికి ఇళ్లు ఇచ్చే విధానం, ఉన్న వారికే ఇళ్లు కట్టించే విధానం ఉండేది. పాత గోడలకు పూతరేకులు అన్నట్లుగా కేవలం మరమ్మత్తు పేరిట సిమెంట్ వేసి, బిల్లులు పెట్టిన విషయం గుర్తుకు తెస్తున్నాను. ఈ ప్రభుత్వం ఇందిరమ్మ నూతన పథకం భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఈ పథకం ప్రవేశపెట్టడం, ఇల్లు లేని ప్రతీ పేదవారికి ఇల్లు కట్టించాలనేదే ఈ ప్రభుత్వ ముఖ్యోద్దేశం. ప్రస్తుతం ఇస్తున్న రు.31,000 సరిపోదు. సిమెంట్, స్టీలు ధరలు పెరగడం వల్ల లేబర్ ఛార్జీలు పెరగడం వల్ల యూనిట్ కాస్ట్ సరిపోవడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో ఈ హౌజింగ్ ప్రోగ్రామ్ పెద్ద ఎత్తున జరగాలంటే, హౌజింగ్‌కి సంబంధించి రు.31,000 నుండి రు.50,000లకు పెంచితే ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించుకునే అవకాశం ఏర్పడుతుందని కోరుతున్నాను.

ముఖ్యంగా మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి మాట్లాడతాను. ఇంటికి దీపం ఇల్లాలు. ఒక కుటుంబ ఆర్థిక పరిస్థితి ఆ కుటుంబంలోని ఇల్లాలి మీద పూర్తిగా ఆధారపడి ఉంటుంది.
ఉ.11.30

అందుచేత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఆ ఇంటికి సంబంధించి, ఇల్లాలికి సంబంధించిన జీవన ప్రమాణాన్ని, ఆర్థిక స్థాయిని పెంపొందించేందుకు గాను పావలా వడ్డీకే రుణాలను అందించే విధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు ప్రతి మండలంలో కనీసం రు.3 కోట్లను వెచ్చించిన సందర్భాన్ని మరొకసారి గుర్తు చేస్తున్నాను. దానిని ఇంకా పెంచాలని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ప్రతి గ్రామానికీ డ్వాక్రా బిల్డింగ్‌ను కట్టించాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలియజేస్తున్నాను.

ఇక ట్రైబల్స్ విషయానికి వస్తే, గ్రౌండ్ లెవెల్‌లో వున్న రియాలిటీపై మనం దృష్టిని సారించాలి. గ్రామీణ ప్రాంతాలలో కొండలలో, లోయలలో వున్న ట్రైబల్స్‌కు రోడ్ల సౌకర్యాన్ని కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుంది. త్రాగడానికి నీరు, వైద్యం, విద్య, విద్యుత్, వ్యవసాయం వంటి విషయాల మీద దృష్టిని సారించవలసిన అవసరం ఎంతైనా వుంది. వీరు పూర్తిగా అడవులలో జీవనం కొనసాగిస్తున్నారు కాబట్టి వారి యొక్క బేసిక్ నీడ్స్ మీద దృష్టిని సారించి, వారి ఉత్పత్తులకు కూడా సరియైన గిట్టుబాటు ధరలను కల్పించవలసిన అవసరం వుంది. ఈ విషయాల మీద ప్రభుత్వం దృష్టి సారించవలవసిన అవసరం ఎంతైనా వుందని తెలియజేస్తున్నాను.

ఇక ఎస్.సి., బి.సి. వెల్ఫేర్ విషయంలో చదువుకోవాలనుకునే ప్రతి ఒక్కరికీ స్కాలర్‌షిప్‌లు కల్పించడమనేది ఈ ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశ్యం కాబట్టి ఈ బడ్జెట్‌లో వారికి ఎక్కువ నిధులను స్కాలర్‌షిప్‌ల కొరకై కేటాయించడం చాలా హర్షణీయమైన విషయం. ఇంకా చాలా గ్రామీణ ప్రాంతాలలో ఈ హాస్టల్ భవనాలు ఇన్‌కంప్లీట్‌గా వున్నాయి, వారికి డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ, ఎలక్ట్రిసిటీ ఫెసిలిటీ వంటివి కల్పించి, మరమ్మత్తులను చేయించవలసిన అవసరం ఎంతైనా వుంది. కొత్త హాస్టల్ బిల్డింగులను కట్టించాలి. చివరగా ఒక విప్లవ సాహిత్యంలో ఒక కవి ఒక చోట ఏమన్నారంటే, సమాజ శ్రేయస్సును కోరేవారు జెయిల్స్‌లో వుంటారు, వారికి ఎప్పుడూ కష్టాలు, నష్టాలు తప్ప మరొకటి లేదు. అయినా ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నిసార్లు జెయిలుకు వెళ్లినా కూడా పరవాలేదు. ***" నూనూగు మీసముందు నిజం తెలుసుకున్నవాడా, నిజం తెలిసి రైతన్నల భుజం కలిపి నడిచినవాడా, కాకి వలె వెయ్యేళ్లు విలువ లేని బ్రతుకు బ్రతికే కన్నా, ప్రజల కొరకు పోరు లోనే ఒరిగినట్టి విలువే మిన్న "*** అన్న సిద్ధాంతంతో పని చేసే ప్రతి ఒక్కరికీ ఈ సూత్రం పనిచేస్తుంది. అందు వల్ల ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం, ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అన్ని వర్గాల శ్రేయస్సు కోరే ప్రభుత్వం కాబట్టి అన్ని డిమాండ్స్‌నూ పూర్తిగా సమర్థిస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Hon'ble Panel Speaker Sir, this is the first batch of demands pertaining to housing and welfare sectors. I have touched them briefly while participating in the discussion on the Motion of Thanks to Governor's Address and the General Discussion on Budget. I don't want to repeat what all I stated then. But I would like to deal in detail with the six demands, more particularly minorities welfare.

Sir, the overall Budget allocation including non-plan and plan work out to Rs.9583.86 crore for these six demands. Housing accounts for a record allocation of Rs.5444.90 crore followed by S.C. Welfare Rs.1719.10 crore, Women, Child and Disabled welfare Rs.1043 crores, Tribal Welfare 719.24 crore, Backward Classes Welfare Rs.533.95 crore and Minorities Welfare Rs.123.67 crore.

Though the minorities account for 11% of the total population in the State their allocation is the lowest among the six welfare demands. Out of the total Budget of Rs.80996.60 crore, the allocation of SCs works out to only 2.12% though SCs constitute 16.19% of the total population. The allocation of S.Ts. is only 0.89% through they constitute 6.59% of the population.

The allocation of Backward Classes, who constitute 39% of the population as per the B.C. Welfare Department estimates, is only 0.66%. The allocation for the minorities accounts for 0.15% of the total Budgetary outlay. The S.Cs., S.Ts., minorities together account for 72.78% of the total population but the allocations for them come to Rs.3095.96 crore, which is only 3.82% of the total expenditure of the State.

Though the allocations for the welfare of these sections have been enhanced in absolute terms, there has been a decline in percentage terms in case of SCs, STs and BCs in the last three years (Comparative Statement of Budget Allocated Population 2001 Census basis). Now you can draw your own conclusion on the claim of the Government about providing higher allocations to these sections and the opposition charge that the Government has failed to do justice to these sections in terms of Budgetary allocation.

Regarding the minority welfare, the minorities constitute a population of 82.62 lakh. Muslims account for a population of 69.87 lakh, which comes to 9.87% of the total population and 85% of minority population. As has been pointed out by two surveys carried out by Minorities Welfare Commissionerate in the year 2004 and the A.P. Backward Classes Commissioner in 2005 and the Sachar Commission report, 2006, social, economic and educational backwardness is widespread among the Muslims in Andhra Pradesh.

I may point out that M.I.M. which is represented in the august House continuously for the last 45 years since 1962 has been consistently highlighting the backwardness of Muslims H

and demanding measures for upliftment all these years. My father Mr.Sultan Salahuddin Owaisi was elected to this House five times in 1952 to 1984 before he moved over to Parliament. Then my brother Mr.Asaduddin Owaisi who was elected for two terms to this House before he shifted to Parliament. Other members represent M.I.M. in the House.

It is due to persistent efforts of M.I.M. that successive Congress and Telugu Desam Governments had to initiate steps for the welfare of minorities. A.P. Urdu Aademy was established in 1975 and the then Chief Minister Sri Jalagam Vengal Rao, fulfilling the longstanding demand of M.I.M. for promotion of Urdu language. The Society for Employment and Training in Twin Cities (SETWIN) was started by Sri Marri Channa Reddy in 1978. The A.P. State Minorities Commission was also set up in 1979. It was provided statutory status in 1998 by the then Chandrababu Naidu Government.

Similarly Quli Qutub Shaw Urban Development Authority to oversee the development of civic amenities in Old City was established by Sri T.Anjaiah in 1081 in response to M.I.M. demand. A.P. State Minorities Finance Corporation was set up by Nadendla Bhaskar Rao. The Minorities Welfare Department was establishment, Urdu was conferred the official language status and non-statutory benefits were extended by successive Governments and T.D.P. Governments.

11.40

SRI AKBARUDDIN OWAISI (Contd..): Sir, our party has been demanding reservation for Muslims on the basis of backwardness for all most four decades. We had represented before the first Backward Classes Commission appointed by Kasu Brahmananda Reddy in 1968 for providing reservations to Backward sections of Muslims. On the basis of Anantaraman Commission report submitted in 1970, some sections of Muslims like Laddaf, Dudekula, Pinjari or Noorbash were included in BC-B category.

In 1982, Muralidhar Rao Commission recommended inclusion of Quresh in the list of BCs. Kotla Vijayabhaskar Reddy government sought to implement reservations for Muslims along with 13 other backward castes in 1994 but the G.O. Ms.No.30 was challenged before the High Court which ruled that this G.O. cannot be given effect to until a report from the B.C. Commission is obtained. As a result, reservations for

Muslims could not be implemented in 1994. The B.C. Commission, which was constituted in 1994, did not submit its report and its extended term expired in 2003.

The Congress promised to provide five per cent reservations to Muslims by including the community in the list of backward classes in its manifesto for the 2004 Assembly elections. Chief Minister, Dr.Y.S.Rajasekhara Reddy fulfilled this promise and G.O.Ms.No.33 was issued in July, 2004 designating Muslims as a Backward Class and earmarking five per cent reservations for them in education and public employment. But Sangh Parivar activists challenged this in the High Court, which quashed the G.O.

After the re-constitution of B.C. Commission submitted its report in 2005, recommending five per cent reservations for Muslims, the Government promulgated the Ordinance in June, 2005 in this regard. Subsequently the State Assembly enacted the Act providing for Muslim reservations. This again was challenged in the High Court by Sangh Parivar activists. Again, the High Court quashed the Ordinance/Act also, thereby negating the reservations for Muslims. The State Government has gone in appeal before the Supreme Court. I would like here to ask the Chief Minister himself to clarify and reassure the House that his Government is committed to provide five per cent reservations to Muslims in the State by overcoming all the legal hurdles in the way. If needed, the Government should also go in this regard to the U.P.A. Chairperson Smt. Sonia Gandhi also. If needed, the Government should also talk to the Prime Minister in this regard and if needed legal advice should be sought and the promise which has been made by the Congress Government to provide reservations to the Muslims should be fulfilled because the Muslims are totally dependent on the Government and they believe that the Government would keep up its promise to provide reservations.

This reassurance is necessary in the wake of the recent statement of the Minister for Information and Public Relations, Sri Mohammad Ali Shabbir that the Government was contemplating to bring down the quantum of reservations for Muslims to four per cent so as to comply with Supreme Court ceiling of 50% on reservations for different sections of society. The Information Minister's argument is absurd since the reservations for BCs, SCs and STs are 46% and the reservation quantum for SCs and STs is to be revised after every decennial census.

Sir, in this august House it was also mentioned that the Government would give a statement in this regard on the Hon'ble Minister's statement which was published in the press and electronic media, but the Government has till now failed to give a statement. I would like to know why the Government is not giving a statement.

After every census, the quantum of reservations for SCs and STs together is going up by two per cent. The revision on the basis of 2001 census is overdue and this quantum will go up further after 2011 census. Thus, after 2001, for the existing sections--SCs, STs and BCs--the reservations will cross 50% mark. Will this mean the reservations for Muslims be dispensed with totally, going by the argument of Shabbir Ali? The Minister should be careful before shooting his mouth.

Now, I would like to come to the Minorities Welfare budget. I can only say that the note on Demand and the Outcome Budget for 2007-08 presented by the Minister for Minorities Welfare, Sri Mohammed Fareeduddin are only bundle of contradictions. They contain contradicting facts and figures compared to data provided in other budgetary documents such as the socio-economic survey 2006-07 (pages 9 and 133 to 135), Annual Plan (2007-08) Volume 7 (Page 133) and Budget Estimates 2007-08 (III/Volume 12) (Pages 93 to 104).

Sir, the data furnished in the Minorities Welfare Demand and the Outcome Budget is also at variance with the performance reports and other documents prepared

by A.P. Minorities Finance Corporation, A.P. Urdu Academy and other bodies. There is so much variation in the physical and financial targets and achievements quoted vis-a-vis the Budgetary allocations in these different documents. Sir, I would like to request the Hon'ble Minister to please see the Minorities Welfare Demand Budget Estimates for the year under Plan Annexure 1 and 2 (Outlays, Output and Outcome) and the scheme-wise progress for the year 2006-07 report prepared by the A.P. State Minorities Finance Corporation. If we see the comparative statement of socio-economic survey 2006-07 (Page 133) activities undertaken 2006-07, economic assistance bankable scheme 2003-04, 75 beneficiaries were assisted with margin money of Rs.346.I2 lakhs. Well, if we see the Outcome Budget (Page5) Economic assistance, which is spoken about, here the beneficiaries are 3374. If we see allocation it is 346.12 lakhs. But here it is totally different. The financial assistance is Rs.616.17 lakhs. I do not know what are these figures. You would be more surprised if I give you the other details. I had written a letter to the Minorities Welfare Department and Minorities Financial Corporation asking them to give me the details of the schemes and the Budget allocation made and the schemes grounded. In that also the figures do not match. They say physical target it is 5364 and financial assistance it is Rs.544.54 lakhs. Now the question which arises is whom should I believe and which book should I believe? Do we believe the economic survey? Do we believe this Outcome Budget? Or do we believe the statements given by Minorities Finance Corporation? It is not only that. If we have to go further, under DOMWA it is mentioned as 314 groups. If I have to go again into the details, the Outcome Budget says that it is 785 groups. The Economic Survey says it is 314. There the financial assistance is Rs.31.48 lakhs. Here it says Rs.78.50 lakhs. What should we believe? If we have to see this year, it is again a different figure. They again say a different figure of 170. So which figures are supposed to be believed? (Bell)

Sir, if I have to speak on the figures I think I need another 15 to 20 minutes. It is so much. If we see post-metric scholarships Rs.915.67 lakhs was released. But again if we see pre-metric scholarships here they say it is Rs.915 lakhs. The Outcome Budget says it is Rs.800 lakhs. Which are the figures that are right?

Sir, there are so many other things. But there is short of time. I am going very much briefly on that. I take the liberty to change an English adage to suit the requirements. "Man proposes, God disposes" is the saying. But here it is a case of "Finance Minister proposes and Minorities Welfare Minister disposes." The Chief Minister is keen on fulfilling his promises for minorities welfare. We are thankful to the Chief Minister that due to his concern for minorities, the Finance Minister has stepped up the allocations for minorities welfare from Rs.38.53 crore in the year 2004-05 to Rs.49 crore in 2005-06 and Rs.69.60 crore in the current year. The allocation is nearly doubled to Rs.123.67 crore in the ensuing financial year.

According to my information, the Finance Department has issued the G.Os. releasing the Budgetary allocations for A.P. State Minorities Finance Corporation and other minority-related institutions for the first three quarters of the current financial year. The allocations for the fourth quarter are yet to be released. These minority-related institutions are unable to achieve the physical and financial targets set for them under the Budget largely due to their ineffective functioning, inefficiency, red-tapism and corruption, I would say.

ఉ.11.50

Sir, coming on to the subject of scholarship issued to Muslim students, I would say that the performance of Minority Welfare Corporation is dismal. One can not describe it in any way. Sir, out of 1,01,485 students who were expected to receive pre-metric scholarships, only 39,350 were able to get them. Similarly, out of 50,579 Post-metric Scholarships only 292 students were able to secure

them. But contrary to these true figures, the Minority Finance Corporation had presented figures in the Outcome Budget, which are nothing but misleading the House. In that Corporation claims that 87,443 post-metric scholarships and 28,959 pre-metric scholarships have been sanctioned. Sir, the Department says that nearly 8.01 crores have been released towards pre-metric scholarships and Rs.10.74 for post-metric scholarships. But the fact is only Rs.2.75 crores have been sanctioned for pre-metric scholarships and only Rs.3.00 lakhs were sanctioned for post-metric scholarships. Sir, these are the figures presented by the Department, by the Economic Survey and by the Outcome Budget.

Sir, time and again, out party on the Floor of the House was pleading that the functioning of Minority Finance Corporation is in total dismal. The Corporation unnecessarily delaying the disbursements to students, causing them untold hardships. Poorest of the poor Muslim students have been put to a great suffering. Our party therefore, once again requests the Government through you Sir, to publish a White Paper on the functioning of the Minority Finance Corporation.

Sir, the schemes in Minorities Welfare Corporation are not being implemented. Sir, I would like to go on record and say that the Minister should a call a meeting with all the Muslim MLAs and discuss with them the measures to be adopted to improve the functioning of Minority Welfare Corporation. Extensive discussions would be held and a study should be made to redefine and renew the schemes being implemented by the Corporation. Sir, otherwise, the Corporation was in a near state of collapse and corruption is the only thing prevailing over there and nothing else.

Sir, recently, the Corporation had held an exhibition and I had also visited that exhibition. Sir, I had been repeatedly requesting in this House and outside and I would once again like to go on record and say that Gem and Jewel Park is going to come at Hyderabad and Minority Finance Corporation should conduct training classes for the students seeking employment in that. But mere pursuing courses such as motor driving, motor mechanism, hardware training etc. certainly would not yield the much-expected results.

CHAIRMAN: Mr. Owaisi, kindly conclude. You have already taken 20 minutes of time.

SRI AKBARUDDIN OWAISI : Sir, I am trying to conclude. Sir, now, I want to say a few words with regard to Urdu Academy. Many a time the Government had stated that Muslim Students would be given scholarships on par with BC Students. But somehow it has not so far seen the light of the day. Sir, why is the Government not delivering the promise made by it? Sir, through you, I would like to request the Government to implement the same without any delay, so that it can keep up its promise.

Sir, next I would like to touch the subject of printing of Urdu Text Books. Through you, I would like to suggest that the work of printing of Urdu Text Books for Intermediate and Graduation levels should be entrusted to the Urdu Academy, because the same procedure is being adopted in the case of Telugu Text Books which were being printed by Telugu Academy. I, therefore, request

the Government through you to follow similar such procedure in the case of Urdu Textbooks.

Sir, next, I would like to speak about the Maulana Abdul Kalam Educational loans being sanctioned by Minority Finance Corporation for various technical courses. Sir, students are facing lot of hardships in securing these loans due to the delay adopted by Minority Finance Corporation. Sir, so far, only 553 students were sanctioned these loans up to January 2007. It is very sad to state that out of Rs.5 crores earmarked for this purpose only Rs.1 crore has been utilized so far. Therefore, through you, I would like to request the Government to kindly see that the Corporation would utilize the full extent of funds at its disposal by issuing more loans to the Muslim Minority Students who are in need of it before the financial year comes to an end.

Sir, I would like to say about the Wakf Lands. Sir, here again the Minister says something and the Government says something and the Survey says something. The Second Survey indicated that the number of Wakf Institutions are 35,000 and the lands belonging to them is 1.3 lakh acres. But the note on the Demand and the Outcome Budget says that as per the Second Survey which has been conducted recently, the Wakf Institutions are 10,000 and they own 1.67 lakh acres. Sir, about about 80% of the Wakf Lands have been encroached upon and there is an urgent need to take measures to reclaim such of the lands, which are in the illegal position of various individuals and institutions. Again, it is very sad to point out that the Minister for Minority Welfare had recently made statement stating that the Wakf Lands would be again given for Development.

Sir, I had been repeatedly telling in this House for the past two to three months that in Gatchibouli, AP Infrastructure Development Corporation had encroached upon Wakf Lands. Sir these lands were in the possession of multinationals such as Infosis, Wipro, ISB etc. Sir, what the Government intend to do in this case? Whether the Government is going to return those lands? Sir, through you, I would like to know the Government's answer on this.

Sir, in Alur, the Electronic City is going to come on Wakf Lands. Orders have been issued with regard to alienation of these lands. Sir, in this august House I am repeatedly mentioning about Wakf Lands being encroached in and around the twin cities of Hyderabad and Secunderabad and I would like to know as to what action that the Government is going to take in this regard?

I would like to rise the point of District Minority Welfare Officers. Sir, we have appointed 13 such officers in districts such as Adilabad, Ananthapur, Chittoor, Kurnool, Mahaboobnagar etc. It is so sad that out of these 13 officers, 5 officers are Muslims and the rest non-Muslims. How can the non-Muslim officers who do not know Urdu could implement the schemes meant of minority Muslims? How can they read an application submitted to them in Urdu and also implement Urdu as Second Official Language?

CHAIRMAN : Kindly conclude. It has already been half-an-hour.

SRI AKBARUDDIN OWAISI : Sir, I would like to speak on Housing. Kindly give me some more time. Sir, the BJP Member has been given 40 minutes of time. I should also be treated on similar lines.

Sir, here again there is a difference with regard to the statistics presented by the Government. Sir, there is a difference between the figures given by Economic Survey and the Housing Department. Very recently the Hon'ble Minister had stated that with regard to Weaker Sections' Housing, from the year 1983 to 2006 59, 48, 154 houses have been constructed whereas the Economic Survey says it is only 56.79 lakhs, out of that it says that 5.32 lakh houases have been built in rural areas and 20 lakh houses in urban areas. But if we see the Economic Survey, it says that 2,25,968 lakh houses were constructed in rural areas and

Sir, the most unfortunate thing is, the percentage of houses allocated to Muslims is only 0.01%. But as per the procedure to be adopted 10% of the houses in rural areas and 20% in urban areas should be allocated to Muslims. But this has not been done. Therefore, the Government's decision to provide justice to minorities seems to be not within the reach. Proper allocations should be made in housing by increasing the allocation up to 10 to 20% in rural and urban areas. Sir, with regard to housing for minorities in Hyderabad and Secunderabad cities, money was collected but no allotment has been made. The Government is saying that land is not available for the construction of houses. I, therefore, request the Government through you to kindly look into the matter and give instructions to the officials concerned to make sufficient allocations to minorities under the housing scheme.

Sir, with these few words, I take leave. I would like to thank you for giving me this opportunity.

మ.12.00

శ్రీ దారా సాంబయ్య (సంతనూతలపాడు):- అధ్యక్షా, ఎస్.సి. ఎస్.టి. బి.సి., మైనారిటీ, ఉమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ మరియు హౌసింగ్ శాఖలపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా అనేక మైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు.

అధ్యక్షా, డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ప్రతిపక్షనాయకులుగా ఉన్నప్పుడు, చేవెళ్ల నుండి ఇచ్ఛాపురం వరకు సుదీర్ఘమైన పాద యాత్ర చేసి, అన్ని వర్గాల ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకొని, వాటిని గుర్తుపెట్టుకొని ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో చేయాల్సిన పనులను రికార్డు చేసి, వాటిలో ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. ఉచిత విద్యుత్ విషయంలోనూ, విద్యుత్ బకాయిల రద్దు చేయడంలోనూ, మహిళలకు 25 పైసలకు వడ్డీ ఋణాలు ఇప్పించడం గానీ, అలా ఒక్కొక్కటి ప్రణాళికా బద్ధంగా నెరవేర్చుకొంటూ అన్ని వర్గాల ఆదరాభిమానాలను పొందుతున్నారు.

మ. 12.10

మన వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఒక బలమైన నాయకుడని చెప్పి, ఈ నాయకత్వం కొనసాగితే ఇక ప్రతిపక్షాలకు అవకాశం రాదని చెప్పి , ఈ నాడు వారు అనేక రకాలైనటువంటి విమర్శనా దాడుల ద్వారా మన ముఖ్య మంత్రి గారిని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాని వారి దాడులను త్రిప్పి కొడుతూ

ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో వై.ఎస్. రాజ శేఖర రెడ్డి గారు నడిపిస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకు రావాలని , ప్రతి ఇంటా సుఖ శాంతులు ఉండాలని ఆకాంక్షిస్తూ చిత్తశుద్ధితో మన ముఖ్యమంత్రి గారు పని చేస్తున్నారు.

బడ్జెటు విషయంలో చూసినట్లైతే , మన రోశయ్య గారు 'అసెంబ్లీ టైగర్' . మన రోశయ్య గారు ముఖ్యమంత్రి గారితో సహకరిస్తూ గత మూడు సంవత్సరాల నుంచీ ఈ బడ్జెట్‌ను ఇక్కడ సమర్పిస్తునారు. వారు వయో వృద్ధులు అయినప్పటికీ కూడా అనేక గంటల పాటు అధికారులతో కూర్చుని బడ్జెటును తయారు చేసి, బలహీన వర్గాల వారికి, బిసి లకు, మహిళలకు అందరికీ కూడా సింహ భాగం వాటా నిర్ణయించి, వారి అభ్యున్నతికి కృషిచేస్తున్నారు.

వారిద్దరి యొక్క సహవాసం చాణుక్య – చంద్ర గుప్తులు, కృష్ణార్జునులుగా ముందుకు పోతున్నది. వారి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

ఈ రాష్ట్రంలో దళిత జనాభా కోటీ 23 లక్షలు . ట్రైబల్స్ జనాభా 55 లక్షల దాకా ఉంది. వీరి యొక్క అభివృద్ధికి మన ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా, స్కాలర్‌షిప్స్ ఇవ్వడమేకాక, ఎందరో మహిళలకు, అర్హులైన వారికి , వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు అందరికీ కూడా పెన్షన్స్ ఇవ్వడం జరుగుతోంది. అలాగే చేనేత కార్మికులకు 50 సంతవ్సరాలు పై బడిన వారికి పెన్షన్సు ఇస్తున్నారు. ఈ కార్యక్రమాల మూలంగా పల్లెలలో, రాష్ట్రంలో మారు మూల ప్రదేశాలలో ఉంటున్న ప్రజలు కూడా ఈ ప్రభుత్వాన్ని , ఈ ప్రభుత్వాన్ని నడిపే వారిని అనేక రకాలుగా కొనియాడుతూ, ఈ ప్రభుత్వం ఇంకా అనేక సంతవ్సరాల పాటు కొనసాగాలని కోరుకుంటున్నారు.

ఇందిరమ్మ రాజ్యం అంటే మనందరికీ తెలుసు. స్వర్గీయ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ గారు మన దేశాన్ని పరిపాలించినప్పుడు పేదల అభ్యున్నతికి 20 సూత్రాల ఆర్థిక ప్రణాళిక చేశారు. అందులో అందరికీ ఇళ్లు, గృహవసతి, ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందిరా గాంధీ గారు ప్రాధాన మంత్రిగా ఉన్నప్పుడు రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయాకరణ ఇంకా అనేకమైనటువంటి కార్యక్రమాలు, పేద ప్రజలకు ఉపయోగ పడేటువంటి ఆర్థిక సంస్కరణలు చేసి ప్రజల ఆదరాభిమానాలు పొందారు. వారు ఒక మారు ఎన్నికల్లో ఓడి పోయినప్పటికీ, 2 సంవత్సరాలలో ప్రజలు ఆవిడ సేవలను గుర్తించి వెంటనే ఎన్నికల్లో గెలిపించి ప్రధానమంత్రి పదవిని కట్టబెట్టిన చారిత్రిక వాస్తవాన్ని ఎవరూ కూడా ఈ దేశంలో మరువలేరు.
ఆ విధంగా అలాంటి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకు రావాలని చెప్పి పేద ప్రజలకు గాను భూమి కొనుగోలు చేయడం, భూముల పట్టాలు ఇవ్వడం, అభివృద్ధికి పథకాలు చేపట్టడం ఇవన్నీ కూడా మన ప్రభుత్వం ప్రవేశపెడుతున్నది.

అధ్యక్షా, మనం ఈ దేశాన్ని, ఈ ప్రజలను ఏ విధంగా పరిపాలించాలో , వాళ్ల గమ్యం ఏమిటో, సామాజికంగా, ఆర్థికంగా ఏ విధంగా అభివృద్ధి సాధించాలనేటువంటి విషయాల మీద మన రాజ్యాంగాన్ని గురించి పెద్దలు మొట్టమొదటగా ప్రెయాంబుల్‌లో చెప్పారు. అందులో ఏమి చెప్పారంటే, ప్రతి వ్యక్తి , వ్యక్తి గాని, నాయకుడు గాని, పరిపాలనలోని బ్యూరాక్రట్స్ అందరూ తెలుసుకుని , తెలుసుకున్న దానిని ఎప్పుడూ మనసులో ఉంచుకుని వాటిని అమలు చేయవలసిన అవసరం ఉంది. అదేమిటి అంటే, " We the People

of India having solemnly resolved to constitute India a Sovereign, Socialist, Secular, Democratic Republic and to secure to all its citizens Justice, social, economic and political - Justice, social, economic and political, liberty of thought, expression, belief, faith and worship, equality of status, opportunity and fraternity assuring the dignity of the individual and the unity of the nation. On this 26th Day of November, 1949 we adopt, enact it to give it to ourselves this Constitution. " This is the preamble.

ఈ సెక్యులర్ , సోషలిస్ట్ అనేటువంటి పదాలు ఇందిరా గాంధీ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడ 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చడం జరిగింది. ఎందుకు చేర్చారంటే ఆ నాడు ఫండమెంటల్స్ మీద వారు, ఈ దేశంలో, ఈ దేశ సమగ్రత, సమైక్యతకు కంటకం కలిగించే పరిస్థితులలో సంస్కృతిని దెబ్బతీసే పరిస్థితిలో ఆవిడ సెక్యులరిస్ట్, సోషలిస్ట్ అనేటువంటి పదాలను ప్రియాంబుల్‌లో చేర్చడం జరిగింది. మనకు రాజ్యాంగం చెప్పిన దానిలో జస్టిస్, సోషల్, ఎకనమిక్ జస్టిస్. సామాజిక న్యాయం, సోషియల్, పొలిటికల్.... సామాజిక న్యాయం మొట్టమొదట సాధించాలని మన రాజ్యాంగ చేసిన పెద్దలు కోరుకున్నారు. తర్వాత ఆర్థిక న్యాయం, రాజకీయ న్యాయం అన్నవి వచ్చాయి. ఈ సామాజిక న్యాయంలో భాగంగానే Liberty of thought, expression, belief, faith and worship - ప్రతి వాడికీ మాట్లాడటానికి స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణకు స్వేచ్ఛ, ఇష్టం వచ్చిన దేవతలను కొలవడానికి స్వేచ్ఛ ఇవన్నీ మన రాజ్యాంగ పెద్దలు అందరికీ సమానంగా ఉండాలి అని, వ్యక్తిగత డిగ్నిటీ, గౌరవం అందరికీ కూడా ఇవ్వాలని , ఎవరూ ఎవరినీ అవమానించ కూడదని చెప్పి ఆదర్శాలన్నింటినీ కూడా పెద్దలు ఇందులో చెప్పడం జరిగింది.

ఇక్కడ మన రాష్ట్రంలో ఉన్నటువంటి దళితులు, ఆది వాసులు కోటీ 23 లక్షల మంది. వారిలో 89 లక్షల మంది వ్యవసాయ కూలీలు. అలాగే ట్రైబల్స్ 55 లక్షలు వారిలో అనేక మంది వ్యవసాయ కూలీలు ఉన్నారు. తర్వాత చిన్న చిన్న వృత్తులు చేసుకుని బ్రతుకుతున్న వారు ఉన్నారు. వీరు పని చేయకుండా ఉంటే భూములు పండవు.

' ' వీరి రెక్కల కష్టం లేని నాడు సస్య రమ పులకించ సంశయించు, వాడు చెమటోడ్చి ప్రపంచానికి భోజనం పెట్టు. కాని వాడికి భుక్తి లేదు'' . ' ' వీరి రెక్కల కష్టం లేని నాడు సస్య రమ పులకించ సంశయించు, వాడు చెమటోడ్చి ప్రపంచానికి భోజనం పెట్టు. కాని వాడికి భుక్తి లేదు'' . ఆది వాసి దళితులు భూమిలోకి వెళ్లకపోతే, పని చేయకపోతే, కాల్వలు త్రవ్వకపోతే, గట్లు కట్టక పోతే , నాట్లు వేయకపోతే, కుప్పలు నూర్చకపోతే, గాదెలు నిండక పోతే మన ఇంటికి ధాన్యం రాదు అధ్యక్షా.

మ. 12.20

ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 89 లక్షల మంది దళితులు ఇవ్వాళ మన భూములను శస్యశ్యామలం చేస్తున్నారనేటువంటి విషయాన్ని మనం మరచిపోకూడదు. కాబట్టి వారి యొక్క అభివృద్ధికి వారి యొక్క అభ్యున్నతికి అనేకమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందిరా గాంధి ఈ దేశంలో ఒక ప్రగతిశీల మహిళ అనే పేరు తెచ్చుకున్నారు. ఆమె బాటలో మన రాజశేఖర రెడ్డి గారు నడుస్తున్నారు. స్కాలర్‌షిప్స్ విషయానికొస్తే బకాయిలు ఉండడానికి కారణం, కేంద్రంలో ఉన్నటువంటి బి.జె.పి ప్రభుత్వం 2001 నుండి రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం అధ్యక్షా. పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ విషయానికొస్తే ఏ రాష్ట్రంలో, ఏ దేశంలో ఎక్కడా విద్యార్థులకు 2001 వరకు బకాయిలు లేవు. కేంద్రప్రభుత్వం మంజూరు చేస్తుంది, రాష్ట్రప్రభుత్వం మంజూరు చేస్తుంది. విద్యార్థులకు, దళితులకు, ఆదివాసీలకు, హరిజన, గిరిజనులకు అందరికీ స్కాలర్‌షిప్స్

అందుతున్నాయి, బాగా చదువుకుంటున్నారని ఒక ఈర్ష్యతో అక్కడ ఉన్నటువంటి వాళ్లందరికీ మతవాదులకు, కులవాదులకు బి.జె.పిని నడిపినటువంటి సంగతి మనకు తెలిసిందే. 2001 నుండి బకాయిలు పెట్టడం మొదలుపెట్టారు. మన రాష్ట్రానికి సంబంధించి 2000-01లో 6536 మందికి, 2001-02లో 39,413 మందికి, 2002-03లో 72,192 మందికి, 2003-04లో 1,29,793 మందికి వెరసి ఒక కోటి యాభై మూడు లక్షల రూపాయలు స్కాలర్‌షిప్స్ బకాయిలు పెట్టినటువంటి పాపం అంతా కూడా బి.జే.పిదే. ఎవరైనా సరే హరిజన, గిరిజన నాయకులు స్కాలర్‌షిప్స్ విషయంలో కాని మరే విషయంలో కాని మన ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి చెబితే, వాళ్లకు ఉండే సమస్యలను పరిష్కరిస్తున్నారు. దీంట్లో భాగంగా ఈ స్కాలర్‌షిప్స్ విషయంలో విద్యార్థులకు పెండింగ్ లేకుండా, అందరికి ఇవ్వడానికి ఈ మధ్యనే మన ముఖ్యమంత్రి గారు వంద కోట్ల రూపాయలు రిలీజ్ చేశారు. ఫ్రెషర్స్‌కి, రెనివల్స్‌కి వాళ్లు స్కాలర్‌షిప్స్ అప్పుడు లేకుండా చేశారు. బి.జె.పి పెట్టిన బకాయి అలాగే ఉంది. వాళ్లు చారిత్రకమైన సత్యాన్ని గ్రహించాలి, రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చడానికి కేంద్రప్రభుత్వం ఆనాడు బి.జె.పి వాళ్లు ప్రయత్నం చేసారు. వీళ్లకు ఎందుకు స్కాలర్‌షిప్స్‌వ్వవలసి వస్తుంది అని వాళ్లు ప్రయత్నం చేసారు. అధ్యక్షా, ఇందాక చెప్పాను నేను.

' ' వీరి రెక్కల కష్టం లేని నాడు సస్య రమ పులకించ సంశయించు, వాడు చెమటోడ్చి ప్రపంచానికి భోజనం పెట్టు. కాని వాడికి భుక్తి లేదు'' . ' ' వీరి రెక్కల కష్టం లేని నాడు సస్య రమ పులకించ సంశయించు, వాడు చెమటోడ్చి ప్రపంచానికి భోజనం పెట్టు. కాని వాడికి భుక్తి లేదు''. గత కొన్ని వేల సంవత్సరాలుగా వీళ్లను అస్పృశ్యులుగా చేసి, సమాజం నుండి బహిష్కరించినప్పుడు అప్పు పట్టలేదు కాబట్టి వీళ్లకు ఉద్యోగాలలో రిజర్వేషన్స్ ఈనాడు ఈ శ్రేయోరాజ్యంలో ఇవ్వవలసిన అవసరం ఏర్పడింది.

అధ్యక్షా, స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్, ట్రైబల్ సబ్ ప్లాన్ విషయానికి వస్తే గత ప్రభుత్వం స్పెషల్ కాంపోనెంట్‌కు సంబంధించి ఆరు వేల కోట్ల రూపాయలు డైవర్ట్ చెయ్యడం జరిగింది. ఈ స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్‌కి సంబంధించి రాష్ట్ర స్థాయిలో ఒక కమిటీ ఉంటుంది. జిల్లా స్థాయిలో ఒక కమిటీ ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో చీఫ్ సెక్రటరీ ఛైర్మన్‌గా, ప్రిన్సిపాల్ సెక్రటరీ, సోషల్ వెల్ఫేర్ కన్వీనర్‌గా, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ సెక్రటరీ ఒక మెంబర్‌గా, ప్రిన్సిపాల్ సెక్రటరీ, పంచాయతీరాజ్ ఒక మెంబర్‌గా ఈ విధంగా ఒక కమిటీ ఉంటుంది. ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి కూర్చొని ఈ స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ క్రింద ఏ డిపార్ట్‌మెంట్‌కి ఎంత డబ్బు కేటాయించారు, ఎంత ఖర్చు పెట్టారని సమీక్షించి ఆ వివరాలు ముఖ్యమంత్రి గారికి, సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారికి, జిల్లా కలెక్టర్లకు అందరికీ పంపించాలి. జిల్లా స్థాయిలో ఒక క్వార్డినేషన్ కమిటీ ఉంటుంది. జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా, డి.డి., సోషల్ వెల్ఫేర్ కన్వీనర్‌గా అలాగే ఇ.డి, ఎస్.సి కార్పొరేషన్ ఒక మెంబర్‌గా వీళ్లందరితో ఒక కమిటీ ఉంటుంది. ఈ కమిటీ వారు ప్రతి నెల శాఖల వారీగా, ఎంత డబ్బు కేటాయించారు, ఎంత ఖర్చు పెట్టారని సమీక్షించి సంబంధిత అధికారులకు పంపించవలసిన అవసరం ఉంది. గత తెలుగుదేశం ప్రభుత్వం దాదాపు ఆరు వేల కోట్ల రూపాయల స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ నిధులను ఖర్చు పెట్టకుండా బకాయిలు పెట్టింది. వాళ్లు ఎస్.సి, ఎస్.టిలకు బాకీ పెట్టారు. ప్రణాళికలో పదిహేను శాతం స్పెషల్ కాంపెనెంట్ ఫండ్ క్రింద కేటాయించాలి. పదిహేను శాతం కేటాయించకపోగా ఖర్చు కూడా పెట్టలేదు. ముఖ్యంగా 1994-95లో ఎస్.సి.పికి కేటాయించవలసిన డబ్బు 325 కోట్ల రూపాయల 55 లక్షలయితే, కేటాయించింది 256 కోట్లు, ఖర్చు పెట్టింది 216 కోట్లు అంటే పదకొండ శాతం. అలాగే 1995-96లో కేటాయించవలసింది 407.85 కోట్లు అయితే వాళ్లు 205 కోట్లు మాత్రమే కేటాయించారు. పదకొండు శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. 1997-98లో

537 కోట్లు కేటాయించవలసి ఉంటే 339 కోట్లు కేటాయించారు, 9 శాతం ఖర్చు పెట్టారు. 1998-99 సంవత్సరంలో ....

(శ్రీ బి.వేదవ్యాస్ గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఛైర్మన్: మీరు ఆల్‌రెడీ 22 నిమిషాలు మాట్లాడారు. కంక్లూడ్ చెయ్యండి.

మ.12.30

సాంబయ్య గారూ, కంక్లూడ్ చేయండి త్వరగా ముగించండి.........

శ్రీ దారా సాంబయ్య : అయిపోయింది అధ్యక్షా..... ఐదు నిమిషాల్లో ముగిస్తాను....... అధ్యక్షా, వీళ్ల మొత్తం రు. 4,129 కోట్లు బకాయిలు పెట్టారు.భారీ, మధ్యతరహా నీటిపారుదల రంగం కాని, ప్రాథమిక ఆరోగ్య రంగం కాని, ఇతర గృహ నిర్మాణ రంగం కాని వీళ్లు ఎప్పుడు కూడా 2. 1 శాతానికి మించి ఖర్చు పెట్టలేదు. రు. ఆరు వేల కోట్లు డైవర్ట్ చేశారు వీళ్లు. ఆ ఆరు వేల కోట్ల రూపాయలు కూడా మనం తెలుగు విజయం దగ్గరకు వెళ్లి వాళ్ల నుండి వసూలు చేసుకోవాలి. ఈ ప్రభుత్వం ఇప్పుడు జాతీయ ఉపాధి హామీ పథకం(NREGP) ని పెట్టి దళితుల, ఆదివాసీలకు పని కల్పించి వారు ఆర్థికంగా స్వావలంబన పొందటానికి గాను సంవత్సరంలో దాదాపు వంద రోజుల పాటు వారందరికీ పని కల్పించి రోజుకు రు. 80కి తగ్గకుండా ఇతర కూలీ పనులు కూడా చేసుకొనటానికి , వేసవిలో దాదాపు మూడు, నాలుగు నెలల పాటు పని చేసి రు. 8 వేలు సంపాదించుకునే విధంగా మన కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంలోని 13 జిల్లాలలో ఈ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇవ్వాళ ఈ పథకం క్రింద లబ్ది పొందుతున్న వారంతా దళితులు, ఆదివాసీల వారు, హరిజన, గిరిజనులే. ఈ జాతుల మధ్య అత్యాచారాలు ఎక్కువగా తెలుగుదేశం కాలంలో జరిగాయి. హక్కులు పరిష్కారాలతో ఉన్నప్పుడే వాస్తవమవుతాయి. తమ హక్కులు తొలగించబడినప్పుడు బాధితులకు తిరిగి ఆ హక్కులు పొందటానికి తగిన న్యాయ పరిష్కారం లేనట్లయితే ఆ హక్కులు ఇచ్చి ప్రయోజనం లేదు. హక్కులు అనుభవించే వాతావరణాన్ని కలుగజేయకపోతే హక్కు ఇచ్చినందువల్ల ప్రయోజనం లేదు. అధ్యక్షా, ఈ వర్గాల మీద మీద జరుగుతన్న దాడులు, స్వాభావిక హత్యలు,సాంఘిక బహిష్కరణలు, మాన భంగాలు, నగ్నంగా ఊరేగింపులు, దాడులు, లాకప్ డెత్‌లు, ఆస్తుల స్వాధీనం, ధ్వంసం, అంటరానితనం, పట్టింపు, రాజ్య వ్యవస్థలో కుల వివక్షత ఇలా గత ప్రభుత్వ హయాములోని గత ఐదు సంవత్సరాల్లో 1420 అత్యాచారాలు జరిగాయి. వాటికి సంబంధించి కోస్తాంధ్రలో 478, రాయలసీమలో 356, తెలంగాణాలో 586 జరిగాయి. గత ప్రభుత్వం హయాములోని గత ఐదు సంవత్సరాల కాలంలో చేసిన నిర్వాకం, దళితుల పట్ల చూపబడిన వివక్ష, దానికి సంబంధించిన విషయాలు అనేకం మేము రికార్డు చేసి ఉన్నాము. ఈ దళిత వర్గాల మీద సర్వసాధారణంగా ఆరోపించబడిన కారణాలేమంటే న్యాయ వనరులను ఉపయోగించుకోవటానికి వాళ్లంతట వాళ్లుగా దళితులే ప్రయత్నించటం, భూమి, నీరు, బ్రతుకుతెరువు వాళ్లంతట వాళ్లే వా ళ్ల యొక్క హక్కుల కోసం పోరాటం జరపటం, ఇష్టమైన వాళ్లకు సంబంధించి తమ హక్కుల కోసం దళితులు ప్రయత్నించటం, సాముదాయిక, సాంస్కృతిక విషయాలలో భాగస్వామ్యంపై హక్కుల కోసం పోరాడటం, ఓటు హక్కు కోసం దళితులు ప్రయత్నించినప్పుడు ఓటు హక్కు లేకుండా, వాళ్లని ఓటు వేయకుండా చేసిన సందర్భాలలో కూడా ఆ ప్రభుత్వంలో ఎక్కువ అత్యాచారాలు జరిగాయి. ఇకఆధిపత్య నిరూపణ కోసం, మూఢనమ్మకాలను సంతృప్తిపరచటానికి దళితులను బలిపశువులను చేసిన సందర్భాలలో ఇవన్నీ కలుపుకొని వీళ్లపై గత ప్రభుత్వంలో ఇన్ని అత్యాచారాలు జరిగాయి. వీళ్లు ఈ రకంగా దళితుల పట్ల

అత్యాచారాలు  చేసి, ఆ దళిత విద్యార్థుల స్కాలర్‌షిప్పుల బకాయిలు పెట్టి ఇవ్వాళ ఈ రాష్ట్రంలో ఎంతో ప్రశాంతంగా పరిపాలన జరుపుతున్న ఈ ప్రభుత్వం మీద  మన కమ్యూనిస్టు సోదరులతో కలిసి రోడ్డెక్కారు. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్  గురించి మన ముఖ్యమంత్రి గారు 2005లోనే జనాభా ప్రాతిపదికన అమలు చేయాలని ఒక జీవో ఇచ్చి అమలు చేయడానికి ఇవ్వాళ నోడల్ ఏజెన్సీని  పెట్టి ఆ నోడల్ ఏజెన్సీ ద్వారా అమలుచేయబోతున్నారు. మరి ఆ ప్రభుత్వంలో వాళ్లు అప్పుడు చేయలేదు. వాళ్లు ఆరువేల కోట్లు డైవర్ట్ చేసినప్పుడు మన కమ్యూనిస్ట్  సోదరులు ఒక్క రోజు కూడా  ఇదేమిటని చెప్పి వాళ్లని అడగలేదు.  అధ్యక్షా, ఈ సందర్భంలో కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.  ముఖ్యంగా ఈ సాంఘిక సంక్షేమ  హాస్టళ్లలో కొన్ని చోట్ల  కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి.  ముఖ్యంగా ఆ హాస్టళ్లలో విద్యార్థులు చేరేటప్పుడు వారి సంఖ్య ఒకటిగా ఉంటుంది. కాని పదవ తరగతి పరీక్షలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య మరొకటిగా ఉంటుంది. ఉదాహరణకు శ్రీకాకుళం జిల్లాలోని ఒక హాస్టల్లో పదవ తరగతి చదివే విద్యార్థులు 2005 - 06లో 955 మంది వుంటే  పరీక్షలకు వెళ్లేటప్పుడు వారి సంఖ్య 920గా వుంటుంది.35 మంది విద్యార్థులు పరీక్షలకు వెళ్లలేదు  అంటే  35 మంది విద్యార్థుల పేర్లు అదనంగా చేర్చి ఆ    హాస్టల్ వార్డన్ మరియు సిబ్బంది ఆ డబ్బులు దండుకున్నట్లుగా అర్థమవుతుంది. అదేవిధంగా రాష్ట్రంలోని 23 జిల్లాలలో 2137 మంది  విద్యార్థులను అదనంగా చూపెట్టి రు. 7,05,210 / లు దండుకున్నారు. దీనిని సరిదిద్దాల్సిన అవసరం ఉంది.  అలాగే  జిల్లా స్థాయిలోని ఎస్‌సి కార్పోరేషన్లలో  చాలా వాటికి ఎక్జిక్యూటివ్  డైరెక్టర్లు లేరు. చాలా చోట్ల ఆ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా ఎస్‌టి కార్పోరేషన్లలోనూ, బిసి కార్పోరేషన్లలోనూ కూడా జిల్లాస్థాయిలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల పోస్టులు చాలా ఖాళీలున్నాయి.  మా ప్రకాశం జిల్లాలోని ఏ ఒక్క కార్పోరేషన్‌లో కూడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు లేరు. రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాలలో ఆ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.  అలాగే జిల్లాలలో స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్, ల్యాండ్‌పర్చేజ్ స్కీం కాని,  ల్యాండ్ డెవలప్‌మెంట్ స్కీం కాని సక్రమంగా అమలు చేయాలంటే జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్లు ఇప్పటికే వివిధ రకాలయిన కార్యక్రమాలతో ఓవర్ బర్డెన్‌గా ఉన్నారు.  అదే విధంగా రాష్ట్ర స్థాయిలో చీఫ్ సెక్రటరీ గారు కూడా అత్యధిక పని భారంతో ఉంటారు.   చీఫ్ సెక్రటరీ గారు కాని, జిల్లా కలెక్టర్‌గారు కాని ఓవర్ బర్డెన్డ్ విత్ హెవీ టాస్క్స్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్  కాబట్టి వీరిని కాకుండా  జిల్లా స్థాయిలో కాని, రాష్ట్ర స్థాయిలో కాని  నోడల్ ఆఫీసర్లను పెట్టి మంచి కార్యక్రమాలను అమలుచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే ఈ ఎస్‌సి,ఎస్‌టిబిసి బ్యాక్‌లాగ్ వేకెన్సీలు గత ప్రభుత్వంలో చాలా ఉండగా మన ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 26 వేల పోస్టులను నింపటం జరిగింది. ఇంకా కొన్ని వేకెన్సీలున్నాయి. వాటిని కూడా భర్తీ చేయాల్సిన అవసరముంది.

చైర్మన్ః కంక్లూడ్ చేయండి .....  గుమ్మడి నరసయ్య గారూ, మీరు మాట్లాడండి .............

శ్రీ దారాసాంబయ్యః  అయిపోయింది సార్ .....  ఐదు నిమిషాల్లో పూర్తి చేస్తాను .........

చైర్మన్   సాంబయ్య గారూ, ఇప్పటికే మీరు  అరగంట టైం తీసుకున్నారు.  రెండు నిమిషాల్లో కంప్లీట్ చేయండి

మ.12.40

గత ప్రభుత్వం కావాలని కక్ష గట్టి ఎస్‌సి, ఎస్‌టి ఆఫీసర్స్ మీద అనేకమైన డిసిప్లినరీ కేసులు పెట్టింది. ఈ డిసిప్లినరీ కేసులకు సంబంధించి ఎసిబి ను సంప్రదించండి,  80 శాతం ఎస్‌సి, ఎస్‌టి అధికారుల మీద గత ప్రభుత్వం కక్షగట్టి పెట్టిన కేసులు ఈనాటి వరకు పెండింగులో వున్నాయి.  సిసిఏ రూల్స్ ప్రకారం ఈ కేసులను

ఆరు నెలల్లో పరిష్కరించాలి. ఆరు నెలల్లో కాకపోతే, అంతర్రాష్ట్ర విషయాలేమైనా వుంటే మరో ఆరు నెలలు పొడిగించవచ్చు, ఒక సంవత్సరం లేదా మాగ్జిమమ్ రెండు సంవత్సరాల కంటె ఎక్కువ కాలం ఈ కేసులను పెండింగులో పెట్టడానికి వీలులేదు. ఆనాడు వారు పెట్టినటువంటి కేసుల్లో ఛార్జ్‌షీట్ అయినవి, ఛార్జ్‌షీట్ కానివి, ఇన్వెస్టిగేషన్ కేసులు ఈవిధంగా చాలా లాంగ్ పెండింగు కేసులు వున్నాయి. వాటిల్లో చాలా వరకు కుల వివక్షతో, కులం కక్షతో పెట్టిన కేసులే . వాటిని వెంటనే పరిశీలించి ఉపసంహరించాలి లేకపోతే తొందరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇందిరమ్మ పథకంలో ఇళ్లు కట్టే విషయానికి సంబంధించి చాలా మంది చాలా జిల్లాల నుంచి 77 శాతం అయింది, 80 శాతం అయిందని చెబుతున్నారు. ఆరకంగా ఫిగర్స్ అడిగేదానికంటే వాస్తవాలను పరిశీలించడం మంచిది. ఇందిరమ్మ పథకం క్రింద ఇళ్లు కట్టేటపుడు, మొదలుపెట్టి బేస్‌మెంటు వేసి వుంటే ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంటు ఇస్తాం. ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంటు ఎంత మందికి ఇచ్చారో ఆ పర్సేంటేజీ తీసుకుంటే నిజంగా ఎంతమంది ఇళ్లు కట్టుకుంటున్నారనే విషయం మనకు తెలుస్తుంది. లేకపోతే అధికారులు దొంగ లెక్కలు చెబుతారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కోటి వరాలని పెట్టారు, అందులో ఎవ్వరికీ కాస్త భూమి కూడా రాలేదు. తప్పుడ లెక్కలు వేసి కోటి వరాలలో ఒక్క వరం కూడా ఇవ్వకుండా వాళ్లు భ్రష్టు పట్టారు. అలాంటి పరిస్థితి మనకు రాకుండా, ఇందిరమ్మ గ్రామాల విషయంలో మొదటి విడత ఎవరికైతే మనం డబ్బు రిలీజ్ చేశామో వారి లెక్కలు తీసుకుని,ఆపర్సేంటేజీ అరైవ్ అయి, కలెక్టర్ల ద్వారా ఫిగర్స్ తెప్పించుకుని మనం సమీక్ష చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ప్రైవేటు సెక్టారులో రిజర్వేషన్లు ఇస్తామని మన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పాం . ఇంతవరకు ఆ రిజర్వేషన్ విషయమే ప్రస్తావించలేదు ఇక్కడ . వాళ్లేమో తమ మేనిఫెస్టోలో ప్రైవేటు సెక్టారులో రిజర్వేషను ప్రస్తావించలేదు. రాష్ట్రంలో కార్పోరేటు కాలేజీలు నడుస్తున్నాయి విద్యార్థుల ఫీజులను ప్రభుత్వమే ఇస్తోంది. ప్రభుత్వ కాలేజీల్లో ఎస్‌సి, ఎస్‌టి,బిసి విద్యార్థులకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఎలా ఇస్తున్నామో అదే విధంగా కార్పోరేటు కాలేజీల్లో కూడా రిజర్వేషన్ ప్రాతిపదికన చదువుకునే ఏర్పాటు చేయాలి. అది కష్టమైన పని కాదు . ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్స్‌ను ఆ కార్పోరేటు కాలేజీలకే ఇచ్చి వారి కాలేజీల్లో ఎస్‌సి -15, ఎస్‌టి-7, బిసి-25 శాతం రిజర్వేషన్ చొప్పున సీట్లు కేటాయించి చదువుకునేలా ఏర్పాటు చేయాలి. పేదవారి గురించి ఎవరైతే కష్టపడుతున్నారో, వారెప్పుడు సుఖంగా వుంటారు. అధ్యక్షా, now, I would like to mention what the Holy Bible says: "The happiest are those who are concerned with poor. Lord will help them when they are in troubles. Lord will protect them and preserve their lives. He will make them happy on land. He will not abandon them to his enemies."

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఇల్లందు): అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పుడు జరుగుతున్నటువంటి బడ్జెటు సమావేశంతో మూడు బడ్జెటు సమావేశాలు పెట్టింది. మూడు సార్లు కూడా కేటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు పెట్టలేదనే విషయం మన ముందు కనబడుతోంది. వెల్ఫేర్ కు సంబంధించిన విషయం చూస్తే, ప్రత్యేకంగా గిరిజనులు, ఆదివాసీలకు సంబంధించిన విషయంలో చాలా నిర్లక్ష్య ధోరణి ఉందనే విషయం మనకు స్పష్టంగా కనబడుతోంది. ఈ బడ్జెటులో కూడా కేటాయింపుల మెరుగ్గా కనబడినా పాత లెక్కలతో బేరీజు వేసుకుని చూస్తే వాటన్నింటికన్నా ఇవి తక్కువే . మళ్లీ ఈవిధంగా ఆదివాసీలను, వెనుకబడిన గిరిజనులను చిన్నచూపు చూస్తున్నారనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. 2004-05 లో గిరిజన, ఆదివాసీల అభివృద్ధి కోసం రూ. 544.50 కోట్లు కేటాయించి రూ. 496.22 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ కాలంలో గిరిజనులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే స్కీములకు

రు. 50 కోట్లు ఖర్చు చేయవలసి వుంటే అస్సలు ఖర్చు చేయలేదు. కారణమేమిటో ప్రభుత్వం చెప్పవలసిన అవసరం వుంది. 2005-06 లో రూ. 634.80 కోట్లు కేటాయించి రూ. 471.30 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. దీంట్లో నాబార్డు ద్వారా ఖర్చు చేయవలసింది రూ. 124 కోట్లు, కానీ కేవలం రూ. 4 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అసలు ఈ వైఫల్యాలకు కారణమేమిటో ప్రభుత్వం వైపు నుంచి ఏ సందర్భంలో కూడా సమాధానం రాలేదు. 2006-07 లో సెప్టెంబర్ నాటికి మొత్తం కేటాయింపులు రూ. 656.21 కోట్లు, కానీ డిసెంబర్ నాటికి ఖర్చు చేసింది రూ. 237.75 కోట్లు మాత్రమే. అన్ని నెలలు గడచినా 35 శాతం మాత్రమే ఖర్చు చేశారు. వరుసగా మూడు సంవత్సరాల నుంచీ నాబార్డు నిధులు అస్సలు ఖర్చు పెట్టలేదు. ఈ నాబార్డు నిధుల్లో ఇందిరాక్రాంతి పథకానికి సుమారు రూ. 54 కోట్లు కేటాయించారు. మొదటి రెండు సంవత్సరాలు అస్సలు ఖర్చు పెట్టలేదు. 2006-07 లో రూ. 25 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

అధ్యక్షా, గిరిజనుల అభివృద్ధి కోసం, గిరిజనులను కాపాడడానికి జిసిసి ను ఏర్పాటు చేశారు. దీనికి మూడు సార్లు నిధులు కేటాయించినా ఖర్చు చేయలేదు. పరిస్థితి ఈవిధంగా వుంటే ఇక గిరిజనుల విద్య, వైద్యం, వ్యవసాయాభివృద్ధి ఎలా జరుగుతుందో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. నిధులు కేటాయిస్తున్నామని ప్రభుత్వం చెప్పడమే తప్ప , కావలసిన నిధులను ఖర్చు చేసి వారి అభివృద్ధిని కాంక్షించే పద్ధతిలో లేరు. ఏ శాఖకు కేటాయించిన నిధులు చూసినా వాటిని సక్రమంగా ఖర్చు చేసిన పరిస్థితి లేదు. మాజిల్లాలో గిరిజనాభివృద్ధి కోసం కేటాయించిన నిధులను, గిరిజనుల పనుల కోసం కేటాయించిన నిధులను టెండర్లు రాలేదనో లేకపోతే డబ్బులు లేవనే పేరుతో వాటిని పెండింగులో పెడుతున్నారు. ఒకవైపేమో ఖర్చు చేయకపోవడం వల్ల నిధులు మిగులిపోతున్నాయి, మరొకవైపు పనుల మీద శ్రద్ధ పెట్టి పూర్తి చేయడం లేదు. ఇది ప్రభుత్వ నిర్లక్షమో లేక బాధ్యతారాహిత్యమో అర్థం కావడం లేదు. గిరిజనులు, ఆదివాసీ కుటుంబాలకు డైరెక్టుగా అందించవలసిన సహాయాన్ని లోతుగా పరిశీలించవలసిన అవసరం వుంది. అటువంటి ప్రయత్నం జరగడం లేదు, ప్రభుత్వం ఆ దిశలో ఆలోచించినట్లుగా ఇప్పటి వరకూ కనబడలేదు.
మ.12.50

అటువంటి ప్రయత్నం ప్రభుత్వం చేయడం లేదు. మామూల గిరిజనులకు ఈ ప్రభుత్వం మీద నమ్మకం పోతోంది. గిరిజన ప్రాంతాలలో అక్రమంగా లావాదేవీలు లేకుండా దుర్వినియోగం అవుతున్న విషయాన్ని గిర్గ్లానీ కమీషన్ కూడా రిపోర్టులో తెలిపింది. ఆ విషయాన్ని పత్రికలలో చదవడం జరిగింది. ఆ పత్రికలలో వచ్చిన దాని గురించి చర్చించడం కోసం ఎటువంటి ప్రయత్నం చేయడం లేదు. అన్యాక్రాంతం అయిన భూముల కోసం ప్రభుత్వం నిధులు కేటాయింపులు ఇందులో కనపడడం లేదు. అటవీ భూములపై హక్కులు కల్పించేట్టు 2007 ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం చేయడం జరిగింది. దాని ప్రకారం ఆదివాసీలు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వడానికి సహాయం అందించడానికి ఇతరుల నుండి వారిని రక్షించడానికి ఏమైనా బడ్జెట్ కేటాయింపులు జరిగాయా? అటువంటి ఆలోచన ప్రభుత్వం చేయలేదు. గిరిజనులకు ఉపయోగపడే ప్రాజెక్టులు కట్టే దగ్గర ఆర్ ఆర్ ప్యాకేజిలు సరిగా అమలు చేయడం లేదు. భూములు కోల్పోయిన వారు , కాలువలు త్రవ్వినపుడు భూములు కోల్పోయిన వారికి చాలా అన్యాయం జరుగుతుంది. ఆర్ఆర్ ప్యాకేజిని సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. గిరిజన ప్రాంతాలలో అభివృద్ధికి అనుకూలమైన వసతులు కలిగిన పరిస్థితులున్నప్పటికీ షెడ్యూల్డ్ ఏరియాలలో నాన్ గిరిజన భూస్వాములు ఆ ప్రాంతాలలో ఉన్న పునరావాస ఆర్థిక వనరుల మీద పట్టు సంపాదించి ఆదివాసీల మీద పెత్తనం చేస్తున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసమని చాలా గొప్పగా చెబుతున్నది.

బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చేయకుండా గిరిజనులను గిరిజనుల మీద ఉసిగొల్పుతున్నారు. గిరిజన బెటాలియన్ పేరుతో యువకులను పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో జాయిన్ అవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. ఆ ప్రక్రియ జరుగుతుంది. అటువంటి పోలీసు ఉద్యోగాలు తప్ప ఏమి లేవా? వేరే ఇంకా చాలా చాలా ఖాళీలున్నాయి. వాటిలో గిరిజనులను ఎందుకు ఫిలప్ చేయడం లేదు. గిరిజనులకు ఎందుకు అన్యాయం జరుగుతుందంటే గత ప్రభుత్వం గురించి చెబుతారు లేదా జరగపోయే విషయాల గురించి చెబుతారు. జరుగుతున్న పరిస్థితుల గురించి అధ్యయనం చేసే ప్రయత్నం చేయడం లేదు.

హౌసింగ్ బోర్డుకు సంబంధించి ఇందిరమ్మ గ్రామాల పేరుతో వారికి ఇళ్లు ఇస్తున్నారు. చాలా సంతోషము. వాళ్లు ఇళ్లు కట్టే పరిస్థితిలో లేరు. ఇసుక, స్టీలు, సిమెంటు,ట్రాన్స్‌పోర్టు రేటు, మేస్త్రీ రేటు బాగా పెరిగింది. ట్రాక్టరు ఇసుకకు ఖరీదు రు.1300 అయితే కిరాయి రు.300 ఉంటుంది. మీరు ఇచ్చే రు.25 వేలు ఏ మాత్రం సరిపోవడం లేదు. వెలుగు ద్వారా రు.10 వేలు ఇస్తున్నారు. ఇజిఎస్ ద్వారా పునాదుల కోసం రు.3 వేలు ఇస్తున్నారు. ఆ విధంగా కాకుండా డిపార్ట్‌మెంట్ ద్వారా నిర్మాణం చేసి, వారికి హ్యాండోవర్ చేసే విధంగా ఉండాలి. ఇంటి పనులు జరిగేటప్పుడు వారితో పని చేయించుకోండి. డబ్బులు సకాలంలో అందక వారు బయట నుండి అప్పులు తెచ్చుకుంటున్నారు. ఆ విధంగా అప్పులపాలై మధ్యలోనే ఇళ్లు ఆగిపోతున్నాయి. అందువల్ల చాలా మంది ఇళ్లు కట్టలేకపోతున్నారు. చాలామంది నిరాశ్రయులై గోడల ప్రక్కనే గుడిసెలు వేసుకొనే పరిస్థితి ఉంది. గిరిజనులను ఆదుకోవడం కోసం మీ సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఒక గిరిజన పాలసీని తీసుకువస్తుంది. గిరిజన అటవీ చట్టాన్ని తెచ్చింది. ఈ చట్టాన్ని అమలు చేయడం కోసం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను సకాలంలో ఖర్చు పెట్టి గిరిజనులకు ఉపయోగపడే పద్ధతిలో చర్యలు చేపట్టాలి. భూమి సమస్య కీలకమైన విషయం . అడవులలో నివసించే గిరిజన కుటుంబాలకు పది ఎకరాలు పైగా సాగు చేయడానికి హక్కు కల్పించారు. ఆ హక్కును చట్టం చేయడమే కాకుండా ఈ గవర్నమెంట్ దానిని అమలు చేయాలి. సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇస్తే నిర్వహణకు కావలసినవి బడ్జెట్‌లో పొందుపరచి అభివృద్ధి చేయాలని తెలియచేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు అభినందనలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎల్.రాజారావుః అధ్యక్షా, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలు సుమారు 80 శాతం మంది ఉన్నారు. వారికి సంబంధించిన అంశం మీద మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు. ఈ వ్యవస్థలో సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అణగదొక్కబడి మానవహక్కుల నుండి దూరంగా ఉంటూ జంతువుల కంటే హీనంగా ఆత్మగౌరవాన్ని చంపుకొని బ్రతుకుతున్న వారు ఎస్‌సి, ఎస్‌టి, బిసి , మైనారిటీలు . నేడు ప్రజాస్వామిక ప్రక్రియలో ప్రతి రాజకీయ పార్టీ అధికారం పొందడానికి ఓటు అనే మూలధారం ఉంది. ఎన్నికలలో 80 శాతం ఉన్న సామాజిక వర్గంలో ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు సంక్షేమాన్ని విస్మరించారు. బడ్జెట్‌లో భారీ కేటాయింపులు ఉంటున్నాయి కాని అసెంబ్లీకి వచ్చాక వాటిని దారిమళ్లిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా ఇదే తంతు జరుగుతుంది. నేటి సమాజంలో ఆకలి చావులు, ఆత్మహత్యలు ఎందుకు ఉంటున్నాయి? పిల్లలను ఎందుకు అమ్ముకుంటున్నారో ఆలోచించాలి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల యొక్క సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం చెబుతుంది. బడ్జెట్‌లో రు.81 వేల కోట్లు భారీ అంకెలు ఇందుకు ఉదాహరణ. మా సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు ఎస్‌సి విద్యార్థుల స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి ఆర్థికమంత్రిగారిని రు.600 కోట్లు అడిగితే బడ్జెట్‌లో రు.455కోట్లు మాత్రమే కేటాయించారు. బిసి విద్యార్థులకు ఫీజుల గురించి

రు.500 కోట్లు మంత్రిగారిని అడిగితే బడ్జెట్‌లో రు.214 కోట్లు కేటాయించారు. సగానికి సగం నిధులు విద్యార్థుల స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదు.
మ.1-00

మిగిలిన నిధులు ఎప్పటిలోగా కేటాయిస్తారని, ప్రభుత్వం ఆ విషయం గురించి ఆలోచించాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ఉన్న కోటీ ఇరవై లక్షల మంది దళితుల్లో సుమారు ఎనిమిది లక్షల మంది దళితులకు త్రాగునీరు అందుబాటులో లేదు. మూడు కోట్ల మంది బీసీలకు త్రాగునీరు లేదు. సముద్ర తీర ప్రాంతాలలో నివసించే బెస్తవారికి, గిరిజన ప్రాంతాలలోని గిరిజనులకు త్రాగునీటి సదుపాయం అందడంలేదు.

గత రెండు సంవత్సరాలలో విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో కలుషితమైన నీరు లేక, సరైన తిండి లేక వేలాది మంది గిరిజనులు వ్యాధులకు గురై చనిపోయారని, ఇందుకు గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వాలే బాధ్యత వహించాలని జాతీయ మానవ హక్కుల కమీషన్ గత ప్రభుత్వాన్ని, ప్రస్తుత ప్రభుత్వాన్ని కూడా తప్పు పట్టడం జరిగింది. అయినా సరే ప్రభుత్వం తాత్కాలిక చర్యలు చేపట్టిందే కానీ ఆ సమస్యల పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టడం జరగలేదు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారు తీసుకొన్న తాత్కాలిక చర్యలలో ఆకలితో చనిపోతున్న గిరిజనులను ఆదుకోవలసిన అవసరముందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చినప్పుడు ఆరు వేల టన్నుల బియ్యం మంజూరు చేయడం జరిగింది. ఆ విషయంలో వారికి గతంలోనే ధన్యవాదాలు తెలియజేశాను. ఇప్పుడు కూడా మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ ఈ సహాయం సరిపోదు. ఈ రకంగా తాత్కాలికంగా ఆదుకోవడం కాకుండా ఆ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఈ రకమైన చర్యలు ఉపయోగపడవని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

జలయజ్ఞానికి అధిక భాగం నిధులు బడ్జెట్‌లో కేటాయించిన ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు త్రాగునీరుకోసం నిధులు ఎందుకు కేటాయించలేదు? ఇది పక్షపాతం కాదా? కనీస సదుపాయాలను విస్మరించడమంటే మానవ హక్కులను కాలరాయడమే. ప్రతి మనిషికి రాజ్యాంగం జీవించే హక్కు ఇచ్చింది. త్రాగునీరు ఇవ్వకపోవడంవలన వ్యాధులు ప్రబలి చనిపోవడం జరుగుతుంది. ప్రజల జీవించే హక్కును కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కనుక ప్రభుత్వం ఆ దిశలో ఆలోచించి త్రాగునీటికి సంబంధించి సరిపడినన్ని నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సమగ్రమైన అభివృద్ధి కోసం వీరిని సామాజికంగా, ఆర్థికంగా మిగతా వర్గాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఎస్సీ కార్పోరేషన్, ఎస్టీలు ఉత్పత్తిచేసిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఎస్టీ కార్పోరేషన్, ఐటీడీఏలను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సంస్థలద్వారా వ్యవసాయం చేసుకోవడానికి ఎద్దులు కొనుగోలు చేసుకోవడానికి, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి రుణ సదుపాయం, వారికి మౌలిక సదుపాయాలు, విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించడానికి రుణ సదుపాయం పొందడానికి ఈ సంస్థల ద్వారా కొన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేవి. ఇప్పటిదాకా ఈ కార్పోరేషన్‌కు సంబంధించిన పనులు చూసినట్లయితే, పరిశీలించినట్లయితే కొంత కాలంగా ఈ కార్పోరేషన్‌లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలేదు. ఆ సంస్థలకు ప్రభుత్వం నుంచి నిధులు రావడంలేదు. విద్యార్థులు రుణంకోసం వెళితే నిధులు లేవంటున్నారు, వ్యవసాయం చేసుకోడానికి ఎదులు కొనుగోలు చేసుకోడానికి రుణంకోసం వెళితే నిధులు లేవంటున్నారు. గిరిజనులకు త్రాగునీటి సదుపాయం కల్పించడానికి కూడా

నిధులు లేవంటున్నారు. ఈ విధంగా నిధులు లేకుండా ఈ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ఏవిధంగా కృషి చేస్తుందని, వీరిని ఆర్థికంగా ఏ విధంగా అభివృద్ధి చేస్తారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

(బెల్)

అందుకు ప్రభుత్వం ఏజెన్సీ ప్రాతిపదికగా ప్రత్యేకంగా ఈ సంస్థలకు నిధులు కేటాయించవలసిన అవసరముంది. గిరిజన సంక్షేమ రంగాన్ని పరిశీలించినట్లయితే 1994 నుంచి 2004 వరకు ఐపాడ్ పథకం కింద 85 కోట్ల రూపాయలు , పనికి ఆహార పథకంకింద ఇరవై కోట్ల రూపాయలు మంజూరు చేశారు. దీనిలో రహదారుల సదుపాయాలు కల్పించడం, త్రాగునీటి సదుపాయం కల్పించడం జరిగింది.

తరువాత గృహనిర్మాణానికి సంబంధించి గానీ, తోటల పెంపకంగానీ చేయడం జరిగింది. అదే విధంగా ఐటీడీఏల పరిస్థితిగానీ, గిరిజనులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఏర్పాటుచేసిన జీసీసీకి సంబంధించిన పరిస్థితులను పరిశీలిస్తే గిరిజనుల పేదరికాన్ని నిర్మూలించడానికి, గిరిజనులకు ఆదుకోడానికి ఏర్పాటుచేసిన ఈ కార్పోరేషన్లు, ఐటీడీఏలు నిధుల సమస్యతో బాధపడుతున్నాయి. ఈ సంస్థలే నిధులు లేక పేదరికంతో బాధపడుతున్నాయి, ఇక పేదరికంలో ఉన్న గిరిజన ప్రజలను ఏవిధంగా ఆదుకుంటున్నాయో ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరముంది.

ఛైర్మన్: త్వరగా పూర్తి చేయండి.

శ్రీ ఎల్.రాజారావు: అధ్యక్షా, ఐదు నిమిషాలలో పూర్తి చేస్తాను. గిరిజన ప్రాంతాల అభివృద్ధికై ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిపెట్టి ఐటీడీఏలకు ప్రతి సంవత్సరం పది కోట్ల రూపాయల చొప్పున నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ప్రతి ఐటీడీఏకు పది కోట్ల రూపాయలు చొప్పున ప్రత్యేక నిధులు కేటాయించని పక్షంలో ఆయా ప్రాంతాల్లో పనిచేసే అధికారులు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించడం సాధ్యం కాదు.

(బెల్)

ఈవిధంగా ఎస్టీ కాంపొనెంట్ ప్లాన్ ప్రకారం నిధులు కేటాయించాలి. అందుకు నోడల్ ఏజెన్సీని కూడా ఏర్పాటుచేయవలసిన అవసరముంది. గిరిజన ప్రాంతాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు అధికంగా నివసించే ప్రాంతాల్లో జాతీయ గ్రామీ ఉపాధి హామీ పథకం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాను.

మ.1-10

అధ్యక్షా, విద్యకు సంబంధించి గిరిజన ప్రాంతాలలోని పరిస్థితులను పరిశీలించినట్లయితే వంద మంది విద్యార్థులకోసం నిర్మించిన భవనాలలోనే ఈ రోజుకు కూడా హాస్టల్‌ను కూడా నడిపిస్తున్నారు. వంద మందికి నిర్మించిన భవనాలలోనే కళాశాలలు కూడా నడుపుతున్నారు. ఈ విధమైన కారణాల వలన ఒక్కో సెక్షన్‌లో 200 మంది విద్యార్థులు ఉంటున్నారు. వారికి అదనపు గదులు నిర్మించవలసిన అవసరముంది, అదనపు సిబ్బందిని నియమించవలసిన అవసరముంది. ఈ విధంగా విద్యకు సంబంధించి కనీసం సమీక్షించే పరిస్థితి కూడా లేదు. రోజు రోజుకూ విద్య పట్ల ఈ వర్గాలలో ఆసక్తి పెరిగి పాఠశాలల్లో, కళాశాలల్లో ప్రవేశం పొందే విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నది. దానికి అనుగుణంగా అదనపు వసతులు, భవనాలు, సిబ్బందిని నియమించవలసిన

అవసరముంది. హాస్టళ్లలో పనిచేస్తున్న పనివారు ఎన్నో సంవత్సరాలుగా దినసరి వేతనం మీద పనిచేస్తున్నారు. నలుగురు చేయవలసిన పనిని ఇద్దరితోనే చేపిస్తున్నారు. అయినా వారిని డెయిలీ వేజ్ వర్కర్స్‌గానే ఉంచుతున్నారు కానీ పర్మినెంట్ చేయడంలేదు.

(బెల్)

పాఠశాలల్లో గిరిజన విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతుంది కాబట్టి ఆశ్రమ పాఠశాలలను కొత్తగా ఏర్పాటుచేయవలసిన అవసరముంది. అందుకు తగిన విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించవలసిన అవసరముంది. అదే విధంగా ఉన్నత విద్య అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులకు ఐటీడీఏ ద్వారా గానీ, బ్యాంకులద్వారా గానీ రుణ సదుపాయం కల్పించవలసిన అవసరముంది. అందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. ఆ నిధులను ఐటీడీఏలకు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఛైర్మన్: రాజారావు గారూ, త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీ ఎల్.రాజారావు: అధ్యక్షా, ఇక త్రాగునీరు, సాగునీరుకు సంబంధించి గత బడ్జెట్‌లో 5 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని బడ్జెట్‌లో చూపించారు కానీ నిధులు విడుదల చేసింది కేవలం మూడు కోట్ల రూపాయలు మాత్రమే. తుపానులు, వర్షాల వల్ల చెక్‌డ్యామ్‌లు కొట్టుకపోయాయి. కావున కొత్త చెక్ డ్యాంలు నిర్మించవలసిన అవసరముంది. కానీ నిధులు లేకపోవడంవలన పనులు మాత్రం జరగడంలేదు. చెక్‌డ్యాంల నిర్మాణం జరగడంలేదు, పాత చెక్‌డ్యాంలకు మరమ్మతులు నిర్వహించడంలేదు. సాగునీటి రంగానికి ఇప్పుడు ప్రభుత్వం పదమూడు వేల కోట్ల రూపాయలు కేటాయించింది. కానీ గిరిజన ప్రాంతాలలో సాగునీటికి సంబంధించి నిధులు కేటాయించడంలో ప్రభుత్వం ఎందుకు వివక్ష చూపుతుందని నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

(బెల్)

ముఖ్యమంత్రిగారు సభలో సమాధానంగా గిరిజన ప్రాంతాలలో సాగునీటికి సంబంధించి 102 కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నామని సభలో హామీ ఇచ్చారు. వారి హామీ ప్రకారం పాడేరు ఐటీడీఏకు సంబంధించి పదహారు కోట్ల రూపాయలు విడుదల చేసన్నామని చెబుతూ ఒక జీవో అయితే విడుదల చేశారు గానీ, నిధులు మాత్రం మూడు కోట్ల రూపాయలే విడుదల చేశారు. ఈ కారణంగా ఆ ప్రాంతాల్లో త్రాగునీటి సదుపాయంలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కలుషితమైన నీరు తాగి గిరిజనులు అనారోగ్యానికి గురై చనిపోతున్నారు.

రహదారులకు సంబంధించి ప్రభుత్వం కొన్ని నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ గతంలో ఉన్న ఏజెన్సీ అలవెన్స్‌ను రద్దుచేయడంతో కాంట్రాక్టర్లు టెండర్లు వేసి పనులు చేపట్టడంలో వెనక్కు తగ్గుతున్నారు. టెండర్లు వేయడానికి గతంలో కాంట్రాక్టర్లు ముందుకు వచ్చేవారు. ఏజెన్సీ అలవెన్స్ రద్దు చేయడంతో కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడంలేదు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులు కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో నిధులు కూడా ఖర్చు కావడంలేదు. అందువలన గిరిజన ప్రాంతాల్లో రహదారి సదుపాయల కల్పన అందుబాటులోకి రాలేదు. కానీ ముఖ్యమంత్రిగారు మూడు సంవత్సరాలలో పంచాయతీ ప్రధాన

కేంద్రాలను కలుపుతూ తారు రోడ్డు నిర్మాస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటిదాకా పంచాయతీ ప్రధాన కేంద్రాలు కలుపుతూ తారు రోడ్డు వేయలేదు.

దీనికి సంబంధించి 25 శాతం ఏజెన్సీ అలవెన్సును పునరుద్ధరించాలి. గతంలో విశాఖపట్టణంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రిగారు అలవెన్స్‌కు సంబంధించిన సమస్యను శాసనసభ దృష్టికి తెమ్మని సలహా ఇచ్చారు. కావున ఈరోజు ఈ అంశాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. ఏజెన్సీ అలవెన్స్‌ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రహదారుల సౌకర్యం గిరిజన ప్రాంతాల్లో కల్పించాలి. కేటాయించిన నిధులు ఖర్చు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఛైర్మన్‌ః త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీ ఎల్.రాజారావుః ఇక హౌసింగ్‌కు సంబంధించిన పథకం చాలా మంచిది. మంచి ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. కానీ ఇప్పుడు ఇస్తున్న యూనిట్ కాస్ట్ సరిపోదు. సిమెంట్ ధర పెరగడం, తాపీ మేస్త్రీ కూలీ రేట్లు పెరగడంవలన గృహనిర్మాణ వ్యయం పెరిగింది. ఇందువల్ల యూనిట్ కాస్ట్ ఇరవై ఐదు వేల రూపాయల నుంచి యాభై వేల రూపాయలకు పెంచినట్లయితే బాగుంటుంది. కానీ, .............

( మైక్ కట్ చేయబడింది )

ఛైర్మన్‌ః రాజారావుగారూ మీరు చాలా సమయం మాట్లాడారు, దయచేసి కూర్చోండి. సుజాత గారూ మీరు మాట్లాడండి.

శ్రీమతి పి. సుజాత (ఆచంట)ః అధ్యక్షా, మొదటిసారి బడ్జెట్ డిమాండ్స్‌పై మాట్లాడడానికి ఉదార స్వభావంతో అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసన్నా ను. అదే విధంగా తగినంత సమయం కూడా కేటాయించాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఆర్థిక సంస్కరణల పర్వం మొదలైన తరువాత భారతదేశంలో గానీ, మన రాష్ట్రంలోగానీ ప్రతి సంవత్సరం గత సంవత్సరం కంటె ఆదాయ వనరులు పెరుగుతుంటాయి. దానికిఅనుగుణంగానే మనం నిధుల కేటాయింపులు చేసుకోవడం జరుగుతోంది. ఎప్పుడైతే వృద్ధి చెందిన సంపదను వెనుకబడిన ప్రజలకు కానివ్వండి, మధ్యతరగతి ప్రజలకు కానివ్వండి అందించడానికి ఆయా ప్రభుత్వాలు కృషి చేస్తాయో, చొరవ చూపుతాయో అక్కడే పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చూసినట్లయితే ఆర్థిక సంస్కరణలు మానవీయ కోణంలో అమలుచేసి తద్వారా పెరిగిన ఆదాయ వనరులను పేదలకు అందించడంలో దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా చేయలేని పనిని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గౌరవ చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆదాయవనరులు పెంచడం జరిగింది. అదే విధంగా సంక్షేమ రంగంలో కూడా అత్యధికంగా నిధులు కేటాయించి ఖర్చు చేసిన ఘనత, కేటాయించడంలోనే కాదు ఖర్చు చేయడంలోనూ గత ప్రభుత్వం ముందంజలో ఉన్నదని ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా 2004లో ప్రజలకు అనేక వాగ్దా నాలు చేసి ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ రంగానికి క్షామం లేకుండా చేసి సంక్షోభంలో పడవేసిన పరిస్థితి ఎంతో శోచనీయం. రాష్ట్ర జనాభాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజానీకం 84 శాతంవరకు

ఉన్నారు. కానీ వారికి న్యాయంగా లభించవలసిన ఆర్థిక, సామాజిక, రాజకీయ ఫలాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ఏవిధంగా నిర్లక్ష్యానికి గురిచేస్తున్నదో అర్థమవుతుంది.
మ. 1.20

అదే విధంగా వెల్ఫేర్‌లో 6 ఐటెమ్స్ ఉన్నాయి. చాలా కవర్ అవ్వలేదు కాబట్టి ఒకొక్క రంగానికి సమయం ఇవ్వాలని తెలియజేస్తున్నాను. సోషల్ వెల్ఫేర్ తీసుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడు సంవత్సరాల కాలంలో సాంఘిక సంక్షేమ శాఖ బడ్జెట్‌లో ఇప్పటివరకూ 1225 కోట్ల రూపాయల కోత విధించడం జరిగింది. 2004-05లో చూస్తే 116 కోట్ల రూపాయలు కోత విధించడం జరిగింది. 2005-06లో చూస్తే 407 కోట్ల రూపాయల కోత విధించడం జరిగింది. ఇది నాల్గవ బడ్జెట్. ఈ అబివృద్ధికి కేటాయించిన నిధులు ఎన్ని ఉన్నాయి? అసలు ఉన్నాయా, ఉంటే ఆ నిధులు విడుదల చేసే ఉద్దేశ్యం ఉందా, విడుదల చేస్తామనే హామి ప్రజలకు ఇస్తారా లేక ఇంకా ప్రజలను మోసం చేసుకుంటూపోతారా అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ విషయంలో 2005లో కేంద్రం నుండి 253.16 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు పంపితే 94.35 కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చెయ్యడం జరిగింది. అంటే 158.81 కోట్లు కోత పడింది. ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా? అదే విధంగా 2006-07లో 292 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు పంపించారు. ఇప్పటివరకా 18.14 కోట్లు మాత్రమే విడుదల చెయ్యడం జరిగింది. ఇంకా 273.86 కోట్ల రూపాయలు రావలసి ఉంది. ప్రభుత్వ వైఖరి చూస్తుంటే ఈ మొత్తం వచ్చే అవకాశాలు కనపడడం లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఎస్.సి, ఎస్.టి, బి.సి విద్యార్థులు చదువుకోలేకపోతున్నారు, వారికి తినడానికి తిండి ఉండడం లేదు, ఉండడానికి సరైన వసతి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. 20 శాతం మెస్ ఛార్జీలు పెంచుతున్నామని చెప్పారు. జూన్, 20, 2006 నుండి పెంచడం జరిగింది. అందుకు కావలసిన నిధులు మాత్రం కేటాయించలేదు. నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసి, చిన్నచూపు చూడడం ఎంత వరకూ న్యాయమని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ విద్యార్థులకు చదువుకునే స్తోమత లేక, తినడానికి తిండి లేక ఉంటున్నారు. మాకు రావలసినవి మాకు ఇవ్వండి అంటే రాళ్లతో కొట్టించారు. ఈ విధంగా నానా రకాలుగా ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సబబని అడుగుతున్నాను.

టి.డి.పి హయాంలో 22 వేల 6 వందల 39 ఎస్.సి, ఎస్.టి బ్యాక్‌లాగ్ పోస్టులుంటే 21 వేల 763 పోస్టులు ఫిలప్ చెయ్యడం జరిగింది. మిగిలినవి కేవలం 926 పోస్టులు మాత్రమే. రాజశేఖర రెడ్డి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 70 వేల బ్యాక్‌లాగ్ పోస్టులున్నాయని అన్నారు. మేము అధికారంలోకి వస్తే ఆరు నెలలోనే ఈ పోస్టులను ఫిలప్ చేస్తామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉననప్పుడు ఆ విధంగా చెప్పిన గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారంలోకి రాగానే ఆ పోస్టులను ఫిలప్ చెయ్యకుండా వారిని విస్మరించడం ఎంతవరకూ సమంజసం అని అడుగుతున్నాను. ఫిబ్రవరి 1, 2007న వెల్ఫేర్ మీటింగ్‌లో ఎస్.సి పోస్టులు 687 వేకెన్సీలున్నాయని, 1374 ఎస్.టి పోస్టులున్నాయని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వేల పోస్టులన్నారు, అధికారంలోకి రాగానే పోస్టులు తగ్గిపోయాయి, పోస్టులను ఫిలప్ చెయ్యడం కూడా తగ్గిపోయింది. ఇది ఎంతవరకూ న్యాయమని అడుగుతున్నాను. ఇందిర ప్రభ అని ఆర్భాటంగా మొదలు పెట్టారు. ఎవరికి ఇస్తున్నారో అర్థం కావడం లేదు. ఇచ్చిన వారికే ఇస్తున్నారు అది కూడా రికమండేషన్ మీద ఇస్తున్నారు. ఇందిర పగ లాగ చేస్తున్నారు. ప్రజల మీద పగ తీర్చుకునేలా ఈ ప్రభను పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినతరువాత ఎస్.సి, ఎస్.టి కమీషన్‌ను నిర్వీర్యం చేసింది అనడంలో ఏమాత్రం

సందేహం లేదు. ఎస్.సి, ఎస్.టిలకు రావలసిన స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్, ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులు ఏవైతే ఉన్నాయో ఆ నిధులు ఎస్.సి, ఎస్.టిలకు ఇవ్వకుండా మళ్లించారు. వారు చాలా వెనుకబడి ఉన్నారు. వారు ఏ పని చెయ్యాలన్నా జిల్లాలో ఒక్క గ్రాంటు కూడా లేదని అంటున్నారు. ఈ నిధులను వేరే వాటికి మళ్లించారు. ఇది ఎంతవరకూ న్యాయం అని అడుగుతున్నాను. దీనికి 26 జి.ఒ ఇవ్వడం జరిగింది. 16.2 పర్సెంట్ నిధులు ఎస్.సి.పి క్రింద 6.59 శాతం నిధులు ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద అన్ని ప్రభుత్వ శాఖాలకు కేటాయించాలని జి.ఒ.నెం.17 విడుదల చేసారు. ఈ జి.ఒలు ఏమవుతున్నాయి, ఎవరికి వెళ్తున్నాయో, ఏమి చేస్తున్నారో ఎవరికీ తెలియడం లే దు. స్టేట్‌మెంట్స్ మాత్రం వస్తున్నాయి. ఎస్.సి, ఎస్.టి నిధులు ఏవైతే ఉన్నాయో అవి ఇచ్చే ఆలోచన ఏదైనా ఉందా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. గతంలో స్వర్గీయ ఎన్.టి. రామారావు గారి హయాంలో 1983లో రెసిడెన్షియల్ స్కూల్స్ స్థాపించడం జరిగింది. ఈ పాఠశాలలను ఆదర్శంగా తీసుకొని కేంద్రప్రభుత్వం నవోదయ స్కూల్స్‌ను స్టార్ట్ చెయ్యడం జరిగింది. టి.డి.పి హయాంలో 294 ఎస్.సి రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలలో కేవలం రెండు స్కూల్స్ మాత్రమే ప్రారంభించడం జరిగింది. ఎస్.సి, ఎస్.టిలకు ఇంకేమి న్యాయం చేస్తారు? వీళ్ల చేసే పనుల వల్ల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు స్టాప్ అయిపోయాయి. ఎస్.సి కార్పొరేషన్‌కి రావలసిన స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్2005-06 సంవత్సరానికి రావలసిన నిధులు 44.56 కోట్లు రావాలి. 2006-07 సంవత్సరానికి 63 కోట్ల రూపాయలు విడుదల కాలేదు. దీనివల్ల ఆర్థికాభివృద్ధి ఎట్లా మెరుగుపడుతుంది? ఇది నిర్లక్ష్యం కాదా అని అడుగుతున్నాను. కేంద్రం నుండి నిధులు రాబట్టుకోలేకపోతున్నారు. రాష్ట్రంలో పేద విద్యార్థుల కోసం 220 కోట్ల రూపాయలతో 120 సమీకృత సంక్షేమ వసతి గృహాలు ప్రారంభిస్తామని ఆర్భాటంగా చెప్పారు. దానికి అసలు శ్రీకారం ఉందా అని అడుగుతున్నాను. మొత్తానికి కారం పెడుతున్నారు, శ్రీకారంలో సున్నా చుట్టేస్తున్నారు. ఇది ఎంత వరకూ న్యాయం అని అడుగుతున్నాను.

అధ్యక్షా, గిరిజన సంక్షేమంలో కోత. 2005-06 సంవత్సరంలో గిరిజన సంక్షేమ శాఖకు 203.57 కోట్ల నిధులు కోత విధించారు. గత మూడేళ్లుగా కేంద్రం నుండి విడుదలైన 86 కోట్లు రాష్ట్రం విడుదల చెయ్యడం లేదు. దీనికి కారణం ఏమిటి? గిరిజనులని చిన్న చూపా! అక్కడ నుండి రిలీజ్ అవుతున్నాయి కాని వీళ్ల ఇవ్వడం లేదు. పేద ప్రజలకు సరైన న్యాయం జరగడం లేదు. ఐ.టి.డి.ఎలకు నిధులు అందించడం లేదు. ఎస్.సి హాస్టల్స్ కనీసం దుప్పట్లు కూడా లేవు. ఐ.టి పార్క్స్ పేరుతో వాళ్ల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోంది. జి.ఒ. 76 పేరుతో గిరిజనులకు అందవలసిన 50 పర్సెంట్ నుండి 20 పర్సెంట్ మార్జిన్ మనీ కూడా అందడం లేదు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు అనారోగ్యం పాలవుతున్నారు. సరైన వసతులు లేక 70 పర్సెంట్ మలేరియా వ్యాధితో చనిపోతున్నారు. వీళ్లకు సరైన న్యాయం చెయ్యకపోతే ఎట్లా? ఎన్నికల ముందు, ఎస్.సి, ఎస్.టిలకు వేల పోస్టులు భర్తీ చేస్తామని అన్నారు. అది కూడా ఏమీ లేదు. ఈ విధంగా ఎస్.టిలను కూడా మోసం చేస్తున్నారు. మైనారిటీల విషయానికి వస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మైనారిటీల సంఖ్య చాలా కుంటుపడింది. 5 శాతం రిజర్వేషన్లని అన్నారు. గౌరవనీయ చంద్రబాబు నాయుడు గారు మూడు శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పారు. రాజ్యాంగ బద్ధంగా ఆయన చెప్పడం జరిగింది, ప్రజలకు కూడా అర్థం అయ్యింది. మోసపూరితమైన, రాజ్యాంగ విరుద్ధమైన ప్రకటనలు చేసారు. 5 పర్సెంట్ రిజర్వేషన్స్ ఇస్తామని చెప్పారు. ఇది అమలు కాని వాగ్దానం కాబట్టి ఆ విధంగా మైనారిటీలను విస్మరించడం జరిగింది.

అధ్యక్షా, మహిళల ఓట్లు గడించారు. అట్లాంటి మహిళా సంక్షేమానికి చాలా అన్యాయం చేస్తున్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం లేదు. వంద రూపాయల సబ్సిడీ ఇస్తాము గ్యాస్ సిలెండర్‌కి అని లెటర్స్

కూడా రాయడం జరిగింది. సబ్సిడీ లేదు. ఇష్టంవచ్చినట్లు గ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతున్నారు. డ్వాక్రాను కూడా చాలా నిర్వీర్యం చేసారు. మేము ఇచ్చే రివాల్వింగ్ ఫండ్‌ను కూడా ఆపేయడం జరిగింది. పావాలా వడ్డీకి రుణాలు కూడా అదే విధంగా ఉంది. అది చాలా గందరగోళంగా ఉంది. అసలు వాళ్లు ఇస్తున్నారో, ఇవ్వడం లేదో తెలియదు. ప్రకటనులు చూస్తే మాత్రం ఆర్భాటంగా ఉంటున్నాయి. ఎన్నికల మ్యానిఫెస్టోలో చూస్తే, మద్యపాన నిషేధం అన్నారు. ఎక్కడ చూసినా ఇంటికొక మద్యం షాపు, బెల్టుషాపులు ఇచ్చినట్లు ఇచ్చేసి మహిళా అధికారిత లేకుండా అణగదొక్కాలని చూస్తున్నారు. వికలాంగుల సంక్షేమాన్ని కూడా విస్మరించారు. గత మూడేళ్లుగా చూస్తే, వికలాంగులకు ఏర్పాటు చేసినహాస్టల్స్‌లో మెస్ ఛార్జీలు పెంచలేదు. నాసిరకం భోజనం పెడుతున్నారు. వాళ్లను చిన్నచూపు చూస్తున్నారు. వికలాంగుల ఉద్యోగాలు కూడా భర్తీ చెయ్యడం లేదు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ వికలాంగులను కూడా వదిలి పెట్టడం లేదు. ఇది ఎంతవరకూ సబబని అడుగుతున్నాను. అదే విధంగా హౌసింగ్ విషయానికొస్తే టి.డి.పి హయాంలో ఎన్.టి.రామారావు గారు పేదవాడికి కనీసావసరాలైన కూడు, గుడ్డ అందించాలనే ఉద్దేశ్యంతో ఆనాడు పని చేసారు. ఈ సంక్షేమ కార్యక్రమాలలో గృహనిర్మాణం ఒకటి. అదే ఉద్దేశ్యంతో ఆయన పక్కా గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 38 లక్షల 29 వేల 777 గృహాలు నిర్మించారు. గౌరవనీయులైన చంద్రబాబు నాయుడు గారి 9 సంవత్సరాల పాలనలో ....

9 సంవత్సరాలంటే వారు బాధపడవచ్చు. ఈర్ష్యతో తట్టుకోలేకపోతున్నారు. 8 సంవత్సరాల 8 మాసాల 13 రోజులు. ఈ కాలంలో 30 లక్షల 15 వేల 821 ఇళ్లు నిర్మించడం జరిగింది. ఇంత అత్యధికంగా దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని లక్షల ఇళ్లు నిర్మించలేదు. అత్యున్నతంగా తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్మిస్తే వరుసగా హడ్కో నుండి విశిష్ట నిర్వహణ అవార్డు ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ పథకమని ఆర్భాటంగా పెట్టారు. అబివృద్ధి అనేది మరచిపోండి, మీకంతా సుఖమే అని గ్రామాలలో నమ్మబలికి మోసం చేసారు. 2005-06 లో ఇందిరమ్మ హౌసింగ్‌లో ఎంతవరకూ న్యాయం చేశారు, ప్రజలకిచ్చిన హామీలను ఎంతవరకూ నెరవేర్చారని అడుగుతున్నాను. 2005,2006 రెండు సంవత్సరాలలో 12 లక్షల ఇళ్లు నిర్మించామని ప్రజలకు చెబుతున్నారు. కాని, ఈ రెండు సంవత్సరాలలో వీళ్లు నిర్మించిన ఇళ్లు 7 లక్షల 21 వేల 774 మాత్రమే. మిగిలిన 4 లక్షల 78 వేల 260 గృహాలు స్పిల్ ఓవర్ గృహాలు. 2006-07 సంవత్సరంలో ఇది చేపట్టడం జరిగింది. 2005-06 సంవత్సరంలో ఈ హౌసింగ్‌కు కేటాయించిన నిధులు చూస్తే 237.67 కోట్ల మేరకు కోత విధించినట్లు క్యాగ్ నివేదిక స్పష్టం చేస్తుంది.

మ 1.30

చైర్మన్:- కంప్లీట్ చేయండి.

శ్రీమతి పి. సుజాత:- వాస్తవాలు మాట్లాడుతున్నాము సార్. సమయం ఇవ్వండి. అధ్యక్షా, 2006-2007 సంవత్సరంలో ఇందిరమ్మ ఫేజ్ 1 లో ఆదర్శ గ్రామాలు చూస్తే అక్కడ 9 ఐటెమ్స్ పెట్టారు. ఆ 9 – ఐటెమ్స్‌లో కూడా ఆదర్శ గ్రామాలలో వారు చేసింది ఏమంటే వారికి కావలసిన వారికే పెన్షన్స్ ఇచ్చుకున్నారు. ఇళ్ల పట్టాలు కూడా ఎంతోమంది భూస్వాములు ఆక్రమించుకుంటే అవన్ని తీసుకోకుండా పేదల దగ్గర ఏమైనా ఉంటే తీసుకుని వాటినే పట్టాల క్రింద విడగొట్టి ఇచ్చేస్తున్నారు. దేశానికి వెన్నెముక రైతు అంటాము. రైతులు కుప్పలు నూర్చుకుంటారు. కుప్పలు నూర్చుకుంటున్న వాటిని కూడా విడగొట్టి సైట్స్‌గా ఇచ్చేస్తున్నారు. అలాట ప్పుడు రైతులు కుప్పలు ఎక్కడ నూర్చుకుంటారు? భూస్వాముల దగ్గర నుంచీ మొదలు పెడితే ఎక్కడైనా

పనికి రాని భూమి ఉంటే దానిని పేదలకు ఇచ్చివేస్తున్నారు. అది ఎంతవరకు న్యాయం? ఇళ్లు ఎలా కట్టు కుంటారు? హౌసింగ్‌కు కూడా రు.33050 లు ఇస్తున్నారు. అది కూడా చాలా బోగస్. ప్రజలకు ఇళ్లు ఊరికినే కట్టిస్తున్నామన్నట్లు చెబుతున్నారు. కానీ ప్రజలకు తెలియదు ఇది డబ్బులు కట్టాలి అన్న విషయం. ప్రజ లందరూ కూడా ఫ్రీగా కట్టించి ఇచ్చివేస్తున్నారు అనుకుంటున్నారు. సిమెంట్ కొరత. ఐరన్ కొరత. ఇళ్లు మొదలు పెట్టినప్పుడు వాళ్ల దగ్గరకు వెళ్లి బ్రతిమలాడుతున్నారు. తరువాత వారు ఏదో ఒక రకంగా అప్పు తెచ్చుకుని చేసుకుంటూ ఉంటే తరువాత వారిని పట్టించుకోవడం లేదు. ఇదేనా అధ్యక్షా ఆదర్శంగా తీసుకు నేది?

చైర్మన్:- కూర్చోండమ్మా.

శ్రీమతి పి. సుజాత:- కాంగ్రెస్ ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి మాటలకు, చేతలకు ఎక్కడా పొంతన కనిపించడం లేదు. అదే విధంగా ఆదర్శ గ్రామాలు ఫేజ్-2 అన్నారు. అది ఎంత దారుణం అంటే ఎవ రికీ తెలియకుండా వారి ఇష్టం వచ్చినట్లుగా వేసేసుకుంటున్నారు. ఆ కమిటీలు కూడా ఎమ్.ఎల్.ఏలకు సంబంధం లేదు. ప్రజాప్రతినిధులకు, లోకల్ బాడీస్‌తో సంబంధం లేదు. అంతా వాళ్ల వాళ్లతోనే కమిటీలు వేసు కుంటున్నారు? ఇదెక్కడి న్యాయం? ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు అవకాశం లేకుండా వారి కార్యకర్తలతోనే చేసుకుంటున్నారు. ఎంత దారుణం? ఆ విధంగా ఆదర్శ గ్రామాలలో కూడా చాలా ఛీటింగ్ చేసి అంతా మోసపూరితంగా చేసి ప్రజలను మభ్య పెడుతున్నారు. ప్రజలను అప్పుల పాలు చేసి నష్టాల ఊబిలో కూరుకుపోయేలా చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

చైర్మన్:- కూర్చోండమ్మా. దయచేసి కూర్చోండమ్మా. Reply by the Minister for Rural Development and B.C. Welfare.

*(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచీ సుజాత గారికి ఇంకా కొంత సమయం ఇవ్వాలని డిమాండ్ చేయసా గారు)*

చాలా సమయం ఇచ్చాను. కూర్చోండి. మీరు కన్‌క్లూడ్ చేస్తాను అంటే సమయం ఇస్తాను. కన్‌క్లూడ్ చేయండి.

శ్రీమతి పి. సుజాత:- కన్‌క్లూడ్ చేస్తాను. కేంద్రం నుంచీ రు.80 వేల చొప్పున ఇవ్వడానికి ముందుకు వచ్చింది. రు.60 వేలు సబ్సిడీ, రు.8000 బ్యాంక్ రుణం, రు.8000 లబ్ధిదారుడు ఇచ్చుకోవాలి. ఈ పథకంలో ఎస్.సి., ఎస్.టి., బి.సి లకు వర్తిస్తుంది. ఈ పథకాన్ని అమలు చేయకుండా ప్రభుత్వం మోకాలడ్డుతోంది. ఇవ్వ డానికి వీలు లేదు అంటున్నారు. రు.80 వేలు వచ్చిన దానిని రు. 40, 40 వేలు చేసి దానిని సరిచేసుకుందాము అన్నట్లు చెప్పి దానికి మోకాలడ్డుతున్నారు. కేంద్రం నుంచి రు.80 వేలు వచ్చేలాగా ఆమోదం పొందాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇతర రాష్ట్రాలలో హౌసింగ్ కాస్ట్ యూనిట్ పెంచి సబ్సిడీ ఎక్కువ పెంచి ప్రజ లకు మేలు చేయాలని చూస్తున్నది. ఈ ప్రభుత్వం సగానికి సగం తగ్గించి ప్రజలు క్రింది స్థాయిలో కి వెళ్లిపోవాలి అట్టడుగుకు వెళ్లిపోవాలి అని చూస్తున్నది. ఇదెంత దారుణం? ఎస్.సిలు అంటే పెద్ద వోటు బ్యాంక్ అని కాంగ్రెస్ వారికి అభిప్రాయం ఉంది. వారినే మీరు చాలా చిన్న చూపు చూస్తున్నారు.

చైర్మన్:- అమ్మా మీరు కన్‌క్లూడ్ చేస్తారా? నేను చేయనా?

శ్రీమతి పి. సుజాత:- ఎస్.సి లకు న్యాయం చేయడం లేదు. హౌసింగ్‌లో కూడా ఎక్కువగా ఎస్.సి లు ఉన్నారు. ఆదర్శ గ్రామాలలో ఐఏపై క్రింద ఇస్తాము అన్నారు. అది కూడా లేదు. ఆర్.హెచ్.పి లు ఇళ్లు ఇస్తు న్నారు. ఇది ఎంతవరకు న్యాయం? ముందేమో ఐ.ఏ.పై ఇళ్లు ఇస్తాము అన్నారు. అవికూడా ఇవ్వలేదు. బి.పి. ఎల్ ఎవరైతే ఉన్నారో వారికి ఐ.ఏ.పై ఇళ్లు ఇస్తాము అన్నారు. అది కూడా ఇవ్వడం లేదు. ఎస్‌సి., ఎస్‌టి., బిసి, మైనారిటీలకు మీరు చేయదలచుకున్నది ఏమిటి? చేస్తామన్నది చేస్తారా, లేదా? లేదూ అంటే మేము చేయము అని డైరెక్ట్‌గా చెప్పండి. కేంద్రం నుంచి తీసుకు రాలేము. మేము ఎవరిది వారికి తినడానికి మాకు సరిపో తుంది. ప్రజలకు మేలు చేసే ఉద్దేశ్యం లేదు అని డైరెక్టుగా చెప్పమనండి. ఎందుకు ప్రజలను మోసం చేయడం?

చైర్మన్:- చాలాసేపు మాట్లాడారు. కూర్చోండి. Reply by the Minister.

(శ్రీమతి పడాల అరుణ శ్రీమతి పి. సుజాతకు కన్‌క్లూడ్ చేయడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేయసా గారు)

సుజాత గారికి 25 నిముషాల టైమ్ ఇచ్చాను. ఇక కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా,

(అంతరాయం)

చైర్మన్:- సుజాత గారూ కూర్చోండి. మీకు 25 మినిట్స్ పైన టైమ్ ఇచ్చాను.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్:- సంబంధించిన అందరు మినిస్టర్లతో సమాధానం ఇప్పిస్తారా?

శ్రీ నోముల నర్సింహయ్య:- సమాధానం రేపు ఇప్పించండి. క్లారిఫికేషన్స్ కూడా కావాలి కదా.

(శ్రీమతి పడాల అరుణ శ్రీమతి పి. సుజాతకు కన్‌క్లూడ్ చేయడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేయసాగారు)

చైర్మన్:- రెండు నిముషాలలో పూర్తి చేస్తారా? పూర్తి చేస్తాను అంటే ఇస్తాను. మినిస్టర్ గారు దయ చేసి కూర్చోండి.

శ్రీమతి పి. సుజాత:- Thank you Sir. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీల కోసం, మహిళల కోసం, వికలాంగుల కోసం నిధులు పెంచి, ఆ పెంచిన నిధులను ఖర్చు చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? లేదా? అదే విధంగా హాస్టల్‌లో ఉంటున్న ఎస్.సి., ఎస్.టి లకు మౌలిక సదుపా యాలు కల్పిస్తారా? మహిళలకు పావలా వడ్డీ అన్నారు. అది వారికి అందడం లేదు. ఇది మాత్రం చాలా మోస

పూరితంగా చేస్తున్నారు. అది కూడా స్పష్టత లేదు. దానికి కూడా స్పష్టత కలుగచేస్తారా, లేదా? అదే విధంగా హౌసింగ్‌లో సిమెంట్ కొరత, ఐరన్ కొరత చాలా ఉంది. సిమెంట్ కాస్ట్ చాలా పెరిగింది. ప్రజలు బేస్‌మెంట్ మీద ఆగిపోయారు. అధికారుల నివేదికలు చాలా తప్పుగా ఉంటున్నాయి. వారిని సస్పెండ్ చేస్తారేమోననే టెన్ష న్‌తో బేసేమెంట్ వేసి, గోడలు కట్టి మిడిల్ రూఫ్ వరకు వేసిన వాటికి కూడా స్టార్ట్ అయ్యాయని లిస్ట్‌లు పంపుతు న్నారు. అదంతా తప్పు. కంప్లీట్ అయిన ఇళ్లు మాత్రం చూడండి. అవి ఎక్కడా లేవు. దయచేసి అవి కంప్లీట్ చేయడానికి సిమెంట్, ఐరన్ మీరు సప్లయ్ చేయాలి. లేకపోతే పేద వారు ఎలా కట్టుకుంటారు? ఎస్.సి., ఎస్.టి. బి.సి లు నట్టేట్లో మునిగిపోయారు. ఆదర్శ గ్రామాల పేర్లు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు. దీనికి పరిష్కారం చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా హృదయ పూర్వక నమస్కారాలు తెలియజేస్తు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా,

శ్రీ నోముల నర్సింహయ్య: బిసి వెల్‌ఫేర్ మినస్టర్ గారు ఒక్కరే కదా సమాధానం చెప్పేది. లేక అంద రూనా?

చైర్మన్:- బిసి వెల్‌ఫేర్ మినిస్టర్ గారు ఒక్కరే.

మ 1.40

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, గత మూడు రోజులుగా వెల్‌ఫేర్ డిమాండ్స్ పైన సుదీర్ఘ చర్చ జరుగుతూ వుంది. బ్యాక్‌వార్డ్ క్లాసెస్ వెల్‌ఫేర్‌కు సంబంధించి ఈరోజు మా ముఖ్యమంత్రి గారి సమక్షంలో జవాబు చెప్పడానికి చాలా గర్వంగా నిలబడి వున్నాను.

( ' అవాస్తవాలు చెప్పడానికి' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

( ' పూర్తి వాస్తవాలు చెబుతున్నారు ' అంటూ శ్రీ పి. శశిధర్ రెడ్డి నుండి కామెంట్స్ )

నేను మాట్లాడేది గౌరవంగా వింటున్న సభ్యుల గౌరవార్థం, అసెంబ్లీ ద్వారా ప్రజల కొరకు. కామెంట్స్ చేసే వారి కొరకు I am not bothered. మేము అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతూ వున్నా , రెండు సంవత్సరాల్లో మేము ప్రగతిని ఎలా సాధించగలిగామో, బడ్జెట్‌పరంగా ఎట్లా పెంచుతూ పోయామో గమనించవలసిందిగా కోరుతున్నాను. వాస్తవాలు, ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ కనబడే విధంగా మనం వ్యవహారం చేస్తున్నాము. ఒక్కసారి మనం బడ్జెట్ ఎలకేషన్స్ గమనించినట్లయితే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. బడ్జెట్ ఎలకేషన్ 1997-98 సంవత్సరంలొ రు. 149 కోట్లు కాగా ఎక్స్‌పెండిచర్ రు. 128 కోట్లు. 1998-99 సంవత్సరంలో ఎలకేషన్ రు. 158 కోట్లు కాగా ఎక్స్‌పెండిచర్ రు. 154 కోట్లు. 1999-2000 సంవత్సరంలో ఎలకేషన్ రు.288 కోట్లు కాగా ఎక్స్‌పెండిచర్ రు. 229 కోట్లు. 1999-2000 ఎలక్షన్ యియర్. 2000-01 సంవత్సరంలో బడ్జెట్ ఎలకేషన్ రు. 283.45 కోట్లు కాగా ఎక్స్‌పెండిచర్ రు. 218 కోట్లు. 2001-02 సంవత్సరంలో ఎలకేషన్ రు. 294.75 కోట్లు కాగా ఎక్స్‌పెండిచర్ రు. 227 కోట్లు. 2002-03 సంవత్సరంలో బడ్జెట్ ఫర్‌దర్‌గా తగ్గించి రు. 256.86 కోట్లు ఎలకేట్ చేయగా ఖర్చు రు. 250 కోట్లు. 2003-04 సంవత్సరంలో ఎలక్షన్స్ వచ్చాయి కనుక రు. 376 కోట్లు ఎలకేట్ చేయగా ఎక్స్‌పెండిచర్ రు.348 కోట్లు. 2004-05 సంవత్సరంలో ఆల్‌మోస్ట్ బడ్జెట్‌కి సంబంధించిన ఎక్సర్‌సైజ్ అంతా అయిపోయిన తరువాత

జూన్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు ఎలకేషన్ రు. 267.67 కోట్లు కాగా ఎక్స్‌పెండిచర్ 238 కోట్లు. 2005-06 సంవత్సరంలొ రు. 355.96 కోట్లు ఎలకేషన్ కాగా ఖర్చు రు. 328.98 కోట్లు. గత సంవత్సరం ఎలకేషన్ రు. 430 కోట్లు కాగా ఈ సంవత్సరం రు. 533.95 కోట్లు ఎలకేషన్ చేశాము. ఈ రకంగా చూసినట్లయితే రెండు సంవత్సరాల్లో సుమారు రు. 200 కోట్లు పెంచడం జరిగింది బ్యాక్‌వార్డ్ క్లాసెస్ వెల్‌ఫేర్ కొరకు. It is a beginning not an end of it. యస్‌సి, యస్‌టిల స్కాలర్‌షిప్స్, ఫీజ్ రియంబర్స్‌మెంట్‌కు సంబంధించి ఎలిజిబిలిటీ వున్న వారందరికీ యిస్తున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి పెద్ద ఎత్తున అసిస్టెన్స్ వస్తూ వుంటే బిసి విద్యార్థులకు అటువంటి సదుపాయం లేకుండా పోయింది. రు. 4 కోట్లు, రు. 5 కోట్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి యస్‌సి, యస్‌టిల స్కాలర్‌షిప్స్ కొరకు వస్తూ వుంది. బిసి విద్యార్థులు పెద్ద సంఖ్యలో వున్నందున వారిని గురించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చి ఆయనతో క్లియర్‌గా డిస్కస్ చేయడం జరిగింది. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పెద్ద ఎత్తున పెంచడం జరిగింది. 1997-98 సంవత్సరంలో రు. 36.86 కోట్లు వుంటే 1998-99లో రు. 37 కోట్లు ఎలకేట్ చేయగా, 1999-2000 సంవత్సరంలో రు. 52 కోట్లు, 2000-01 సంవత్సరంలో రు. 63 కోట్లు, 2001-02 సంవత్సరంలో రు. 67 కోట్లు, 2002-03 సంవత్సరంలో రు. 78 కోట్లు, 2003-04 సంవత్సరంలో రు. 77.23 కోట్లు 2004-05 సంవత్సరంలో అదనంగా రు. 84 కోట్లు పెట్టడం జరిగింది.. గత సంవత్సరం అదనంగా మరొక రు. 16 కోట్లు యాడ్ చేసి రు. 99.90 కోట్లు పెట్టడం జరిగింది. ప్రెజెంట్ యియర్‌లో రు. 124 కోట్లు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పెడితే రు.26.2 కోట్లు ఫీజ్ రియంబర్స్‌మెంట్ కొరకు పెట్టడం జరిగింది. 2008-09 సంవత్సరపు స్కాలర్‌షిప్స్, ఫీజ్ రియంబర్స్‌మెంట్ అంచనా వేసుకొని, నంబర్ ఆఫ్ స్టూడెంట్స్ 20 శాతం పెరుగుతారనే అంచనాతో ంరు. 238 కోట్లు పొందుపర్చడం జరిగింది. దానికి శాచురేషన్ ప్రతి ఎలిజిబుల్ బిసి అప్లికెంట్‌కు స్కాలర్‌షిప్, ఫీజ్ రియంబర్స్‌మెంట్ వచ్చే విధంగా రు. 238 కోట్లు పెట్టడమే కాకుండా ఇంకా డబ్బు అవసరమైతే రివైజ్డ్ ఎస్టిమేట్స్ తెచ్చి ప్రతి స్టూడెంట్‌ను శాటిస్‌ఫై చేసే కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమై వుందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే యస్‌సి, యస్‌టిలకు ఈ సదుపాయం వుంది. బిసిలలో ఆందోళనకరమైన పరిస్థితి వుంది. ఈ నిర్ణయాల తరువాత బిసి విద్యార్థులు చాలా సంతోషంగా వున్నారనే వాస్తవాన్ని తమ ద్వారా తెలియజేస్తున్నాను. వచ్చే సంవత్సరం నుండి శాచురేషన్ అన్నందుకు వారు చాలా సంతోషంగా వున్నారు. ఇంతటితో బిసి వెల్‌ఫేర్ అయిపోయిందని చెప్పను. lot more we have to do. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది. తప్పకుండా వీరికి సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంది. స్టడీ సర్కిల్స్‌ను చూసినట్లయితే సాధారణంగా రు.2 కోట్లు యిస్తూ వుంటే ఈ సంవత్సరం మరొక కోటి రూపాయలు పెంచి ఆ స్టడీ సర్కిల్స్‌ను స్ట్రెంగ్తెన్ చేసే ఆలోచనతో వున్నాము. అందుకోసం ఒక కమిటీ వేయగా ఆ కమిటీ రిపోర్టు వచ్చింది. దాన్ని స్టడీ చేస్తాము. తదనుగుణంగా చర్యలు తీసుకుంటాము. అధ్యక్షా నాకెంతో ఆనందం కలిగింది. గ్రూప్ వన్ సర్వీసెస్‌కు స్టడీ సర్కిల్స్ ద్వారా 200 మంది ట్రెయిన్ అభ్యర్థులు అపియర్ కాగా అందులో 32 మంది క్వాలిఫై అయినారు. వారందరినీ ఆనర్ చేయడం కోసం నేను మీటింగ్ పెట్టాను. నాకెంతో ఆనందం వేసింది. సంతోషంతో కళ్ల నీరు తిరిగింది. అవసరమైతే ముఖ్యమంత్రిగారిని అడిగి యింకా ఎక్కువ స్టడీ సర్కిల్స్ తీసుకుందాము. స్టడీ సర్కిల్స్‌ను స్ట్రెంగ్తెన్ చేసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ కొరకు వేరే రెండు చోట్ల పెడదామని అనుకుంటున్నాము. మెస్ ఛార్జెస్‌కి సంబంధించి 25 శాతం పెంచడం జరిగింది అధ్యక్షా. 7వ తరగతి వరకు రు. 318 వరకు నెలకు వుంది. సెవెంత్ అండ్ ఎబవ్ రు. 400 ఆడ్ వుంది. 20 శాతం పెంచడం జరిగింది. అదే రకంగా ఈనాడు కొన్ని హాస్టల్స్‌లో కరెంట్ కట్ చేసినట్లుగా కంప్లయింట్స్ వచ్చాయి. దానిపై ముఖ్యమంత్రిగారు సమీక్ష చేసి, ఎగ్జామ్స్ వున్నందున ఏ వెల్‌ఫేర్ హాస్టల్‌లో కూడా కరెంట్ కట్ చేయడానికి వీలులేదనే ఒక నిర్ణయానికి రానడం జరిగింది. ఆమేరకు ఆదేశాలు యివ్వడం జరిగింది.

కాస్మెటిపక్ ఛార్జెస్‌కి సంబంధించి బాలురకు రు. 20, బాలికలకు రు. 25 యివ్వడం జరుగుతోంది. కాస్మెటిక్ ఛార్జెస్ యివ్వడంలేదని చాలా చోట్ల నుండి కంప్లయింట్స్ వస్తున్నాయి. వాస్తవంగా యిస్తున్నారు. దీన్ని గురించి అధికారులతో డిస్కస్ చేయడం జరిగింది. కాస్మెటిక్స్ అంటే లిప్‌స్టిక్స్, పౌడర్, స్నో, సెంట్స్ కాదు, బేసిక్ నెససిటీస్.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : వారు యిలా మాట్లాడడం సబబు కాదు. మేము యివన్నీ కావాలని అడిగామా?

శ్రీ డి. శ్రీనివాస్: మీరు అడిగారని అనడం లేదు కిషన్ రెడ్డి గారూ. రు.20 కి యివన్నీ ఎలా వస్తాయని అనుకుంటారేమోనని చెబుతున్నాను. నేను ఏమన్నానంటే పేద పిల్లలు వుంటారు కాబట్టి స్ట్రెయిట్ ఎవే వారి చేతికి యిస్తే వారికి అవసరమైన సబ్బు, నూనె కొనకుండా పాకెట్ మనీ క్రింద ఖర్చు చేసే అవకాశం వుంది. అందువల్ల దీన్ని ఎగ్జామిన్ చేసి వస్తువులు సప్లయ్ చేస్తే బాగుంటుందనే భావనతో ఆలోచిస్తున్నాము.
మ.1.50

మా ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, దేని కొరకైతే డబ్బు కేటాయించబడుతున్నదో, దానికే ఉపయోగపడాలని. రాజీవ్ అభ్యుదయ యోజన పథకం కింద బ్యాంక్ లింకేజిల ద్వారా రూ.10 కోట్లు రుణాలు ఇస్తున్నాము. రూరల్ ఏరియాల్లో సెర్ప్ అనే ఒక ఆర్గనైజ్డ్ సొసైటీ ద్వారా బి.సి.ల సంక్షేమం కొరకు కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశ్యంతో సుమారు రూ.80 కోట్లు ఖర్చు పెట్టే కార్యక్రమం చేస్తున్నాము. రూరల్ ఏరియాల్లో ఉన్న సీరియస్‌నెస్ అర్బన్ ఏరియాల్లో ఉండదు. కాబట్టి ఇక్కడ రూ. 10 కోట్లు ప్రభుత్వ పరంగా మార్జిన్ మనీగా ఇచ్చి బ్యాంక్ లింకేజ్ ద్వారా సిటీలో బి.సి. యువకులకు అవకాశం ఇవ్వడం జరుగుతోంది. వాస్తవానికి ఇటీవలనే నోముల నర్సింహయ్యగారు కూడా నాతో డిస్కస్ చేశారు. సెర్ప్ ద్వారా బి.సి. సంఘాలకు, సాధారణంగా ఈ సంఘాల్లో లేడీసే ఉంటారు కాబట్టి, ఆ సంఘాల ద్వారా వాళ్ల భర్తలకు ఏదైనా సహాయం చేస్తే బాగుంటుందనే ఆలోచన ఉంది. తద్వారా చేతి వృత్తుల వారిని ఏ రకంగా ఆదుకోవాలి అని ఆలోచిస్తున్నాము. Definitely, through women groups అది ఎట్లా చేస్తే బాగుంటుంది, వారిని ఎట్లా స్ట్రెంథన్ చేయాలి అనే విషయాల్ని స్టడీ చేయడం జరుగుతున్నది. తద్వారా బి.సి.ల్లో చేతి వృత్తుల వారు ఎవరయితే ఉన్నారో, పని లేకుండా ఉన్నారో, పని చేయగల శక్తి ఉండి, పనిముట్లు లేక ఖాళీగా ఉన్నారో, అటువంటి వారికి ఇచ్చే దానికి వ్యూహాత్మకంగా కార్యక్రమాలు చేపడుతున్నాము. వాస్తవంగా వాళ్లకు ఇచ్చిన తర్వాత, వారు ఆ పనిముట్లను ఉపయోగించుకుని బాగుపడే దిశగా ఒక పకడ్బందీ ప్రోగ్రామ్ తయారుచేయమని చెప్పడం జరిగింది.

హాస్టళ్లో మంచి నీటి ఎద్దడి ఉంది. ఇటీవలనే రాష్ట్ర ముఖ్యమంత్రిగారి కృషి వల్ల కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వ షేర్ కలుపుకుని, అన్ని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మరియు అన్ని వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టళ్లో మంచి నీటి సౌకర్యం కల్పించడానికి ఇటీవలనే రూ. 119 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది.

ముస్లింల రిజర్వేషన్ విషయంలో ప్రభుత్వం ఆచి తూచి వ్యవహారం చేస్తోంది. ఎందుకంటే, ఈ కమిట్‌మెంట్ మేము ఓట్ల కోసం చేసింది కాదు. వాస్తవంగా ముస్లింల్లో ఉన్న socially backwardness ను గ్రహించిన తర్వాత ఒక కమిట్‌మెంట్‌తో, ఒక చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం వారికి 5 శాతం రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతో పకడ్బందీగా ఒక నిర్ణయం తీసుకుని, దాన్ని ఏ విధంగా అమలు చేయాలో, అన్ని రకాల

ప్రయత్నాలు చేశాము. అయితే అడ్డంకులు వస్తున్నాయి. దానిపైన మేము ఎక్కువుగా మాట్లాడకుండా, వ్యూహాత్మకంగా దానిని సాధించడానికి ఏమి చేస్తే బాగుంటుంది అనే దిశలో సంబంధిత వ్యక్తులకు ముఖ్యమంత్రిగారు ఆదేశాలివ్వడం జరిగింది. వారికి టోటల్ ఫ్రీడమ్ ఇవ్వడం జరిగింది. కాబట్టి ఆ లైన్స్‌లో ప్రయత్నాలు జరుగుతున్నాయి. We are confident త్వరలోనే, కొద్ది కాలంలోనే, ఇంత సమయం అని నేను ఖచ్చితంగా చెప్పలేను కాని మేము తప్పకుండా దానిని achieve చేయగల్గుతామనే విశ్వాసం ఉంది. ముస్లింల సెంటుమెంటుతో ఆడుకోవలసిన అవసరం మాకు లేదు. ఓట్లు కొరకు చేస్తున్న వ్యవహారం కాదు ఇది. దానిని ఖచ్చితంగా సాధించాలనే దిశలో మా ప్రభుత్వం పనిచేస్తున్నది. ...

శ్రీ ఎం.ఏ.గఫూర్ : నెక్స్ట్ అకడమిక్ ఇయర్ అని చెప్పండి...

శ్రీ డి. శ్రీనివాస్ : నేను అనడం బాగుండదు. నెక్స్ట్ అకడమిక్ ఇయర్‌కు ముందే ఇది డిసైడ్ కావాలనే కోరిక నాకు ఉంది. అయితే మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది కాబట్టి, నెక్స్ట్ అకడమిక్ ఇయర్ కంటే ముందే తీసుకునే వచ్చే ప్రయత్నాలు పూర్తిగా జరుగుతున్నాయి. రిజల్ట్స్ తేవడం ముఖ్యం, ఊరికే మాట్లాడటం కాదు.

ఇంకొక బాధాకరమైన విషయం అధ్యక్షా. ప్రతిసారీ జి.ఓ.23 గురించి ఇక్కడ మాట్లాడుతుంటారు. అయితే ఆ జి.ఓ. నంబరు 23 లో ఏ మహిమ ఉందో నాకు అర్థం కాదు కాని, తెలుగుదేశం ప్రభుత్వం ఇదే అంశం గురించి జారీ చేసిన జి.ఓ. నంబరు కూడా 23. ఈ రెండు జి.ఓ.లను ఇక్కడ పట్టుకొచ్చి మాట్లాడుతుంటారు. వారు జారీ చేసిన జి.ఓ.లో ఏముందంటే, Whenever reservations are extended చేసినపుడు, నార్మల్‌గా ప్రభుత్వ నిర్ణయం through recommendation of the Commission ద్వారా చేస్తారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లెవల్‌లో ఉంది. స్టేట్ గవర్నమెంట్ లెవల్‌లో ఉంది. అదే రకంగా పది సంవత్సరాలకు ఒకసారి రెవ్యూ చేసినపుడు, కమీషన్‌కు ఉన్న అధికారాలు ఏవయితే ఉంటాయో వాటి ప్రకారం, representations from the people పలానా కులం బాగా ఎదిగిపోయింది, కాబట్టి దానిని బి.సి. కులాల జాబితా నుండి తీసివేయమని పిటీషన్ ఇవ్వొచ్చు, లేదా పలానా కులాన్ని చేర్చమని ఇవ్వొచ్చు. జ్యుడీషియల్ కమీషన్ కూర్చొన్న తర్వాతా ఎవరైనా రిప్రజెంటేషన్ ఇవ్వొచ్చు. They have every freedom to give.ఫైనల్‌గా ఈ విషయాల్ని పరిశీలించమని ప్రభుత్వం ఒక కమీషన్‌ను వేసిన తర్వాత, ఆ కమీషన్ ఇచ్చిన రికమెండేషన్స్ It is not mandatory for the Government to accept it. కమీషన్ ఇచ్చిన రిపోర్టులో ప్రజలకు, ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న అంశాన్ని మాత్రమే ప్రభుత్వం accept చేస్తుంది. ముఖ్యమంత్రిగారు పదే పదే చెపుతూ వచ్చారు-- ఆ నాలుగు కులాలు పోవని. మొన్న ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి కూడా చెప్పారు. అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.నంబరు 23 లో samething పెట్టి, దాంట్లో బి.సి. కమీషన్ యొక్క రిఫరెన్స్ లేకుండా ఇష్యూ చేసి, ఆ తర్వాత, మొట్టికాయలు ఎవరు వేశారో నాకు తెలియదు, కాని within less than a month's time జి.ఓ. నంబరు 36 ఇష్యూ చేశారు. దాంట్లో అమెండ్‌మెంట్ ఏముందంటే, The following words shall be added at the end of Para 2 of GO No. 23. "Subject to the revision that may be suggested by the Andhra Pradesh Commission for Backward Classes." దీనిని దొంగ వ్యవహారం అంటారు. ప్రజల్ని మభ్యపెట్టడం అంటారు. అటువంటి అలవాటు మాకు లేదు. వాస్తవమైన పొజీషన్‌ను ముందు పెట్టాము. వాస్తవాలు చెపుతున్నాము. మిత్రులు మాట్లాడారు. కాని ఈ ఇష్యూ రేయిజ్ చేసిన వాళ్లల్లో ఒక్కరు కూడా ఇప్పుడు ఇక్కడ లేరు. ఒక విషయం చెపుతున్నాను. ముదిరాజ్, మున్నూరు కాపు, పద్మశాలీలు, గౌడ --ఈ నాలుగు

కులాల్నీ బి.సి. జాబితా నుండి తీసివేస్తున్నారని ఒక రోజు పత్రికల్లో వచ్చింది. వెంటనే దానిని ఖండిస్తూ స్టేట్‌మెంట్ ఇచ్చాము. అచ్చన్నాయుడుగారు మాట్లాడుతూ, ఈ నాలుగు కులాల్ని తీసివేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని, రాజశేఖర్‌రెడ్డిగారు ఎప్పుడు తీసివేద్దామా అని తయారుగా ఉన్నారు అని చెప్పారు. కనీసం వారు కమీషన్‌ను అప్రోచ్ అయి, ఏ కులాల్ని తీసివేయమంటూ రిప్రజెంటేషన్ ఇచ్చారు, ఆ కులాల పేర్లు ఏమిటో తెలుసుకునే ఓపిక కూడా లేకుండా, అచ్చన్నాయుడుగారు మాట్లాడారు. వాస్తవానికి వారు చెప్పిన నాలుగు కులాలు వారి ప్రాంతంలో లేనివి. అవి తెలంగాణ ప్రాంతంలో ఉంటాయి. వారి దగ్గర ఉన్న రెడ్డిక, బూర్గ కళింగ, పీతల కళింగ, తూర్పు కాపు కులాల్ని తీసివేయమని ఎవరో పిటీషనర్స్ బి.సి. కమీషన్‌కు రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ పిటీషన్ ప్రస్తుతం కమీషన్ పరిశీలనలో ఉంది. అక్కడ పెండింగులో ఉంది. ....

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) : దేని గురించి పరిశీలన?

శ్రీ డి. శ్రీనివాస్ : అది నా సబ్జెక్టు కాదండీ ! ఎప్పుడైనా, ఎవరైనా కమీషన్‌కు రిప్రజెంటేషన్ ఇవ్వొచ్చు. రిప్రజెంటేషన్ ఇవ్వడానికి అడ్డం ఏముంది? ఏ ప్రభుత్వం ఉంటే ఏమిటి? That is not the issue. దయచేసి, మిమ్మల్ని తెలుసుకోమని కోరేది-- కాని మీరు ఏవయితే తీసివేస్తున్నారు అని చెప్పారో, ఆ నాలుగు తెలంగాణ ప్రాంతానికి చెందినవి. ఆ ఇష్యూ లేనే లేదు. ఈ ఇష్యూ కమీషన్ పరిశీలనలో ఉంది. నేను మళ్లీ హామీ ఇస్తున్నాను. మా ముఖ్యమంత్రిగారు .........

(ఈ దశలో శ్రీ కె. అచ్చన్నాయుడు మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వవలసిందిగా అంతరాయం కల్గించసాగారు)

SRI D. SRINIVAS: I am not yielding. I am not yielding. Let him sit down. I am not yielding.
మ.2.00

I am not yielding. తర్వాత అడగమనండి. 1995లో బి.సి. కమిషన్‌కు ఇచ్చినది ఈ రిప్రజెంటేషన్. ఆ తర్వాత 4 సంవత్సరాలు వాళ్లు ప్రభుత్వంలో ఉన్నారు. అయితే నేను వారిని దూషించడం లేదు. ఎందుకంటే ఇది జుడీషియల్ ఇష్యూ. జుడీషియల్ కమిషన్ ముందు ఉన్నాక వారు ప్రభుత్వానికి రిపోర్టు సబ్మిట్ చేశాక దానిని యాక్సెప్ట్ చేయడమా లేదా అన్నది ప్రభుత్వ నిర్ణయం. మా ప్రభుత్వం వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో, నేను ఘంటాపథంగా చెబుతున్నాను, బి.సి.కులాల పైన ఎవరూ వేలెత్తి చూపకుండా వారిని కాపాడతాం. ఏ ఒక్క కులాన్ని బయటకు తీసే సమస్య లేదు. అవసరం అనుకుంటే, బి.సి. కమిషన్ రికమెండు చేసేక, గవర్నమెంటు పరిశీలించి కొత్త కులాలను యాడ్ చేయాల్సిన పరిస్థితి ఉంటే తప్పకుండా చేస్తాము. మైనారిటీలను యాడ్ చేయాలని నిర్ణయం తీసుకున్నాం. మాటలు బాగా చెబుతారు కొందరు. ఎవరికి ఉంటుంది ధైర్యం? మేము తీసుకున్నాం, ఫైట్ చేస్తున్నాం. తప్పకుండా సాధిస్తామన్న విశ్వాసం మాకుంది. ఎప్పుడైతే మా ప్రభుత్వం మంచి పని చేస్తోందో, ఈ రకమైన బడ్జెట్ ఇవ్వడమే కాకుండా అన్ని రకాలుగా ఇంప్రూవ్‌మెంటు చేస్తున్న సందర్భంలో ఎంకరేజ్‌మెంట్ ఇవ్వాలే గాని అనవసరంగా ఏదో ఒకటి మాట్లాడితే లాభం లేదు.

సభ్యులు మాట్లాడిన చాలా వాటికి జవాబులు వచ్చాయనుకుంటాను. నాగేష్ గారు ఒక ప్రశ్న అడగటం జరిగింది. Revival of Music School అది రంగారెడ్డి జిల్లా నాగోల్‌లో. అది క్లోజ్ చేసిన మాట వాస్తవం. దానిని తప్పకుండా రివైవల్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. అధ్యక్షా, బి.సి. కమ్యూనిటీ, it is certainly a neglected lot. ఈవేళ కష్టపడుతున్నారు. చేతి వృత్తుల వాళ్లున్నారు. వారి ఇబ్బంది ఏమిటంటే, మెషినరీ పైన తయారు చేస్తున్నారు. దీనితో వారు ఇబ్బందుల పాలవుతున్నారు. వారికి ప్రత్యామ్నాయం చూపించడమా, లేక వారు వాడే పని ముట్లను మాడర్నయిజ్ చేసి కొత్తవి ఇవ్వడమా? వారిని ఏ విధంగా స్ట్రెంగ్దెన్ చేయాలి, ఆర్థికంగా బలహీనపడకుండా ఏ విధంగా చూడాలనే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రానున్న 2 సంవత్సరాలలో చేతి వృత్తుల వారికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నామని మనవి చేస్తున్నాము.

ఇక దోభీఘాట్స్. దీనిని గురించి క్వశ్చను ఉంది ఈ రోజు. ఇప్పుడు జనరల్‌గా చెప్పి, సమాధానం చెప్పేటప్పుడు వివరంగా చెబుతాను. దోభీఘాట్స్‌కు చాలా అప్లికేషన్సు పెండింగు ఉన్నాయి. దోభీఘాట్స్ కొత్త వాటికి 1107 అప్లికేషన్సు వచ్చాయి. వీటికి సుమారు రూ.11 కోట్లు కావలసి ఉంది. కొత్తవి కావాలంటున్నారు. దోభీఘాట్స్ కావాలంటే స్థానికంగా వాళ్లు స్థలం చూపించవలసిన అవసరం ఉంది. వాళ్ల తరపున కూడా కంట్రిబ్యూషన్ ఉంటుంది. తర్వాత గవర్నమెంటు శాంక్షను ఉంటుంది. గవర్నమెంటు శాంక్షను ఇచ్చేక చాలా చోట్ల మెటీరియలైజ్ కావడం లేదు. రిపేర్సు కోసం సుమారు 823 దోభీఘాట్స్ ఉన్నాయి. రూ.300 లక్షలు ఇదివరకు మంజూరు చేస్తే, ఇంకా రూ.75 లక్షలు బ్యాలెన్సు ఉంది. అయితే దోభీఘాట్స్ రిపేర్సు వుంటే, వాటర్ ప్రాబ్లెం, ఇంకా రిపేర్సు ఉంటే, అన్నిటికి కలెక్టర్సుకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. వాటిని ఖచ్చితంగా రిపేరు చేయించడానికి, subject to condition , కలెక్టర్ల నుంచి సరైన రిపోర్టు వస్తే, వాటికి రిపేర్సు చేయించడం జరుగుతుంది. కావలసిన డబ్బు రిలీజు చేసి, రిపేర్సు చేయించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఇది చాలా పెద్ద సబ్జెక్టు. దీనిలో హేండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, టాడీ టాపర్స్ వంటివి ఒక రకంగా చూస్తే డిఫరెంట్ మినిస్ట్రీస్‌కు సంబంధించినవి ఉన్నాయి. బి.సి. వెల్ఫేర్, in general దీనిలో మా ప్రభుత్వం వచ్చేక పెద్ద ఎత్తున ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నిస్తున్నాం. నేను గర్వంగా చెబుతున్నాను, ఈవేళ బి.సి. స్టూడెంట్సు కూడా సాటిస్‌ఫైడ్‌గా ఉన్నారు. ఎక్కడైనా మా డిస్‌బర్స్‌మెంట్సులో 'లాకునా' వుంటే, ఎక్కడైనా రెడ్ టేపిజం ఉంటే, డిలే అయితే, వాటిని ఇమీడియెట్‌గా మా దృష్టికి తెస్తే we seriously view. ప్రభుత్వం తరపున ప్రతి క్వార్టర్ డబ్బులు కలెక్టర్లకు రిలీజ్ చేస్తున్నాము. సి.ఎం. ఫైనాన్స్ డిపార్టుమెంటుకు చాలా క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చారు. వెల్ఫేర్‌కు సంబంధించిన బడ్జెట్ ప్రతి క్వార్టర్ టైమ్ ప్రకారం రిలీజు కావాలని, ఏ కోశానా వీకర్ సెక్షన్సుకు సంబంధించిన పిల్లలు సఫర్ కాకూడదని ఆదేశాలిచ్చారు. ఖచ్చితంగా ఇంకో రానున్న 2 సంవత్సరాలలో బి.సి. వెల్ఫేర్ యాక్టివిటీ పెరిగిపోవడమే కాకుండా బి.సి. యువకులను అన్ని విధాలా తీర్చిదిద్ది, సరైన దిశ, దశ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం చూపించగలనదన్న విశ్వాసంతో ఈ బి.సి. బడ్జెట్‌కు ఆమోదం తెలుపవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, మినిస్టరు గారు చాలా అన్యాయంగా మాట్లాడుతున్నారు. అసలు వాస్తవంగా బలహీనవర్గాలకు ఏం జరుగుతోందో మీరు తెలుసుకోకుండా ఒక బి.సి. వెల్ఫేర్ మినిస్టరుగా మాట్లాడటం చాలా బాధగా ఉంది.

SRI D. SRINIVAS: Sir, I take strong objection. He has no business to talk like that. క్లారిఫికేషన్ కావాలంటే అడగమనండి. అంతేగాని తెలియకుండా మాట్లాడుతున్నానంటే, నేను మాట్లాడిన వాటిలో ఏదైనా ఫిగర్ పొరబాటు ఉంటే, I am ready for any sort of punishment. మీరు మాట్లాడిందే తప్పు. 4 కులాల పేర్లు చెప్పారు. అది ఎప్పుడు జరిగిందో మీకు తెలియదు. మీరు అవాస్తవాలు మాట్లాడి, మీ చుట్టుముట్టు ఉన్న కులాలను తీసివేయమని అప్లికేషను ఇచ్చినది మీకు తెలియదు. క్లారిఫికేషను కావాలంటే అడగండి. I have no objection.

శ్రీ కె. అచ్చన్నాయుడు : మంత్రిగారు రాసిస్తే అది చదవమంటారా? బి.సి. విద్యార్థులు సంతోషంగా ఉన్నారంటున్నారు. 3 సంవత్సరాల కాలంలో ఒకరికైనా దరఖాస్తు పెట్టుకున్న వారికి ఇచ్చారా?

ఛైర్మన్ : అచ్చన్నాయుడు గారూ, క్లారిఫికేషన్సు రేపు టేకప్ చేద్దాం. The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 2.09 P.M to meet again at 8.30 A.M on Thursday, the 8th of March, 2007.)

- - -